PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 311 | విజయవాడ, ఆదివారం 16 జూన్ 2024 | 8 + 8 పేజీలు + స్నేహ వెల : 7.00

Vol No | Vijayawada, Sunday 16 June 2024 | Rs



టీమిండియాకు అగ్రస్థానం

• వర్షంతో భారత్, కెనడా మ్యాచ్ రద్దు
• 20న ఆఫ్ఘనిస్తాన్‌తో సూపర్-8 తొలి మ్యాచ్

8

అభివృద్ధి...సంక్షేమం

• రెండు కళ్ళుగా పాలన • త్వరలో నామినేటెడ్ పోస్టుల భర్తీ
• కక్షసాధింపు చర్యలకు పాల్పడొద్దు • పార్టీ నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అభివృద్ధి ...సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. ఉండవల్లిలోని తన నివాసం నుండి శనివారం ఆయన టిడిపి నాయకులు, కార్యకర్తలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మార్చేలా పథకాలు అమలు చేస్తామని తెలిపారు. ఇప్పటికే ఐదు సంతకాలు చేశామని, అన్న క్యాంటిన్లను వందరోజుల్లో ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఐదేళ్లు పడ్డ కష్టాలు తనకు ఎప్పుడూ గుర్తుంటాయని, ఎన్నికల్లో కార్యకర్తల పాత్ర మర్చిపోలేదని అన్నారు. వారి కష్టాలు, వారిపై వేధింపులు, అక్రమ కేసులు, హత్యలు, అరెస్టులు చూసి నిద్రలేని రాత్రులు ఎన్నో గడిపానని చెప్పారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చామని అహంకారానికి



టిడిపి కేంద్ర కార్యాలయంలో మహిళా అభిమాని అందజేసిన కళ్లద్దాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు. ఆనందోత్సాహంతో నినాదాలు చేస్తున్న కార్యకర్త

దూరంగా, బాధ్యతగా, చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజలు ఆదరిస్తారని అన్నారు. అధికారం వచ్చిందని కక్షసాధింపు చర్యలకు పాల్పడటం, విర్రవీగడం చేయొద్దని సూచించారు. నామినేటెడ్ పోస్టులను త్వరలో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో టిడిపి సాధించిన ఘన విజయాన్ని పార్టీ కార్యకర్తలకు అంకితం చేస్తున్నట్లు చెప్పారు. పవన్ కళ్యాణ్ కూడా ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఉండేందుకు ప్రయత్నం చేశారని అన్నారు..ప్రభుత్వం చేసే పని, అందించే ఫలాలపై ప్రజల్లో చర్చ విస్తృతంగా జరగాలని తెలిపారు. పార్టీలోని ప్రతి కమిటీ ఉత్సాహంగా పనిచేయాలని చెప్పారు. గతానికి భిన్నంగా తరుచూ పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్తానని, జిల్లాల పర్యటనల్లో కూడా పార్టీ కార్యాలయాలకు వెళ్తానని చెప్పారు. కార్యకర్తలకు సాధ్యమైనంత వరకు అందుబాటులో ఉంటానని, ప్రభుత్వాన్ని సమర్ధవంతంగా నడపడంతో పాటు పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే కృషి చేయాలని, ప్రజలతో మమేకమైతే ఇదే ఫలితాలు వస్తాయని తెలిపారు.

పార్టీ కార్యాలయంలో ఘనస్వాగతం

ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాక తొలిసారి టిడిపి కార్యాలయానికి వచ్చిన చంద్రబాబుకు ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. సమస్యలపై పలువురు వినతిపత్రాలు తీసుకురాగా వాటిని స్వయంగా చంద్రబాబు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. తనను కలవడానికి వచ్చిన సామాన్యులతో చంద్రబాబు ఈ సందర్భంగా ఫోటోలు దిగారు. కార్యాలయంలో పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేయడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. ప్రజలు నేరుగా తనను కలిసే అవకాశం ఇవ్వాలని, బారికేడ్లు కట్టొద్దని భద్రత సిబ్బందికి సూచించారు. అనంతరం అందుబాటులో ఉన్న పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. కార్యాలయ సిబ్బందితో భేటి అయ్యారు. ఐదేళ్లు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో బాగా పనిచేశారని అభినందించారు. వైద్యం కోసం సాయం చేయాలని కోరిన కడప పట్టణం రాజారెడ్డి వీధికి చెందిన కనపర్తి మనోజ్‌కుమార్ అనే దివ్యాంగునికి చంద్రబాబు రూ.3లక్షల ఆర్థిక సాయాన్ని ప్రకటించారు.



పోప్ ఫ్రాన్సిస్, జి-7 అధినేతలు

భారత్-మధ్యప్రాచ్యం-యూరప్ మధ్య

కొత్త ఆర్థిక కారిడార్

జి-7 డిక్లరేషన్‌లో వెల్లడి

బరి (ఇటలీ) : రష్యా, చైనాలే లక్ష్యంగా జి-7 దేశాలు భారత్-మధ్య ప్రాచ్యం-యూరప్ మధ్య ఆర్థిక కారిడార్ (ఐఎంఇసి) ఏర్పాటు ప్రతిపాదనను తెరపైకి తెచ్చాయి. చైనా అన్ని దేశాల సమ భాగస్వామ్యంతో బెల్ట్ అండ్ రోడ్డు ఇనిషియేటివ్‌ను చకచకా అమలు చేసుకుంటూ ముందుకు సాగుతుండడంతో బెంబేలెత్తుతున్న ఏడు సామ్రాజ్యవాద దేశాలు దీనికి ఎలాగైనా అడ్డుకట్ట వేయాలని పన్నాగాలు వేస్తున్నాయి.

దక్షిణ ఇటలీలోని బోర్గో ఎగ్నాజియా రిసార్టులో రెండు రోజుల పాటు తీవ్ర తర్జన భర్జనల అనంతరం శుక్రవారం తుది డిక్లరేషన్ విడుదల చేశాయి. చట్టబద్ధ పాలన ప్రాతిపదికగా స్వేచ్ఛా, బహిరంగ ఇండో-పసిఫిక్ ప్రాంతం వుండాలని నేతలు ఎప్పటిలానే పునరుద్ఘాటించారు. ఆనవాయితీగా జి-7 నేతల ఫ్యామిలీ ఫోటో తీసుకున్న అనంతరం డిక్లరేషన్ విడుదలైంది.

ఈ కారిడార్‌లో సౌదీ అరేబియా, భారత్, అమెరికా, యూరప్‌ల మధ్య విస్తారమైన రోడ్డు, రైల్‌రోడ్, షిప్పింగ్ నెట్‌వర్క్‌ను పటిష్టపరిచేందుకు ఇది ఉపయోగపడుతుందని జి-7 డిక్లరేషన్ తెలిపింది. ఇది గ్రీన్‌వాల్ ఇనిషియేటివ్ అని, యూరప్ గ్లోబల్ గేట్‌వే అని ఆ ప్రకటన ఆకాశానికెత్తే యత్నం చేసింది. ఆగ్నేయాసియా, సెంట్రల్ ఆసియా, రష్యా, యూరప్‌లను చైనాతో అనుసంధానించే దిశగా చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ సాగుతోంది. దీనికి పోటీగా గతేడాది ఢిల్లీలో భారత్ అధ్యక్షతన జరిగిన జి 20 సదస్సులో ఈ ఇండో- మిడిల్ ఈస్ట్- యూరప్ ప్రతిపాదనను మొదటిసారి తీసుకొచ్చారు.

అల్జీరియా, అర్జెంటీనా, బ్రెజిల్, భారత్, జోర్డాన్, కెన్యా, మారిషస్, ట్యునీషియా, టర్కీ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లను అనుసంధానిస్తూ విస్తారమైన రోడ్డు, రైల్, షిప్పింగ్ నెట్‌వర్కు ఏర్పాటు చేయడం గొప్ప ముందడుగుగా డిక్లరేషన్ అభివర్ణించింది. చైనా బెల్ట్‌అండ్ రోడ్ ఇనిషియేటివ్‌లో పారదర్శకత లేదని, దేశాల సార్వభౌమత్వాన్ని విస్మరించిందని జి-7 విమర్శించింది.

"మేము మరింత కచ్చితత్వం, పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడానికి మా ఎఐ గవర్నెన్స్ ద్వారా ప్రయత్నిస్తాం" అని ఆ డిక్లరేషన్ పేర్కొంది. వినూత్నమైన, పటిష్టమైన, మిగతా 7లో

ఉపాధి హామీపై దృష్టి

• శాఖలపై మరింత అధ్యయనం : పవన్‌కల్యాణ్

మూతపడ్డ బడులెన్ని?

• అధికారులను నివేదిక కోరిన మంత్రి లోకేష్

• లోపలి పేజీలో..

తెలుగు సృజనకు పురస్కారం

• కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుల ప్రకటన




బాల సాహిత్యం : చంద్రశేఖర ఆజాద్



యువ సాహిత్యం : రమేష్ కార్తీక్

• లోపలి పేజీలో..



బాధిత కుటుంబాలను ఓదారుస్తున్న మంత్రి దుర్గేష్

మిన్నంటిన రోదనలు

• స్వగ్రామాలకు కువైట్ నుంచి మృతదేహాలు

ప్రజాశక్తి- పెరవలి మండలం (తూర్పు గోదావరి జిల్లా), సోంపేట (శ్రీకాకుళం జిల్లా)

కువైట్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాలు స్వగ్రామాలకు చేరడంతో వాటిని చూసిన కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితుల రోదనలు మిన్నంటాయి. కడసారి చూపునకు భారీగా తరలివచ్చారు. కుటుంబసభ్యులను ఓదార్చడం ఎవరితరమూ కాలేదు. కువైట్‌లోని అల్ మంగాఫ్‌లో గత బుధవారం జరిగిన అగ్నిప్రమాదంలో 45 మంది భారతీయులు దుర్మరణం చెందారు. వారిలో మన రాష్ట్రానికి చెందిన ముగ్గురు ఉన్నారు. అన్ని మృతదేహాలను శుక్రవారం ప్రత్యేక విమానంలో ఢిల్లీకి తీసుకొచ్చారు. అక్కడి నుంచి మన రాష్ట్రంలోని తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఖండవల్లి గ్రామానికి చెందిన మొల్లేటి సత్యనారాయణ, అన్నవరప్పాడు గ్రామానికి చెందిన మీసాల ఈశ్వరరావు, శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం జింకిభద్ర గ్రామానికి చెందిన తామాడ లోకనాథం మృతదేహాలు విశాఖ విమానాశ్రయానికి మిగతా 7లో



విజయవాడ-ముంబయి విమాన సర్వీసు ప్రారంభం

ప్రజాశక్తి- గన్నవరం

విజయవాడ-ముంబయి విమాన సర్వీస్‌ను కృష్ణా జిల్లా మచిలీపట్నం ఎంపి బాలశౌరి, విజయవాడ ఎంపి కేశినేని చిన్ని కలసి శనివారం గన్నవరం విమానాశ్రయంలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి బాలశౌరి మాట్లాడుతూ ఈ విమాన సర్వీసు వల్ల విజయవాడ, గుంటూరు, ఒంగోలు, ఏలూరు పట్టణ పరిసర ప్రాంత వ్యాపారులు, ఇతరులు తమ అవసరాల నిమిత్తం విజయవాడ నుంచి ముంబయికి, ముంబయి నుంచి విజయవాడ వచ్చేందుకు వీలుకలుగుతుందన్నారు. ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ లక్ష్మీకాంతరెడ్డి మాట్లాడుతూ ప్రతి రోజు సాయంత్రం సాయంత్రం 5.45 గంటలకు ముంబయి నుంచి విజయవాడకు విమానం వస్తుందని, తిరిగి రాత్రి 7.10 గంటలకు విజయవాడ నుంచి ముంబయికు బయలుదేరుతుందని తెలిపారు. సుమారు 180 మంది ప్రయాణికులు ఈ విమానంలో ప్రయాణించవచ్చన్నారు.

నీట్ అవకతవకలకు కేంద్రానిదే బాధ్యత

• విద్యార్థుల జీవితాలతో మోడీ చెలగాటం
• రాష్ట్ర ప్లీనరీలో ఎస్‌ఎఫ్‌ఐ అఖిల భారత అధ్యక్షులు విపి సాను



రాష్ట్ర ప్లీనంలో మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ అఖిల భారత అధ్యక్షులు విపి సాను

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి, ఆమదాలవలస

విద్యార్థుల జీవితాలతో ప్రధాని నరేంద్ర మోడీ చెలగాటమాడుతున్నారని ఎస్‌ఎఫ్‌ఐ అఖిల భారత అధ్యక్షులు విపి.సాను అన్నారు. శ్రీకాకుళం రూరల్ మండలం చింతాడలోని జివిఎల్ ఫంక్షన్ హాలులో శనివారం జరిగిన ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ప్లీనరీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోపన్యాసం చేశారు. సమావేశం ప్రారంభ సూచికగా ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్ ఎస్‌ఎఫ్‌ఐ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాను మాట్లాడుతూ నీట్ పరీక్షల్లో అవకతవకల వల్ల ప్రతిభావంతులైన విద్యార్థులు నష్టపోయారని, దీనికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. సమాజానికి, విద్యారంగానికి తీవ్ర నష్టం చేసే జాతీయ విద్యా విధానాన్ని తెరపైకి తెచ్చింది మోడీ ప్రభుత్వమేనని అన్నారు. దేశ ప్రజలకు బిజెపి మతోన్మాదం నుంచి ముప్పు పొంచి ఉందని, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం ప్రమాదంలో పడనున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అయోధ్య రామమందిరం మీద ఉన్న శ్రద్ధ దేశంలోని నిరుద్యోగులు, విద్యార్థులు, యువజనులపై ఉంటే దేశ ప్రగతి కొంతమేరైనా సాధ్యపడేదన్నారు. బిజెపి ప్రభుత్వం అయోధ్య రామ మందిరం పేరుతో మభ్యపెట్టేందుకు ప్రయత్నించినా, అయోధ్యలోని ఫైజాబాద్ నియోజకవర్గ ప్రజలు సైతం తిరస్కరించారని తెలిపారు. విద్యారంగంలో సైతం కాషాయీకరణ చొప్పించి కలుషితం చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. 400 స్థానాల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చాలని చూసిన బిజెపికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని తెలిపారు. దేశం సర్వసత్తాక, సౌమ్యవాద, గణతంత్ర లౌకిక ప్రజాస్వామ్య దేశంగా పరిఢవిల్లాలని, అందుకను గుణంగా విద్యార్థులు పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నాణ్యమైన విద్య, ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పన, హాస్టల్ మిగతా 2లో

'అమరావతి' పై అధ్యయన కమిటీ

త్వరలో విధివిధానాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని నగరం అమరావతి ప్రస్తుత స్థితిగతులు, భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేసేందుకు ఒక అధ్యయన కమిటీని వేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం దీనికి సంబంధించిన విధివిధానాలు ఒకటి, రెండు రోజుల్లోనే విడుదల కానున్నాయి. రాజధానిలో ప్రస్తుతం ఉన్న నిర్మాణాలు, వాటి స్థితిగతులు, పనులు ఎ స్థాయిలో నిలచిపోయాయి? నిలిచిపోయిన పనులను ఏం చేయాలి? తదితర అంశాలను అధ్యయన కమిటీకి పరిశీలనాంశాలుగా ఇచ్చే అవకాశం ఉందని సమాచారం. కమిటీలో సిఆర్‌డిఏ, ఆర్థికశాఖ, ప్లానింగు విభాగం అధికారులతోపాటు, నిర్మాణరంగానికి చెందిన ఒకరిద్దరు నిపుణులనూ నియమించనున్నారు. ఈ కమిటీ అమరావతిలో పర్యటించి గతంలో నిలిచిపోయిన అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్(ఎజిసి)తోపాటు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు, విద్యుత్ సదుపాయాలు, భవనాల స్థితిగతులపై వేర్వేరుగా నివేదికలు తయారు చేయనుందని సమాచారం. ఇప్పటికిప్పుడు పనులు




రాజధాని ప్రాంతంలో తుది దశలో ఆగిన భవనాలు

చేపడితే ఎంత ఖర్చవుతుందనే అంశంపై ఒక నివేదికను, ధ్వంసమై పనికిరాకుండా పోయిన నిర్మాణాల విలువ, నష్టం అంచనాలపై మరో నివేదికను కమిటీ సభ్యులు తయారు చేయనున్నారు. రెండునెలల్లోపు ఈ నివేదికల ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయాలని నిర్ణయించారు గత టిడిపి ప్రభుత్వంలో అమరావతి ఏర్పాటు చేసిన సమయంలో రూ.48 వేల కోట్ల వ్యయంతో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళిక రూపొందించిన విషయం తెలిసిందే. . దీనిలో భూగర్భ డ్రైనేజీ, విద్యుత్‌లైన్లు, రోడ్లు, విద్యుత్ వ్యవస్థ, తాగునీటి సరఫరా, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, జ్యుడీషియల్ సిబ్బందికి అవసరమైన భవనాల నిర్మాణానికి సుమారు రూ.9.50 కోట్ల వరకూ ఖర్చు చేశారు. ఇంకో రూ.11 వేల కోట్లకు ప్రణాళిక రూపొందించారు. సుమారు రూ.1000 కోట్ల విలువైన వస్తువులను దిగుమతి చేశారు. 2019లో జరిగిన ఎన్నికల్లో టిడిపి ఓడిపోయి వైసిపి అధికారంలోకి రావడంతో ఆ పనులన్నీ నిలిచిపోయాయి. ఈఐదేళ్లలో రాజధాని నిర్మాణం కోసం తెచ్చిన సామాగ్రిని కొంత కాంట్రాక్టర్లు తరలించుకుపోగా మరికొంత దొంగతనం జరిగింది. వేసిన రోడ్లనూ తవ్వేసి సొంత అవసరాలకు ఇళ్లలో వేసుకున్నారు. ప్రస్తుతం మరలా టిడిపి అధికారంలోకి రావడంతోపాటు అమరావతిని ప్రాధాన్యతగా ప్రకటించింది.

ఎనిమిదిరోడ్లలో జంగిల్ క్లియరెన్స్‌కు టెండర్లు

అమరావతి పరిధిలోని మిగతా 2లో



ఉత్తరాఖండ్‌లో ఘోరం

• నదిలో టెంపో పడి 14 మంది మృతి

ఆర్థిక మోసాలకు సగం మంది బలి

• మూడేళ్లలో 47% మంది
• యుపిఐ, క్రెడిట్ కార్డు మోసాలే ఎక్కువ

• లోపలి పేజీలో..

ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్

• 8 మంది మావోయిస్టుల మృతి, ఒక జవాన్ కూడా..
• 6 నెలల్లోనే 131 మంది మావోయిస్టులు, 22 మంది పౌరులు, 10 మంది భద్రతా సిబ్బంది మృతి

రాయ్‌పూర్ : బిజెపి పాలిత ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్ల పరంపర సాగిపోతోంది. తాజాగా నారాయణ్‌పూర్ జిల్లా కుతుల్, ఫరస్ భేడ, దంతెవాడ, కొడతమెట్ట అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఎనిమిదిమంది మావోయిస్టులు, ఒక జవాను చనిపోయారు. మరో ముగ్గురికి గాయాలైనట్టు సమాచారం. కాల్పుల తీవ్రతను బట్టి చూస్తే భారీగానే మావోయిస్టులు చనిపోయి ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈనెల 12 నుంచి అబుజ్‌మడ్ అడవుల్లో మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆపరేషన్‌ను చేపట్టటానికి భద్రతా బలగాలు రంగంలోకి దిగాయని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. ఉదయం 7 గంటల సమయంలో ఎన్‌కౌంటర్ మొదలైనట్లు చెప్పారు. జవాన్ నితేశ్ చనిపోగా, అయెక్క(27), కైలాశ్ నేతమ్ (33), లెఖ్రామ్ నేతమ్ (28)లకు గాయాలైనట్టు తెలిపారు.

అబూజ్‌మడ్ అడవుల్లో మావోయిస్టులను అంతమొందించడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి.



గత ఆరు మాసాల్లో 11 ఎన్‌కౌంటర్లు జరిపి 119 మంది మావోయిస్టులను కాల్చిపారేశాయి.

2019లో 65మంది, 2020లో 36మంది, 2021లో 47మంది, 2022లో 30మంది, 2023లో 24మంది మావోయిస్టులను భద్రతాదళాలు ఎన్‌కౌంటర్ చేశాయి.

కేంద్ర హోంశాఖ లెక్కల ప్రకారం.. అబూజ్‌మడ్ అడవుల్లో 450మంది మావోయిస్టులు ఉన్నట్లు అంచనా. ఈ రెండు మూడేళ్లలో దాదాపు 350మంది మావోయిస్టులను అంతమొందించామని, మరో 150 మంది మాత్రమే మిగిలి ఉంటారని, వారిలో ఎక్కువమంది అగ్రనాయకులేనని ఇంటెలిజెన్స్ వర్గాలు చెబుతున్నాయి.

ఆర్థికశాఖపై సర్కారు ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

గత ప్రభుత్వ హయంలో పెద్ద ఎత్తున జరిగిన అవకతవకలకు ఆర్థికశాఖ కేంద్రంగా ఉందన్న ఆరోపణల నేపథ్యంలో ఆ శాఖపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఆర్థిక శాఖ స్పెషల్ సిఎస్ రావత్ ఇప్పటికే సెలవులో వెళ్లగా, మరో కార్యదర్శి కెవివి సత్యనారాయణ డిప్యుటేషన్ ఈ నెల 18వ తేదీతో ముగియనుంది. దీంతో ఆయనను కేంద్రంలోని తన సొంత శాఖకు వెళ్లిపోయేందుకు రిలీవ్ చేస్తారా, లేక అనుమతిచ్చేంతవరకు రాష్ట్రంలోనే ఉంటూ జిఎడికి రిపోర్ట్ చేయాలని ఆదేశిస్తారా అన్నది చూడాల్సి ఉంది. ఇక సెలవు నుంచి తిరిగి వచ్చిన తరువాత కూడా రావత్‌కు ఏ పోస్టు ఇస్తారన్నది తేలాల్సిఉంది. ఆయన స్థానంలో ఎవరిని నియమిస్తారన్న దానిపైనా ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఇదే సమయంలో ఆర్థిక మంత్రిగా నియమితులైన పయ్యావుల కేశవ్ తన బాధ్యతలు స్వీకరించేందుకు మరికొద్ది రోజులు పట్టే పరిస్థితి ఉందని అంటున్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

మూతపడ్డ బడులెన్ని?

- **అధికారులను నివేదిక కోరిన మంత్రి లోకేష్**

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో / తాడేపల్లి (గుంటూరు జిల్లా)

గత ఐదేళ్లల్లో రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయో, దానికి గల కారణాలేమిటో సాధ్యమైనంత త్వరగా తెలియచేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని తన నివాసంలో పాఠశాల, ఉన్నత విద్యాశాఖలపై శనివారం ఆయన విడివిడిగా సమీక్షలు నిర్వహించారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత లోకేశ్ చేసిన మొదటి సమీక్షలు ఇవే. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మేరకు పూర్తిస్థాయి నివేదికను రూపొందించాలని, గ్రామాల్లో పాఠశాలలు విద్యార్థులకు ఎంత దూరంలో ఉన్నాయో కూడా ఆ నివేదికలో వివరించాలని చెప్పారు. ఐదేళ్లల్లో ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలల్లో చేరిన విద్యార్థుల సంఖ్య, అందుకు గల కారణాలను కూడా నివేదికలో విశ్లేషించాలని కోరారు. బడిలో చేరి మధ్యలో మానేసిన జనరల్ డ్రాపవుట్స్ వివరాలు కూడా అందించాలని కోరారు. పాఠశాలల్లో ఏడాదిలోపు పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలను కల్పిస్తామని చెప్పారు. కొత్తగా చేపట్టాల్సిన పనులతో పాటు గత ప్రభుత్వ హయాంలో అర్ధంతరంగా నిలిచిపోయిన ఫేజ్-2, ఫేజ్-3 పనులన్నీ ఏడాదిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం రుచిగా, నాణ్యతతో ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్ అంబేద్కర్‌కు సూచించారు. పాఠశాలల్లో పారిశుద్ధం నిర్వహణలో ఢిల్లీ ప్రభుత్వంతో పాటు ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని ఆదేశించారు. బైజూస్ కంటెంట్, ఐఎఫ్‌బి వినియోగంపై సమగ్ర నోట్ సమర్పించాలని సూచించారు. సిబిఎస్ఈ పాఠశాలలపై సమగ్ర నోట్‌తో పాటు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయబోయే 82వేల మంది విద్యార్థులకోసం తీసుకుంటున్న చర్యలను వివరించాలని అన్నారు. ఈ నెలఖారులోపు స్టూడెంట్ కిట్‌ను అందించాలని ఆదేశించారు.



మహిళ నుండి వినతి పత్రం తీసుకుంటున్న మంత్రి లోకేష్

ఉండవల్లిలో లోకేష్ ప్రజాదర్బార్

ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. మంగళగిరి నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లిలోని తన నివాసంలో శనివారం ఉదయం 8 గంటలకు 'ప్రజా దర్బార్' నిర్వహించారు. మంగళగిరి, దుగ్గిరాల, తాడేపల్లి మండలాల నుంచి పెద్దఎత్తున ప్రజలు ప్రజాదర్బార్‌కు తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. ప్రజలు అందించిన వినతులను ఆయన స్వీకరించారు. వీలైనంత త్వరగా వాటి పరిష్కారం కోసం కషి చేస్తానని హామీ ఇచ్చారు. తనను కలవడానికి వచ్చిన ప్రజలతో ఫొటోలు దిగారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. ప్రజాదర్బార్‌లో వచ్చిన సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. తక్షణమే సమస్యల పరిష్కారానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. నియోజకవర్గంలో ఉన్నప్పుడు ప్రతిరోజూ ప్రజాదర్బార్ కొనసాగుతుందని ప్రకటించారు.

ఇంటర్ విద్యార్థులకు జులై 15లోగా పుస్తకాలు

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జులై 15 నాటికి పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, బ్యాక్‌పాక్ అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. గత ప్రభుత్వంలో వీటిని ఇవ్వలేదని అధికారులు చెప్పడంతో ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పుస్తకాలు ఇవ్వకుండా విద్యార్థులు ఎలా చదువుతారని అధికారులను ప్రశ్నించారు. తక్షణమే పుస్తకాల పంపిణీకి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇంటర్ విద్యార్థుల కోసం నూతన విధానాన్ని అమలు చేయాలని చెప్పారు. గత టిడిపి ప్రభుత్వంలో కొనుగోలు చేసి మూలన పడేసిన సైకిళ్ల వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. ఇకపై ఉపాధ్యాయుల బదిలీలు పారదర్శకంగా జరుగుతాయని చెప్పారు. ఈ సమావేశంలో పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్, ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ సౌరభ్ గౌర్, పాఠశాల విద్యాశాఖ మౌలిక వసతుల కమిషనర్ భాస్కర్ కాటమనేని, సమగ్ర శిక్ష డైరెక్టర్ బి శ్రీనివాసరావు, అధికారులు నిధి మీనా, ప్రసన్నకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యాదీవెన, వసతి దీవెన బకాయిల వివరాలు ఇవ్వండి

రాష్ట్రవ్యాప్తంగా విద్యాదీవెన, వసతి దీవెన పథకాల కింద ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన బకాయిల వివరాలను అందించాలని ఉన్నత విద్యాశాఖ అధికారులను లోకేష్ ఆదేశించారు. ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో సర్టిఫికెట్లు కళాశాలల్లోనే నిలిచిపోయాయని విద్యార్థులు తనకు పాదయాత్రలో చెప్పిన విషయాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. 2018-19 నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వ ఉన్నత విద్యాసంస్థల్లో అడ్మిషన్ల వివరాలు, ఇఎపిసెట్‌లో ఇంటర్ మార్కుల వెయిటేజ్ ఎలా ఇవ్వాలి, ఇంజనీరింగ్ కళాశాలల్లో ఫీజులు ఏ మేరకు ఉండాలనే విషయంపై కూడా నోట్ సమర్పించాలని కోరారు. యూనివర్సిటీల ర్యాంకింగ్స్ పడిపోవడానికి గల కారణాలు, తిరిగి పూర్వవైభవం తీసుకురావడానికి తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక ఇవ్వాలని కోరారు. వివాదస్పద విసిలు, యూనివర్సిటీల్లో జరిగిన అవినీతి ఆరోపణలపై సమగ్ర నోట్ ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి జె శ్యామలరావు, కమిషనర్ పోలా భాస్కర్ ఆర్‌జెయుకెటి రిజిస్ట్రార్ ఎస్ఎస్‌వి గోపాలరావు, ఉన్నత విద్యామండలి ఇన్‌చార్జ్ చైర్మన్ కె రామ్మోహన్ రావు, ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కార్యదర్శి సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

సిఎస్, డిజిపిలతో సిఎం భేటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అధికారయంత్రాంగ ప్రక్షాళనపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టి సారించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్, డిజిపి హరీష్ కుమార్‌గుప్తాలతో శనివారం ఆయన సమావేశమయ్యారు. ఉండవల్లిలోని తన నివాసంలో జరిగిన ఈ సమావేశంలో ప్రధానంగా ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల బదిలీలపైనే చర్చ జరిగినట్లు సమాచారం. గత ప్రభుత్వ హయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకునే దిశలో ఈ ప్రక్షాళన ఉంటుందని చెబుతున్నారు. ఈ తరహా అధికారుల జాబితా ఇప్పటికే సిద్ధం అయినట్లు తెలిసింది. అటువంటి వారిని పోస్టుల నుండి తొలగించడంతో పాటు, సమర్థులైన వారికి, నిబంధనల ప్రకారం వ్యవహరించే వారికి కీలక పోస్టుల్లో స్థానం కల్పించాలని భావిస్తున్నారు. ప్రవీణ్‌ప్రకాష్, శశిభూషణ్, అజయ్‌జైన్, శ్రీలక్ష్మీ, గోపాలకృష్ణ ద్వివేది, మురళీధర్‌రెడ్డి వంటి సీనియర్ ఐఎఎస్‌లను జిఎడిలో రిపోర్ట్ చేయాలని ఆదేశించే అవకాశం ఉన్నట్లు సమాచారం. సీనియర్ ఐపిఎస్‌లు రాజేంద్రనాద్‌రెడ్డి, పిఎస్ఆర్ ఆంజనేయులు, కొల్లి రఘురామిరెడ్డి, ఎన్. సంజయ్, సునీల్‌కుమార్‌లతో పాటు మరి కొంత మందిని బదిలీ చేసే అవకాశం ఉంది.

త్వరలో నూతన ఐటీ పాలసీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

త్వరలో నూతన ఐటీ పాలసీ తీసుకొస్తామని ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ఉండవల్లిలోని తన నివాసంలో శనివారం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐటి), ఎలక్ట్రానిక్స్ శాఖపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో కొత్తగా ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీలను రప్పించడానికి ఎటువంటి ప్రోత్సాహకాలు ఇవ్వాలి, ఉన్న కంపెనీలకు ప్రభుత్వం చెల్లించాల్సిన ప్రోత్సాహక బకాయిలపై ఆరా తీశారు. సాధ్యమైనంత త్వరగా వివరాలు సమర్పిస్తే ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో నూతన పాలసీ తీసుకొస్తామని చెప్పారు. విశాఖను ఐటిహబ్‌గా, తిరుపతిని ఎలక్ట్రానిక్స్ హబ్‌గా మార్చడానికి ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ రెండు రంగాల్లో పేరుగాంచిన పెద్ద కంపెనీలను రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని కోరారు. ఈ సమావేశంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ కార్యదర్శి కోన శశిధర్, ప్రత్యేక కార్యదర్శి బి సుందర్, ఎపి టెక్నాలజీ సర్వీసెస్ ఎండి ఎం రమణారెడ్డి, ఎపి ఇన్నొవేషన్ సొసైటీ సిఇవో టి అనిల్ కుమార్, ఆర్‌టిజిఎస్ డైరెక్టర్ సిహెచ్ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



పవన్‌కు ఖరీదైన పెన్నును బహుమతిగా అందజేస్తున్న ఆయన వదినమ్మ సురేఖ, అన్నయ్య చిరంజీవి. చిత్రంలో పవన్ భార్య కూడా ఉన్నారు.

ఉపాధిహామీపై దృష్టి

- **శాఖలపై మరింత అధ్యయనం : పవన్‌కల్యాణ్**

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉపాధి హామీ చట్టం అమలుపై దృష్టి సారించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తానని డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర మంత్రి వర్గంలో తనకు కేటాయించిన శాఖలు జనసేన మూల సిద్ధాంతాలకు ,తన మనసుకు దగ్గరగా ఉన్నాయని ఈ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. శాఖలపై మరింత అధ్యయనం చేసి ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా ప్రజలకు రక్షిత తాగునీరు అందించి ప్రజల దాహార్తిని తీరుస్తానని పేర్కొన్నారు,.

'పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం' అనేది తమ పార్టీ మూల సిద్ధాంతాల్లో ఒకటని చెప్పారు. అటవీ సంపద అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపుతామన్నారు. అడవుల వినాశనానికి పాల్పడితే ఎంతటి వారినైనా కటకటాల వెనక్కి పంపుతానని హెచ్చరించారు. ప్రజాపంపిణీ, ఆహార భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ప్రజా ప్రయోజనం కలిగి, అభివృద్ధి సంబంధిత శాఖలను నాదెండ్ల మనోహర్‌కు పౌరసరఫరాలు, దుర్గేష్‌కు టూరిజం, సినిమాటోగ్రఫీ శాఖలు కేటాయించడం సంతోషంగా ఉందని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు.

ఐఎఎస్ కృష్ణతేజకు అభినందనలు:

రాష్ట్రానికి చెందిన ఐఎఎస్ కృష్ణ తేజ జాతీయ బాలల రక్షణ కమిషన్ పురస్కారానికి ఎంపిక కావడం హర్షణీయమని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ప్రస్తుతం కృష్ణ తేజ త్రిస్సూర్ కలెక్టర్‌గా పనిచేస్తున్నారు.

వదినమ్మ కానుక

ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన పవన్ కల్యాణ్‌కు ఆయన వదినమ్మ, చిరంజీవి భార్య సురేఖ అత్యంత ఖరీదైన పెన్నును బహుమతిగా అందజేశారు. 'తెలుగు ప్రజల ఆకాంక్షలను నిజం చేస్తావని ఆశిస్తూ, ఆశీర్వదిస్తూ..వదిన, అన్నయ్య' అని ముగిస్తూ ఇందుకు సంబంధించిన వీడియోను సామాజిక మాధ్యమాల్లో చిరంజీవి పోస్టు చేశారు. పవన్‌కు కానుకగా ఇచ్చిన మోంట్ బ్లాంక్ డిస్నీ ఎడిషన్ పెన్ను ఖరీదు రూ.90 వేల నుంచి రూ.2.60 లక్షల వరకు ఉంటోంది.

ఎరువుల కొరత రాకుండా చర్యలు

- **వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు**

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. విజయవాడలోని మంత్రి నివాసంలో వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య, మార్కెటింగ్, సహకార ,పాడిపరిశ్రమ అధికారులతో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈనెల 18న రైతన్నలకు అందించనున్న పిఎం కిసాన్ గురించి చర్చించారు. అదేవిధంగా రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలని మంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గోపాలకృష్ణ ద్వివేది, అగ్రికల్చర్ మార్కెటింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ అహమ్మద్‌బాబు, వ్యవసాయశాఖ ,మార్కెటింగ్, ఫిషరీష్, జాయింట్ డైరెక్టర్ పాల్గొన్నారు.

స్మార్ట్ సిటీగా కర్నూలు అభివృద్ధి : మంత్రి టిజి భరత్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

రానున్న ఐదేళ్లలో కర్నూలును స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడంతో పాటు ఓర్వకల్లు ఇండస్ట్రియల్ జోన్‌ను అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహారశుద్ధి శాఖ మంత్రి టిజి భరత్ అన్నారు. కర్నూలు న్యూ మున్సిపల్ కౌన్సిల్ హాలులో మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకువస్తామని, గతంలో పారిశ్రామిక రంగానికి సంబంధించి ఎంఒయు చేసుకున్న వాటిని తిరిగి అమలు చేసేందుకు కృషి చేస్తామన్నారు. 21 రోజులలో సింగిల్ విండో క్లియరెన్స్‌కు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

గవర్నర్‌తో సిఎస్, డిజిపి భేటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్, డిజిపి హరీష్‌కుమార్‌గుప్తా శనివారం రాజ్‌భవన్‌లో భేటీ అయ్యారు. ఈ నెల18న క్యాబినెట్ తొలి సమావేశం, 19 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం గురించి గవర్నర్‌తో చర్చించినట్లు తెలిసింది. వీరి భేటీలో పాలనా పరమైన పలు అంశాలు కూడా ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది. నూతన ప్రభుత్వం కొలువుతీరిన నేపథ్యంలో వీరిద్దరూ మర్యాద పూర్వకంగా గవర్నర్‌ను కలిసినట్లు సమాచారం.

నీట్ అవకతవకలకు కేంద్రానిదే బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థుల సమస్యలపై కార్యాచరణ అమలు చేసి ప్రణాళిక ప్రకారం పోరాడాలని కోరారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్ మాట్లాడు తూ దేశంలో ఏ రాష్ట్రంలోలేని నూతన విద్యా విధానాన్ని మన రాష్ట్రంలోనే అమలు చేయడం ద్వారా గత ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఉత్తీర్ణతా శాతం దారుణంగా పడిపోయిందని తెలిపారు. డిగ్రీలో ఆన్‌లైన్ ప్రవేశాలు, ఆనర్స్ కోర్సుకు ప్రవేశాలు వంటి కొత్త విధానాలు తీసుకురావడం వల్ల విద్యార్థులు తీవ్ర వ్యయప్రయాసలకు లోనవుతున్నారని వివరించారు. సెల్ఫ్ ఫైనాన్స్ డే కోర్సులు తీసుకురావడంతో డిగ్రీ చదువుపై విద్యార్థుల ఆసక్తి తగ్గిందన్నారు. వైసిపి ప్రభుత్వం అవలంభించిన అస్తవ్యస్త విధానాలను సరిచేయడంతోపాటు విద్యారంగ సమస్యలను పరిష్కరిస్తామని మేనిఫెస్టోలో పెట్టిన టిడిపి, ఆ హామీలను నిలబెట్టుకోవాలని కోరారు.



లోటస్ పాండ్ ముందు నిర్మాణాలు కూల్చివేత

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి హైదరాబాద్‌లోగల ఇంటి (లోటస్‌పాండ్) ముందున్న నిర్మాణాలను జిహెచ్ఎంసి అధికారులు శనివారం కూల్చి వేశారు. రహదారి పక్కనే నిర్మాణం వల్ల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెండు రోజుల క్రితం జిహెచ్ఎంసి అధికారులు లోటస్‌పాండ్ సిబ్బందికి నోటీసులు అందజేశారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుపై నిర్మించిన సెక్యూరిటీ షెడ్లను వెంటనే తొలగించాలని ఈ నోటీసుల్లో పేర్కొన్నారు. వారు స్పందించకపోవడంతో జిహెచ్ఎంసి బంజారాహిల్స్ డివిజన్ అధికారులు జెసిబిలతో వచ్చి పోలీసు బందోబస్తు నడుమ లోటస్‌పాండ్ షెడ్లను కూల్చేశారు. ఈ సమ యంలో లోటస్‌పాండ్ సిబ్బంది ఎవరూ ఆ పరిసరాల్లోకి రాలేదు.

ఒడిశాకు తరలుతున్న తాబేళ్లు పట్టివేత

ప్రజాశక్తి - రంపచోడవరం (అల్లూరి జిల్లా)

ఒడిశాకు కారులో అక్రమంగా తరలిస్తున్న 397 తాబేళ్లను అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం సుద్దగొమ్మి గ్రామం వద్ద అటవీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వివరాలను రంపచోడవరంలోని వన్యప్రాణి సంరక్షణ విభాగానికి చెందిన కార్యాలయం వద్ద డిఎఫ్ఒ నరేంద్రన్ శనివారం మీడియాకు వెల్లడించారు. రామచంద్రాపురం నుంచి ఒడిశాకు తాబేళ్ల అక్రమ రవాణా అవుతున్నాయన్న పక్కా సమాచారంతో పోక్స్‌పేట చెక్‌పోస్ట్ వద్ద అధికారులు నిఘా పెట్టారు. ఈ క్రమంలో ఓ కారు ఆగకుండా వేగంగా వెళ్లడంతో అధికారులు దాన్ని వెంబడించారు. సుద్దగొమ్మి సమీపంలో కారును విడిచి నిందితులు పరారయ్యారు. ఆ కారులో సుమారు 13 గోనె సంచులలో 397 తాబేళ్లు ఉన్నట్లు గుర్తించారు. వాటిని రంపచోడవరంలోని వన్యప్రాణి విభాగం కార్యాలయానికి తీసుకొచ్చారు. వాటిలో 30 తాబేళ్లు అప్పటికే చనిపోయాయి. మిగిలిన వాటిని పాపికొండలు అభయారణ్యంలోని సురక్షిత ప్రాంతానికి తరలించి విడిచిపెట్టనున్నట్లు డిఎఫ్ఒ నరేంద్రన్ తెలిపారు. ఈ తాబేళ్లను ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలోని ప్రజలు అధికంగా తింటారని, వాటిని తినడం వల్ల కొన్ని రకాల రోగాలు నయమవుతాయనే అపోహ వారిలో ఉందని, అందుకే ఆ ప్రాంతంలో వీటికి డిమాండ్ ఎక్కువని తెలిపారు. అపోహలను ఎవ్వరూ నమ్మొద్దని సూచించారు. కార్యక్రమంలో అధికారులు రామారావు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



అధికారులు స్వాధీనం చేసుకున్న తాబేళ్లు

రైతు, ఆదివాసీ వ్యతిరేక విధానాలపై అవిశ్రాంత పోరు

రైతుకూలీ సంఘం రాష్ట్ర మహాసభలో ఎఐకెఎంకెఎస్ కన్వీనర్ సుబోధ్ మిత్రా

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

కేంద్రంలో, రాష్ట్రాల్లో వరుసగా అధికారంలోకి వస్తున్న పాలకులంతా రైతాంగ, ఆదివాసీ వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నారని, వీటికి వ్యతిరేకంగా అవిశ్రాంత పోరాటాలకు సిద్ధం కావాలని ఎఐకెఎంకెఎస్ కన్వీనర్ సుబోధ్ మిత్రా పిలుపునిచ్చారు. మూడు రోజులపాటు జరగనున్న ఎఐకెఎంకెఎస్ అనుబంధ రైతుకూలీ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహాసభ ఏలూరులోని టుబాకో మర్చంట్స్ అసోసియేషన్ హాల్లో (అల్లూరి సీతారామరాజు ప్రాంగణం)లో శనివారం జరిగింది. తొలుత రైతుకూలీ సంఘం పతాకాన్ని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సింహాద్రి ఝాన్సీ ఆవిష్కరించారు. అనంతరం ప్రారంభ సభకు ఆమె అధ్యక్షత వహించారు. సభలో సుబోధ్‌మిత్రా మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్ర రైతాంగానికి, ఫ్యూడలిజానికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన చరిత్ర ఉందని గుర్తు చేశారు. 'దున్నేవానికి భూమి హక్కు' నినాదంగా దేశంలో బలమైన రైతాంగ ఉద్యమం సాగాలన్నారు. అటవీ సంరక్షణ చట్టానికి సవరణల పేరుతో.. అటవీ ప్రాంతాల నుండి ఆదివాసీలను తరిమివేసి గనుల తవ్వకానికి, సహజ సంపద దోపిడీకి కార్పొరేట్లకు కట్టబట్టే చర్యలను పాలకులు వేగవంతం చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ మాట్లాడుతూ రైతుల హక్కులను గుర్తించాలని డిమాండ్ చేశారు. మహాసభ ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ రావి గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ.. పోరాట వారసత్వాన్ని కొనసాగించాలన్నారు. సభలో సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎంఎస్.నాగరాజు, రాష్ట్ర సహాయ కార్యదర్శి దంతులూరి వర్మ, ఎఐఎఫ్‌టియు (న్యూ) జాతీయ అధ్యక్షులు గుర్రం విజయ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి జె.కిషోర్‌బాబు, ఎఐకెఎంకెఎస్ ఒడిశా నాయకులు శ్రీకాంత్ మొహంతి, తెలంగాణ నాయకులు ప్రసాదన్న, కర్ణాటక నాయకులు చాగనూరు మల్లికార్జునరెడ్డి, మహిళా సామాజిక ఉద్యమకారిణి సంకు మనోరమ మాట్లాడారు. శనివారం సాయంత్రం ఏలూరులో రైతుకూలీలు, ఆదివాసీలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన సభలో నేతలు మాట్లాడారు.



సభలో మాట్లాడుతున్న ఎఐకెఎంకెఎస్ కన్వీనర్ సుబోధ్ మిత్రా

విచారణలో పారదర్శకత లేదు

- **మీ ముందు హాజరై ఏం చెప్పినా ప్రయోజనం ఉండదు**
- **జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌కు కెసిఆర్ 12 పేజీల వివరణ**

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

'మీ కమిషన్ విచారణలో పారదర్శకత లేదు. మీ ముందు హాజరై ఏం చెప్పినా ప్రయోజనం ఉండదు. మీరు పరిధి దాటి వ్యవహరిస్తున్నారు. కమిషన్ బాధ్యతల నుంచి తప్పుకోండి' అంటూ జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌కు మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ శనివారం వివరణ ఇచ్చారు. విద్యుత్ కొనుగోలు, విద్యుత్ కేంద్రాల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణకు కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌ను నియమించింది. గత ప్రభుత్వంలో విద్యుత్ కొనుగోలు అంశంలో కీలకంగా వ్యవహరించిన అధికారులను విచారించిన కమిషన్... విచారణకు హాజరు కావాల్సిందిగా మాజీ సిఎం కెసిఆర్‌కు నోటీసులిచ్చింది. ఈ నేపథ్యంలో కెసిఆర్ శనివారం కమిషన్‌కు 12 పేజీల లేఖ రాశారు. విద్యుత్ కొనుగోలు అంశంలో అన్ని రకాల చట్టాల నిబంధనలను పాటిస్తూ ముందుకెళ్లినట్లు ఈ లేఖలో పేర్కొన్నారు. ఇఆర్‌సి సంస్థలు వెలువరించిన తీర్పులపై కమిషన్లు వేయకూడదన్నారు. ఈ విషయం కూడా రేవంత్ ప్రభుత్వానికి తెలియదా? అని ప్రశ్నించారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు విద్యుత్ రంగం సంక్లిష్ట పరిస్థితుల్లో ఉందని పేర్కొన్నారు. విద్యుత్ సరిగాలేక లక్షలాదిగా వ్యవసాయ పంపుసెట్లు కాలిపోయే పరిస్థితి ఉండేదని వివరించారు. పారిశ్రామిక రంగంలో ప్రతి వారంలో కొన్ని రోజులు హాలిడే ప్రకటించేవారని పేర్కొన్నారు. 'రాజకీయ కక్షతో నన్ను, అప్పటి ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాల్జేయడానికే కమిషన్ ఏర్పాటు చేశారు. విచారణ అనేది ఒక పవిత్రమైన బాధ్యత. ఇరుపక్షాల మధ్య మధ్యవర్తిగా నిలిచి నిగ్గుతేల్చాలి. అన్ని కోణాల్లో సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు వెల్లడించాలి. గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిపోర్టు ఇవ్వాలని మాట్లా డుతున్నట్లుంది. విలేకర్ల సమావేశంలో కమిషన్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడింది.' ఈ లేఖలో కెసిఆర్ పేర్కొన్నారు.

సెప్టెంబర్‌లో జాతీయ స్థాయి తెలుగు షార్ట్‌ఫిల్మ్ పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

జాతీయస్థాయి తెలుగు షార్ట్‌ఫిల్మ్ పోటీలు సెప్టెంబర్ 21, 22 తేదీల్లో నిర్వహించనున్నట్లు తెలుగు షార్ట్‌ఫిల్మ్ అసోసియేషన్ అధ్యక్షులు బి.కె.ఎన్.ఎస్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి డి.వి.రాజు తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలోని ఎంబి భవన్‌లో వారు శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. సెప్టెంబరు 21న గురజాడ అప్పారావు జయంతి, 22న ప్రముఖ గాయకులు పిబి.శ్రీనివాస్ జయంతి సందర్భాలను పురస్కరించుకొని రెండు రోజులపాటు మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలోని చుక్కపల్లి పిచ్చియ్య ఆడిటోరియంలో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సంవత్సరం ప్రయివేటు పాటల వీడియో పోటీలు, రీల్స్ పోటీలు జరుగుతాయని తెలిపారు. షార్ట్ ఫిల్మ్‌కు మొదటి బహుమతి రూ.10 వేలు, రెండో బహుమతి రూ.7 వేలు, మూడో బహుమతి రూ.5 వేలు, ప్రయివేటు పాటల వీడియో పోటీలకు మొదటి బహుమతి రూ.5 వేలు, రెండో బహుమతి రూ.3 వేలు, మూడో బహుమతి రూ.2 వేలు, రీల్స్‌లో మొదటి బహుమతి రూ.3 వేలు, రెండో బహుమతి రూ.2 వేలు, మూడో బహుమతి వెయ్యి రూపాయలు ఉంటుందని చెప్పారు. ఎంట్రీ ఫీజు రీల్స్‌కు రూ.200, షార్ట్ ఫిల్మ్, ప్రయివేటు పాటల వీడియోలకు రూ.500లుగా నిర్ణయించినట్లు తెలిపారు. సెప్టెంబర్ 10వ తేదీలోపు వీడియోలను పంపాలని కోరారు.

బిసిల బతుకులు మారుస్తాం

- **మంత్రి సవిత**

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని ప్రతి బిసికి న్యాయం జరిగేలా అను నిత్యం పనిచేస్తామని బిసి సంక్షేమశాఖ మంత్రి సవిత అన్నారు. విజయవాడలోని తన నివాసంలో టిడిపి బిసి సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకటగురుమూర్తితో పాటు పలువురు ఆమెను కలిశారు. రాష్ట్రంలో సగానికి పైగా జనాభా బిసిలే ఉన్నప్పటికీ అన్ని రకాలుగా వారు అవస్థలు పడుతున్నారని మంత్రి అన్నారు. వారి జీవితాల్లో వెలుగులు తీసుకొచ్చే గురుతర బాధ్యత చంద్రబాబు తనకు అందించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

ప్రజాతీర్పును అపహాస్యం చేస్తున్న జగన్: ఇక్బాల్

ఇటీవల ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును అపహాస్యం చేసేలా మాజీముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాట్లాడటం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి నేత మహమ్మద్ ఇక్బాల్ విమర్శించారు. ఇల్లు వదలని జగన్ అధికార భ్రాంతిలో ఉన్నారని పేర్కొన్నారు. టిడిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఓటమిపై అనుమానాలు ఉన్నాయంటూనే ఆధారాలు లేవంటూ బేలగా జగన్ మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. ఎందుకు ఓడిపోయారో ఆత్మ విమర్శ చేసుకోవడం లేదాన్నరు. ప్రతిపక్ష నాయకుడిపై కేసులు పెట్టి ప్రతిపక్షాన్ని లేకుండా చేయాలని జగన్ కుట్రపన్నితే జనం జగన్‌కు కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా చేశారని విమర్శించారు.

బోరు బావి నుంచి గ్యాస్ లీకేజీ

ప్రజాశక్తి- రాజోలు

అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం కడలి చింతలపల్లి సరిహద్దుల్లో ఉన్న కూనవరం గ్రామంలో బోరు బావి నుంచి పెద్ద ఎత్తున గ్యాస్ లీకైంది. సుమారు 15 మీటర్ల ఎత్తులో గ్యాస్‌తో పాటు నీరు పైకి వెదజల్లాయి. ఓఎన్‌జిసి అధికారులు, అగ్నిమాపక సిబ్బందికి స్థానికులు సమాచారమిచ్చారు. రాజోలు అగ్నిమాపక దళం హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. సుమారు రెండు గంటల తర్వాత గ్యాస్ లీకేజ్‌ను అదుపులోకి తీసుకొవచ్చారు. రాజోలు అగ్నిమాపక అధికారి బాలకృష్ణ మాట్లాడుతూ.. పురాతన కాలానికి చెందిన బోరు బావి నుండి గ్యాస్, నీరు బయటకు వెదజల్లాయని చెప్పారు. బోరు బావిని ఇసుక, సిమెంట్, కెమికల్స్‌తో పూడ్చివేశామని తెలిపారు.

'అమరావతి'పై అధ్యయన కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

మాస్టర్‌ప్లానులో పేర్కొన్న విధంగా ఈ(ఈస్ట్) 6, 7, 8, 14, ఎన్(నార్త్) 4, 9, 14, 17 నెంబర్ల ఆర్టిరియల్ రోడ్లను 50(200 అడుగులు) మీటర్ల మేర వెడల్పు వేయనున్నారు. ఇవి రాజధాని పరిధిలో తూర్పు నుండి పడమరకు వెళ్లేవి. ఉత్తర దక్షణ దిశల్లో ఉండే రోడ్లు 27 ఉన్నాయి. ఇవన్నీ కూడా 200 అడుగుల వెడల్పుతో వేయనున్నారు. వీటికి ఆనుకున్న ఉన్న ముళ్ల పొదలను తొలగించేందుకు 67.87 లక్షలతో ఎనిమిది టెండర్లను సిఆర్‌డిఏ తాజాగా పిలిచింది.



స్పందన ఇకపై పిజిఆర్ఎస్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రజా ఫిర్యాదులు నమోదు వాటి పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహిస్తున్న "స్పందన" కార్యక్రమాన్ని పిజిఆర్ఎస్‌గా ప్రభుత్వం పేరు మార్చింది. ఈ కార్యక్రమాన్ని ఇక నుంచి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ - పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రస్సల్ సిస్టమ్ (పిజిఆర్ఎస్) పిలుస్తారు. ఈ మేరకు శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రజా ఫిర్యాదుల పరిష్కారమే పరమావధిగా అధికారులు పనిచేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. ఉత్తర్వులు వెలువరించిన వెనువెంటనే ఫిర్యాదుల నమోదు https://spandana.ap.gov.in/ వెబ్‌సైట్‌లోనూ పిజిఆర్ఎస్‌గా మార్పులు చేశారు. అయితే వెబ్‌సైట్ యుఆర్ఎల్ మాత్రం స్పందన.ఎపి.గవ్.ఇన్‌గానే ఉండటం విశేషం.

సత్యదేవుని దర్శించుకున్న హోం మంత్రి

ప్రజాశక్తి - అన్నవరం(కాకినాడ జిల్లా)

కాకినాడ జిల్లా అన్నవరంలోని సత్యదేవుడిని కుటుంబ సభ్యులతో కలిసి హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రికి దేవస్థానం ఇఒ కె.రామచంద్రమోహన్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. మంత్రికి స్వామివారి జ్ఞాపికను, అమ్మవారి పట్టు వస్త్రాలను, ప్రసాదాన్ని ఆలయ అధికారులు అందజేశారు. అన్నవరం దర్శనానికి వచ్చిన మంత్రి అనితను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. మంత్రి వెంట స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



ధ్వంసమైన శిలాఫలకం

శిలాఫలకాలు ధ్వంసం

ప్రజాశక్తి-నార్పల (అనంతపురం జిల్లా)

అనంతపురం జిల్లా నార్పల మండల పరిధిలోని గూగూడు గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాల వద్ద గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. గత ప్రభుత్వం నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రాల ప్రారంభోత్సవం సందర్భంగా అప్పటి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్లతో శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారు. వీటిని గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి సమయంలో ధ్వంసం చేశారు. శనివారం ఉదయం సచివాలయ సిబ్బంది గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలాన్ని నార్పల ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



ఆందోళన చేస్తున్న కార్మికులు

సమస్యలు పరిష్కరించాల్సిందే..

- కాఫీ క్యూరింగ్ కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి - నర్సీపట్నం టౌన్ (అనకాపల్లి జిల్లా)

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలోని కాఫీ క్యూరింగ్ సెంటర్ వద్ద కార్మికులు శనివారం ఆందోళన చేపట్టారు. వారినుద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ కాఫీ క్యూరింగ్ సెంటర్‌లో సుమారు 1500 మంది మహిళా కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. వీరిలో అధిక శాతం మంది పిఎఫ్ తీసుకోవడానికి సంవత్సరాల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. నిరక్షరాస్యులైన కార్మికులకు కనీసం దరఖాస్తులు నింపడానికి కూడా ఎవరూ సహాయపడటం లేదని తెలిపారు. ముగ్గురు కార్మికులు మరణించి మూడు సంత్సరాలు కావొస్తున్నా వారికి నేటి వరకూ ఎలాంటి పరిహారమూ చెల్లించలేదని తెలిపారు. అలాగే, ఐదుగురు కార్మికులు ఉద్యోగ విరమణ చేసి ఐదేళ్లు కావొస్తున్నా తదుపరి బెనిపిట్స్ ఇవ్వలేదన్నారు. మిల్లింగ్ సెక్షన్‌లో 75 కేజీల బస్తాల లోడింగ్, అన్‌లోడింగ్ పనులను మహిళా కార్మికులే చేస్తున్నారని తెలిపారు. మహిళా కార్మికులను 75 కిలోల బరువుతో పని చేయించడం కార్మిక చట్టానికి విరుద్ధమని పేర్కొన్నారు. వెంటనే అవసరమైన హమాలీలను ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాఫీ క్యూరింగ్ సంఘం నాయకులు నూకరత్నం, సత్యవతి పాల్గొన్నారు.

ఆర్థిక మోసాలకు సగం మంది బలి

- మూడేళ్లలో 47% మంది
- యుపిఐ, క్రెడిట్ కార్డు మోసాలే ఎక్కువ



ముంబయి : గడిచిన మూడు ఏళ్లలో దేశంలో 47 శాతం మంది ఆర్థిక మోసాల బారినపడ్డారని ఓ రిపోర్ట్‌లో వెల్లడయ్యింది. తాము లేదా తమ కుటుంబ సభ్యులు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఆర్థిక మోసాలకు గురైయ్యారని లోకల్‌సర్కిల్స్ సర్వేలో తేలింది. యుపిఐ, క్రెడిట్ కార్డ్ మోసాలే అధికంగా జరిగాయని పేర్కొంది. దేశవ్యాప్తంగా 302 జిల్లాల నుంచి 23,000 మందిని ఈ సర్వేలో భాగస్వామ్యం చేసింది. ఇందులో 62 శాతం మంది పురుషులు కాగా, 38 శాతం మంది మహిళలు ఉన్నారు. సగం మందికిపైగా తమ క్రెడిట్ కార్డులపై దేశ, విదేశీ వ్యాపారులు, వెబ్‌సైట్ సంస్థలు అనధికారిక చార్జీలను వేశారని తెలిపారు. ఇక సర్వేలో పాల్గొన్న వారిలో 43 శాతం మంది తాము లేదా తమ కుటుంబ సభ్యులు క్రెడిట్ కార్డ్ లావాదేవీల్లో మోసపోయామని, 36 శాతం మంది యుపిఐ లావాదేవీల్లో నష్టపోయామన్నారు. పట్టణాల్లో మోసపోయిన ప్రతీ 10 మందిలో నలుగురు చెల్లింపును అంగీకరించడానికి పంపిన లింక్ లేదా క్యూఆర్ కోడ్ వల్ల వారి ఖాతా నుండి తెలియకుండానే డబ్బు బదిలీ అయ్యిందని తెలిపారు. గత మూడేళ్లలో పట్టణ ప్రాంతాల్లో ప్రతీ ఇద్దరిలో ఒక్కరు అనధికార ఛార్జీలకు గురైయ్యారు. ఇలాంటి మోసాలను ఎదుర్కొన్నట్లు 53 శాతం మంది పేర్కొన్నారు.

లోకల్ సర్కిల్స్ రిపోర్ట్ ప్రకారం.. ఆర్‌బిఐ, యుపిఐ, క్రెడిట్ కార్డులు జారీ చేసే బ్యాంకులు ఇలాంటి ఆర్థిక మోసాలను నిరోధించేందుకు మరిన్ని రక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని అధ్యయనంలో తేలింది. దేశంలోని వేలాది మంది డేటా విక్రేతల ద్వారా వినియోగదారుల క్రెడిట్ కార్డ్ డేటా సులభంగా అమ్మకానికి అందుబాటులోకి వచ్చిందని లోకల్ సర్కిల్స్ తెలిపింది. పాన్ కార్డ్, ఆధార్, మొబైల్ నంబర్, ఇమెయిల్, చిరునామా వంటి వ్యక్తిగత సమాచారం అమ్మకానికి డేటాబేస్‌లలో సులభంగా అందుబాటులోకి వచ్చింది. దీంతో ఆర్థిక మోసగాళ్లు సులభంగా ప్రజలను బురిడి కొట్టిస్తున్నారని వెల్లడించింది. ఆర్థిక సంవత్సరం 2023-24లో బ్యాంకింగ్ మోసాలు రికార్డ్ స్థాయిలో 300 శాతం పెరిగి 36,075కు చేరాయని ఇటీవల ఆర్‌బిఐ ఓ రిపోర్ట్‌లో తెలిపింది. గత రెండేళ్లలో మొత్తం సైబర్ మోసాలు 700 శాతం పెరిగాయని వెల్లడించింది. 2021-22లో 3,596 కార్డ్, ఆన్‌లైన్ మోసాలు జరిగితే, 2023-24లో ఆ సంఖ్య 29,082కు పెరిగింది.

త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

- రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-కడప అర్బన్/రాయచోటి



త్వరలో ఆర్‌టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని అమలు చేస్తామని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన కుటుంబసభ్యులతో కలిసి కడప విజయదుర్గమ్మ ఆలయాన్ని శనివారం సందర్శించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటకలో ఇప్పటికే మహిళలకు ఆర్‌టిసి బస్సులో ఉచిత ప్రయాణం అమలవుతుందన్నారు. దీని గురించి మరింత లోతుగా అధ్యయనం చేసి పొరపాట్లకు తావు లేకుండా రాష్ట్రంలో ప్రవేశపెడతామని చెప్పారు. ముఖ్యమంత్రి సహకారంతో రవాణా, యువజన, క్రీడా శాఖలలో వినూత్నమైన మార్పును తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. అన్నమయ్య జిల్లా శివారు ప్రాంతమైన గువ్వలచెరువు నుంచి రాయచోటి వరకు మంత్రికి పార్టీ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికాయి.



అంబేద్కర్ సర్కిల్ వద్ద టిడిపి శ్రేణుల రాస్తారోకో

పెద్దిరెడ్డి పర్యటనను అడ్డుకున్న టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి - పుంగనూరు (చిత్తూరు జిల్లా)

'మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటనను టిడిపి శ్రేణులు అడ్డుకున్నారు. పెద్దిరెడ్డి గో బ్యాక్, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి అని నినాదాలు చేశారు. పెద్దిరెడ్డి రాజ్యాంగానికి కాలం చెల్లిందని, ఆయనను పుంగనూరులో అడుగుపెట్టనీయబోమని హెచ్చరించారు. చిత్తూరు జిల్లా పుంగనూరు జడ్‌పి గెస్ట్‌హౌస్‌లో వైసిపి నాయకులతో పెద్దిరెడ్డి సమీక్షా సమావేశం ఏర్పాటు చేసినట్లు పలు వాట్సాప్ గ్రూపుల్లో మెసేజ్ వచ్చింది. విషయం తెలుసుకున్న టిడిపి శ్రేణులు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్దకు భారీగా చేరుకున్నారు. పెద్దిరెడ్డి గో బ్యాక్, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా బిసి సంఘం రాష్ట్ర నాయకులు శ్రీకాంత్, టిడిపి రూరల్ అధ్యక్షులు మాధవరెడ్డి మాట్లాడుతూ.. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు కుప్పం నియోజకవర్గానికి చంద్రబాబు నాయుడును రానివ్వకుండా అడ్డుకున్నారని, ఇప్పుడు టిడిపి అధికారంలోకి వచ్చిందని, పెద్దిరెడ్డిని పుంగనూరు నియోజకవర్గంలో తిరగనీయబోమని హెచ్చరించారు. వారు అధికారంలో ఉన్నప్పుడు దౌర్జన్యాలు, రౌడీయిజం నడిచిందని, ఇప్పుడు వాటికి కాలం చెల్లిందన్నారు. ఇకపై వారి ఆటలు సాగనీయబోమని, అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు. అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న మాజీ ముడా ఛైర్మన్ ఎన్.వెంకట్ రెడ్డి యాదవ్ ఇంటిపై టిడిపి నాయకులు, కార్యకర్తలు రాళ్ల దాడి చేశారు. వారి ఇంటిలోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అదుపు చేశారు. సమీక్షా సమావేశానికి రాకుండానే బోయకొండ గంగమ్మను దర్శించుకుని పెద్దిరెడ్డి వెనుదిరిగినట్లు సమాచారం.

తిరుమలలో కొనసాగుతున్న రద్దీ

ప్రజాశక్తి -తిరుమల

తిరుమలలో యాత్రికుల రద్దీ కొనసాగింది. జూన్ 17 వరకు వారాంతపు సెలవులు ఉండడంతో శనివారం అన్ని కంపార్ట్‌మెంట్లు, నారాయణగిరి షెడ్లు, కల్యాణ వేదిక వరకు క్యూ లైన్లు యాత్రికులతో నిండిపోయాయి. గురువారం నుంచి యాత్రికుల తాకిడి తగ్గలేదు. సోమవారం కూడా సెలవు దినం కావడంతో రద్దీ కొనసాగనుంది. శ్రీవారి సేవకుల సహకారంతో క్యూ లైన్లలో భక్తులకు అన్నప్రసాదం, తాగునీటిని టిటిడి నిరంతరాయంగా పంపిణీ చేస్తోంది. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం ప్రత్యక్ష పర్యవేక్షణలో సీనియర్ అధికారులు, విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ విభాగం టిటిడి యాత్రికులకు ఎలాంటి అసౌకర్యమూ కలగకుండా ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డి, వాటర్ వర్క్స్ ఇఇ శ్రీహరి, చీఫ్ పిఆర్ఒ టి రవి, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శ్రీనివాసులు, డిప్యూటీ ఇఒ రాజేంద్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, ఎవిఎస్ఒ సత్యసాయి గిరిధర్ తదితరులు ఏర్పాట్లను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు.



క్యూలైన్లలో బారులుతీరిన యాత్రికులు

'రుషికొండ' భవితవ్యమేంటి?

- రూ.500 కోట్లతో 7 సూపర్ స్ట్రక్చర్ల నిర్మాణం

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ సాగర తీరంలోని రుషికొండపై వైసిపి ప్రభుత్వ హయాంలో రూ.500 కోట్లతో నిర్మించిన ఏడు సూపర్ స్ట్రక్చర్ల (భవనాలు) నిర్మాణం భవిష్యత్తుపై తాజాగా ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజల్లో చర్చ జరుగుతోంది. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం కొలువుదీరిన నేపథ్యంలో ఈ భవనాలను ఎలా వినియోగించబోతున్నారన్నది ఆ చర్చల్లో ఓ అంశంగా ఉంది. పర్యావరణ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరిగాయని టిడిపి, జనసేనలు గతంలో ఈ నిర్మాణాలను వ్యతిరేకించినందున రుషికొండపై కీలక నిర్ణయం ఏదైనా కొత్త ప్రభుత్వం చేయబోతుందా? అన్న ఆసక్తి నెలకొంది. ఈ నిర్మాణాలను యథాతథంగా వాడుకుంటే జగన్ సర్కారుపై చేసిన ఆరోపణలను ఎదుర్కోవాలి. ధ్వంసం చేస్తే రూ.వందల కోట్ల సంపద బూడిదపాలవుతుంది. ఒకవేళ అలా చేసినా విమర్శలు ఎదుర్కోవాలి. అందుకే రుషికొండ అంశంపై తాజాగా కూటమి పార్టీల అగ్రనేతల్లో తర్జనభర్జనలు జరుగుతున్నాయి.



రుషికొండపై గత ప్రభుత్వం చేపట్టిన నిర్మాణాలు ఇవే

విద్యుదాఘాతంతో పాడి రైతు మృతి

ప్రజాశక్తి - నెల్లిమర్ల (విజయనగరం)



అప్పలనాయుడు(ఫైల్)

విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం అలుగోలు గ్రామంలో విద్యాదాఘాతంతో పాడి రైతు మృతి చెందిన ఘటన శనివారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అలుగోలుకు చెందిన కెల్ల అప్పల నాయుడు (65) తమ ఆవుల పాలను తీసేందుకు శనివారం ఉదయం పశువుల కళ్లం వద్దకు వెళ్లారు. శుక్రవారం రాత్రి వీచిన ఈదురు గాలులకు విద్యుత్తు తీగలు తెగిపడ్డాయి. ఆ తీగలు అప్పలనాయుడుకు తగలడంతో విద్యాదాఘాతానికి గురై అక్కడికక్కడే మరణించాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఫెర్టీ9 తిరుపతికి, రాజమహేంద్రవరానికి విస్తరణ

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో



దేశంలోని ప్రముఖ ఐవిఎఫ్ చెయిన్ ఫెర్టి9 కొత్తగా తిరుపతి, రాజమహేంద్రవరంలో నూతన శాఖలను ప్రారంభించినట్లు వెల్లడించింది. శనివారం హైదరాబాద్‌లో పురుషుల వంధత్వ సమస్యను పరిష్కరించడానికి ఏర్పాటు చేసిన 'ఆండ్రోమ్యాక్స్'ను నటీ సంగీతతో కలిసి ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సిఇఒ వినేష్ గాధియా లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వినేష్ మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో పదేళ్లకు పైగా కార్యకలాపాలతో ఏడు సంతానోత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసి సంతానం లేని జంటలకు తాము సేవలందిస్తున్నామన్నారు. ఈ రెండు కొత్త సెంటర్ల ప్రారంభంతో దక్షిణాదిలో మరింతమందికి నైపుణ్యంతో కూడిన అధునాతన పునరుత్పత్తి సాంకేతికతలు అందుబాటులోకి రానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫెర్టీ 9కు చెందిన పలు ఫెర్టిలిటీ సెంటర్ డాక్టర్లు జ్యోతి, సౌమ్య వరుడు, అశ్విని వయ్యూరి, సునీత సాధు దీప్తి దామోదర తదితరులు పాల్గొన్నారు.

రుణాలపై వడ్డీ రేట్ల పెంపు

- ఎస్‌బిఐ నిర్ణయం

ముంబయి : దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) రుణాలపై వడ్డీ రేట్లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దీంతో రుణ గ్రహీతల వాయిదాల చెల్లింపు (ఇఎంఐ)లపై భారం పెరగనుంది. ఎస్‌బిఐ తన మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు (ఎంసిఎల్ఆర్)ను 10 బేసిస్ పాయింట్లు లేదా 0.1 శాతం పెంచింది. సవరించిన కొత్త వడ్డీ రేట్లు జూన్ 15 నుంచి అమల్లోకి వస్తాయని ఎస్‌బిఐ తన వెబ్‌సైట్‌లో వెల్లడించింది. ఆరు నెలల ఎంసిఎల్ఆర్ 8.55 శాతం నుంచి 8.65 శాతానికి పెరిగింది. ఏడాది కాలపరిమితిపై ఎంసిఎల్ఆర్ 8.65 శాతం నుంచి 8.75 శాతానికి చేర్చింది. రెండేళ్ల ఎంసిఎల్ఆర్ 8.75 శాతం నుంచి 8.85 శాతానికి, మూడేళ్ల ఎంసిఎల్ఆర్ 8.85 శాతం నుంచి 8.95 శాతానికి మార్చింది. ఎస్‌బిఐ తాజా పెంపునతో గృహ, వాహన, రిటైల్ రుణ గ్రహీతలపై భారం పడనుంది.

ముడి చమురుపై భారీగా విండ్‌ఫాల్ టాక్స్ తగ్గింపు



న్యూఢిల్లీ : క్రూడ్ పెట్రోలియంపై (ముడి చమురు) విండ్‌ఫాల్ టాక్స్ తగ్గిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. మెట్రిక్ టన్ను క్రూడ్ పెట్రోలియంపై విండ్‌ఫాల్ టాక్స్‌ను ఏకంగా రూ.3,250కి (38.90 డాలర్లు) తగ్గించింది. ఇంతక్రితం ఇది రూ.5200గా ఉంది. తగ్గించిన పన్నులు జూన్ 15 నుంచి అమల్లోకి వచ్చాయని కేంద్రం నోటిఫికేషన్‌లో తెలిపింది. 2022 జులై నుంచి దేశంలో ఉత్పత్తి అయ్యే ముడి చమురు, డీజిల్, గ్యాసోలైన్, ఎటిఎఫ్ ఎగుమతులపై విండ్‌ఫట్ ట్యాక్స్ వేస్తోంది.

ప్రతీ పక్షం రోజులకు ఓ సారి వీటి పన్నులను సమీక్షిస్తుంది. అంతర్జాతీయంగా పెట్రోల్, డీజిల్ ధరలకు అనుగుణంగా ఇక్కడ రేట్లను పెంచడం, తగ్గించడం లేదా స్థిరంగా ఉంచడం చేస్తుంటుంది. కాగా.. డీజిల్, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్‌పై పన్నుల యథాతథంగా ఉంచింది.

దేశీయంగా చమురు ఉత్పత్తి దారులు ఇక్కడ పెట్రోలియం ఉత్పత్తి చేసి.. వాటిని స్థానికంగా దేశంలో విక్రయించకుండా విదేశాలకు ఎగుమతి చేసి భారీ లాభాలు ఆర్జిస్తుంటాయి. ఈ క్రమంలోనే వాటి లాభాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్రం విండ్‌ఫాల్ టాక్స్ విధానం తీసుకొచ్చింది. కాగా.. ఇటీవల మే 1న రూ.9600గా ఉన్న విండ్‌ఫాల్ టాక్స్‌ను క్రమంగా వరుసగా నాలుగు సార్లు తగ్గించి.. 3,250కి చేర్చడం ద్వారా తిరిగి కార్పొరేట్లకు లాభాలను చేకూర్చేలా విధాన నిర్ణయం తీసుకుందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

టాటా నెక్సాన్ 7 లక్షల యూనిట్ల విక్రయం

న్యూఢిల్లీ : టాటా మోటార్స్ కంపాక్ట్ ఎస్‌యువి నెక్సాన్ అమ్మకాల్లో మరో మైలురాయిని చేరుకున్నట్లు ప్రకటించింది. ఇప్పటి వరకూ ఏడు లక్షల యూనిట్లు విక్రయించినట్లు వెల్లడించింది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా టాటా మోటార్స్ డీలర్లు, షోరూమ్‌ల వద్ద ప్రత్యేక వేడుకలు నిర్వహించినట్లు పేర్కొంది. ఈ సందర్భంగా నెక్సాన్ కార్లను బుక్ చేసుకుని డెలివరీ కోసం వేచి చూస్తున్న వారికి రూ.లక్ష వరకూ బెనిఫిట్లు కల్పిస్తున్నట్లు తెలిపింది. 2017 సెప్టెంబర్ 21న తొలిసారి టాటా నెక్సాన్ కారును అందుబాటులోకి తెచ్చింది.

ఐపిఒకు హ్యుందాయ్ దరఖాస్తు

ముంబయి : దక్షిణ కొరియాకు చెందిన కార్ల తయారీ కంపెనీ హ్యుందాయ్ ఇండియా ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు రానుంది. ఇందుకోసం సెబీకి ఇష్యూ ప్రతిపాదిత దరఖాస్తును పెట్టుకుంది. ఐపిఒ ద్వారా దాదాపు రూ.25వేల కోట్లు సమీకరించాలని నిర్దేశించుకుంది. ఐపిఒలో భాగంగా ఆఫర్ ఫర్ సేల్‌లో 14.21 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయించనుంది. హ్యుందాయ్ 1996లో భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించింది. తన పోర్టుపోలియోలో 13 మోడళ్ల కార్లను కలిగి ఉంది.

సంపాదకీయం

చెత్త సంక్షోభం!

చీపురుతో వీధులను తుడుచుకుంటారు, శిథిలాలను సేకరిస్తారు. చేతి తొడుగులు, గుండె మంటతో, మన వ్యర్థాలను, అవమానాల భారాన్ని మోస్తారు. 'మురికిగా ఉన్న వీధుల్లో, కలుషితమైన ప్రవాహాలలో/ మన కలల అవశేషాలను కాపాడతారు/ ప్లాస్టిక్ ముక్కల నుండి తుప్పు డబ్బాల వరకు/ మనం విసిరిన చెత్తను సేకరిస్తారు' అంటాడో కవి. పల్లెటూళ్ల నుంచి మహానగరాల వరకు, మురికిగుంతల నుంచి మహాసముద్రాల వరకు వారి శ్రమ అంతులేని పురోగతితో, మానవ వ్యర్థ మార్గాల మచ్చలను ఆవిష్కరిస్తుంది. వారు సేకరించే చెత్తతో, ఆశ యొక్క విత్తనాన్ని నాటుతారు, భయాలను తొలగిస్తారు. మనల్ని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మార్చుతారు. 'దుర్గంధం, చెత్తా చెదారం మధ్య,/ దృఢ నిశ్చయంతో, అచంచలమైన గర్వంతో,/ చెత్తను ఎత్తేవారు, అలుపెరుగని శ్రామికులు/ రాత్రింబవళ్లు మన భూమిని కాపాడుతూ ఉంటారు' కాగితాన్ని క్రమబద్ధీకరిస్తారు, గాజును చూర్ణం చేస్తారు, ప్లాస్టిక్‌ను రీసైక్లింగ్ చేస్తారు. అతను/ ఆమె చీపురు పట్టి...ఆటుపోట్లతో పోరాడుతారు, ప్రకృతి అందాలను పునరుద్ధరించుతారు. వారే గ్లోబల్ గార్బేజ్ మ్యాన్‌లు. మన పారిశుధ్య కార్మికులు, మాన్యువల్ స్కావెంజర్లు. పీల్చే గాలి, తాగే నీరు కోసం తీసుకోవాల్సిన శ్రద్ధను, మన కర్తవ్యాన్ని వారు గుర్తు చేస్తారు. ఈ ప్రకృతిని రక్షించడానికి, పర్యావరణానికి కార్పొరేట్లు చేసిన గాయాలను నయం చేయడానికి వారు చేస్తున్న కృషి, నిర్వహిస్తున్న శ్రమ స్ఫూర్తిదాయకం.

'రాజకీయ స్వాతంత్ర్యం కంటే పారిశుధ్యం ముఖ్యం' అంటారు గాంధీజీ. వైద్యులు రోగం వచ్చిన తర్వాత చికిత్స చేస్తే, పారిశుధ్య కార్మికులు రోగాలు రాకుండా కాపాడుతున్న సామాజిక వైద్యులు. ప్రతిరోజూ ప్రపంచవ్యాప్తంగా 5 మిలియన్లకు పైగా పారిశుధ్య కార్మికులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పారిశుధ్య సేవలు నిర్వర్తిస్తున్న అదృశ్య యోధులు. కరోనా మహమ్మారి విలయతాండవం చేస్తున్న సమయంలో కూడా వెనుకడుగు వేయని ఫ్రంట్‌లైన్ వారియర్స్ వీరు. జూన్ 17న నిర్వహించే 'గ్లోబల్ గార్బేజ్ మ్యాన్ డే' ప్రపంచ పారిశుధ్య కార్మికులకిచ్చే గౌరవం. చెత్తను సేకరించడం నుండి పారవేసే ప్రక్రియ వరకు, వీరు తమ సేవలను ప్రపంచానికి ప్రతి రోజూ నిర్విరామంగా అందిస్తారు. చెత్తను తీయడంలో ఒక్క రోజు ఆలస్యం చేసినా అసౌకర్యాలు ఏర్పడి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. ఈ విధంగా, చెత్త సేకరించే పారిశుధ్య కార్మికులు సమాజాన్ని ఆరోగ్యంగా, పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రతిరోజూ గొప్ప సేవ చేస్తారు. దుర్వాసనలు పీల్చడం, రసాయనాలు, చెత్తను సేకరించడం, పారవేయడం ప్రపంచంలోని అత్యంత ప్రమాదకరమైన ఉద్యోగాలలో ఒకటిగా పరిగణించబడుతున్నది. ప్రపంచం ఏటా 200 కోట్ల టన్నుల ఘన వ్యర్థాలను ఉత్పత్తి చేస్తోంది. ఇది 2050 నాటికి రెట్టింపు అవుతుందని అంచనా. ఈ వ్యర్థాలలో ఎక్కువ భాగం సముద్రంలో కలుస్తోంది. ఇది పర్యావరణ సమస్య మాత్రమే కాదు, ఆరోగ్య, సామాజిక, న్యాయ సమస్య కూడా. 'ప్రకృతిని చెత్తగా మార్చడం ద్వారా దాని మీద మానవ సమాజం తనను తాను నిలబెట్టుకుంటున్నది' అంటారు సామాజికవేత్త మాసన్ కూలీ.

ప్రపంచం అతి పెద్ద చెత్త సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. మానవాళి ద్వారా ఉత్పన్నమయ్యే చెత్త పరిమాణం పర్యావరణ వ్యవస్థలకు ముప్పుగా మారింది. వ్యర్థాలను తగ్గించడం, రీసైక్లింగ్ చేయడం ద్వారా భూమిని రక్షించడంలో, మానవ ఆరోగ్యాన్ని కాపాడటంలో పారిశుధ్య కార్మికులది కీలక పాత్ర. అయితే, వీరంతా సమాజంలో అట్టడుగున వున్నవారే. తక్కువ వేతనాలతో, ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తున్నారు. మాన్యువల్ స్కావెంజర్ల పరిస్థితి మరీ దారుణంగా వుంటుంది. దీంతో విష రసాయనాలు, ఇతర ప్రమాదాలకు గురవుతారు. కనీస వేతనాలు, ప్రాథమిక హక్కులు కూడా లేని అత్యంత దీనమైన బతుకు వీరిది. వారికి న్యాయమైన వేతనాలు చెల్లించి, సురక్షితమైన పరిస్థితులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలది. ఇంటా బయటా ఉత్పత్తవుతున్న వ్యర్థాల పరిమాణాన్ని తగ్గించడానికి, పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన ప్రపంచ నిర్మాణానికి కలిసి పనిచేద్దాం. స్వచ్ఛమైన గాలి, నీరు, ఆరోగ్యకర వాతావరణం నిండిన ప్రపంచాన్ని సృష్టించుకుందాం. పరిశుభ్రమైన, సురక్షితమైన సమాజం కోసం నిరంతరం పనిచేసే పారిశుధ్య కార్మికులను గౌరవించడం...మనిషిగా మన కనీస కర్తవ్యం.

మంచిమాట



అందమైన బాహ్య రూపం ఎప్పుడైనా మోసం చెయ్యవచ్చు. కానీ విప్లవం పట్ల నిబద్ధత గల ఆత్మ సౌందర్యం ఏనాటికీ మోసం చెయ్యదు.

- మావో జెడాంగ్,
చైనా కమ్యూనిస్టు యోధుడు.

తెలుగు తీర్పు - రాజకీయ భవిష్యత్తు

ప్రస్తుతం




తెలకపల్లి రవి

మూడోసారి సర్కారు ఏర్పాటు చేసిన ప్రధాని మోడీ జి7 సమావేశాల కోసం ఇటలీ వెళ్లి తిరిగి వచ్చేశారు. పార్లమెంటు సమావేశాలకూ కొత్త స్పీకర్ ఎన్నికకూ రంగం సిద్ధమవుతున్నది. ఎ.పి లోనూ చంద్రబాబు నాయుడు మంత్రివర్గ ఏర్పాటు, శాఖల పంపిణీ పూర్తయింది. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి పదవి చేపట్టడంతో ఎ.పి రాజకీయాలలో మూడో శక్తి ప్రముఖ స్థానంలోకి వచ్చినట్టయింది. చంద్రబాబు తొలి అయిదు సంతకాలు, అధికారుల మార్పులూ ఇప్పుడు వేగంగా జరిగిపోతున్నాయి. అధికారం కోల్పోయిన వైసిపి అధినేత జగన్ కళ్లు మూసి తెరిచేలోగా అయిదేళ్లు అయిపోతాయనీ మళ్లీ మనమే వస్తామని తమ వాళ్లకు భరోసా ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. తెలంగాణలోనైతే బిజెపి తరపున ఇద్దరు కేంద్రమంత్రులు రావడం, స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నాహాలు, బిఆర్‌ఎస్ ప్రభుత్వ తప్పులపై విచారణలు వీటన్నిటితో తెలంగాణలోనూ రాజకీయం వేడిగానే వుంది. హైదరాబాద్ లోటస్ పాండ్‌లోని జగన్ నివాసం ముందు అక్రమ విస్తరణల తొలగింపు ఈ సమయంలోనే జరగడం యాదృచ్ఛికం కాదు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ విజయ్ సక్సేనా అరుంధతీ రాయ్ ఎప్పుడో చేసిన ప్రసంగానికి గాను రాజద్రోహం కింద విచారణ జరపాలని అనుమతినిచ్చారు. విద్యుచ్ఛక్తి కొనుగోలు ఒప్పందాలలో అవకతవకలపై విచారణకు నియమితమైన కమిషన్ ముందు హాజరు కాకపోగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ దాని నిష్పాక్షికతపై సందేహాలు వెలిబుచ్చుతూ లేఖ రాశారు. పరిణామాలు ఇలా వేగంగా జరిగిపోతున్నా దేశంలోనూ రాష్ట్రాలలోనూ కూడా ఓటర్లు, పరిశీలకులు, మీడియా కూడా మొన్నటి తీర్పు సారాంశం ప్రభావం ఏమిటనేదానిపై ఇంకా చర్చలో మునిగే వున్నారు.

మీడియా ఏమంటున్నది?

చంద్రబాబు నాయుడు రికార్డు స్థాయిలో నాలుగోసారి ముఖ్యమంత్రిగా రావడంతో ఫోకస్ అక్కడ ఎక్కువగా వుండటం సహజమే. వైసిపి పాలనలో అప్రజాస్వామిక పోకడలు, దాడులు, నిర్బంధం, అవినీతి పోకడల గురించి రెండో అభిప్రాయమేమీ లేదు. అదే సమయంలో చంద్రబాబు కూడా విభజిత రాష్ట్రంలో అయిదేళ్లు పాలించారు గనక అంతకు ముందు కూడా దీర్ఘకాలంగా రాజకీయాల్లో కీలక పాత్ర వహిస్తున్నారు గనక ఈ అంచనాలలో ఆ ప్రభావం కూడా తొంగి చూస్తుంటుంది. ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతిని నిర్మిస్తాననే ఆయన అసంపూర్ణ లక్ష్యం జగన్ అర్ధంతరంగా వదిలేసిన రీత్యా ఇప్పుడు కొనసాగింపు ఎలా వుంటుందనేదానిపైనే ప్రథమంగా అందరి దృష్టి వుంటుందని హిందూ పత్రిక సంపాదకీయంలో రాసింది. ఒక పెద్ద రాష్ట్రమైన ఎ.పి రాజధానిపై అనిశ్చితి రాజకీయ ఆర్థిక రంగాలకూ పాలనా వ్యవస్థకూ శ్రేయోదాయకం కాదు గనక దీనికి సంబంధించి స్పష్టమైన చట్టంతో రావడం అవసరమనీ, పర్యావరణ కోణాలను సైతం గమనంలోకి తీసుకోవలసి వుంటుందని కూడా ఆ పత్రిక పేర్కొన్నది. కార్పొరేట్ మిత్రుడుగా ఐటి, ఆధునిక పట్టణీకరణ కర్తగా పేరున్న చంద్రబాబు వ్యవసాయ రంగం పట్ల కూడా కీలక నిర్ణయాలు తీసుకోవలసి వుంటుందని గుర్తు చేసింది. సంక్షేమం విషయంలో తన వాగ్దానాలకు అవసరమైన నిధుల సమీకరణ, ఉద్యోగాల కల్పన కీలకమని పేర్కొంది.

ఆ సంపాదకీయానికి అభిముఖంగా ఈ పత్రిక చంద్రబాబు పునరాగమనం పూర్వాపరాలను పరామర్శిస్తూ ప్రచురించిన వ్యాసం కూడా ఆలోచించదగిందిగా వుంది. అయిదేళ్ల కిందట దాదాపు ఇలాంటి పరిస్థితులలోనే ఓడిపోయిన చంద్రబాబుకు భవిష్యత్తు కష్టతరంగా కనిపించింది. ద్వితీయ శ్రేణి నాయకత్వ లేమి, లోకేశ్ మరింత నిలదొక్కుకోవలసిన పరిస్థితి ఇవన్నీ సవాళ్లుగా కనిపించాయి. అయితే జగన్ అనుసరించిన విధానాల ఫలితంగా పెరిగిన ప్రభుత్వ వ్యతిరేకతే తను తిరిగిరావడానికి కారణమైంది. కొన్ని సంక్షేమ పథకాలు ప్రశంసలు పొందినా రాష్ట్రం ఆర్థిక ఊబిలో కూరుకుపోవడం పెద్ద సవాలుగా తయారైంది. ఈ కారణంగానే ఉపాధి లేక యువత అసంతృప్తికి గురైంది. ఇలాంటి తరుణంలో అభివృద్ధి, సంక్షేమం అన్న రెండు కోణాల మధ్య సమతుల్యత తప్పనిసరిగా తయారైందని చెబుతూనే చంద్రబాబు గత పాలనా తీరు ఇందుకు భిన్నంగా నడిచిన సంగతి ఆ వ్యాసం గుర్తు చేసింది. వ్యవసాయం, సంబంధిత రంగాలను ఉపేక్షించి పట్టణాభివృద్ధి, ఐ.టి పైనే కేంద్రీకరించడం వల్ల చంద్రబాబు నాయుడు జనాదరణ కోల్పోయి వైఎస్ రాజశేఖరరెడ్డికి అవకాశం చిక్కింది. ఇరవయ్యేళ్ల తర్వాత ఇప్పుడు మళ్లీ ఆయన కుమారుడు జగన్ పాలనా వైఫల్యాల వల్ల, తప్పిదాల వల్ల చంద్రబాబుకు అవకాశం దొరికింది గనక ఇన్నేళ్ల అనుభవం ఆయన ఎలా ప్రదర్శించగలరా అనేది చూడవలసి వుంటుందని ఆ వ్యాసం చెబుతున్నది. నిజానికి ఇదే అంశంపై మరింత అధ్యయనంతో 'వైర్'లో ఓ వ్యాసం వెలువడింది. పట్టణ ఉన్నత తరగతుల వారి నోటి మాట ప్రచారం కీలక మీడియా శక్తులు కలిసి అంగీకార సృష్టి చేయడం, కుల మత ప్రభావాలు, ప్రభుత్వ వ్యతిరేకత అన్నీ కలిసి ఒక తీర్పును ఎలా ప్రభావితం చేయగలవో అందులో విశదీకరించారు. తెలంగాణ ఎన్నికల్లోనూ ఈ నోటి మాట ప్రభావం విన్నాం.



కేంద్రం నుంచి హోదా రాబట్టలేకపోయినందుకు జగన్, చంద్రబాబు ఒకరినొకరు విమర్శించుకున్నారు కాని ఆచరణలో చేసింది లేదు. బిజెపి తమ మద్దతు లేకుండానే కేంద్రంలో సర్కారు ఏర్పాటు చేయగలిగింది గనక ఏం చేయలేకపోయామని ఉభయులూ సమర్థించుకున్నారు. ఇప్పుడు అలా చూస్తే మోడీకి మెజార్టీకి అవసరమైన అతి పెద్ద మద్దతుదారుగా టిడిపి వుంది. కేంద్ర రాష్ట్రాలలో ఉభయులూ పాలన చేస్తున్నారు. కనక హోదా రాబట్టుకోవడానికి ఇది మంచి అవకాశం. తమకు లోక్‌సభలో నాలుగు, రాజ్యసభలో 11 స్థానాలున్నాయి గనక తమ మద్దతు కూడా కీలకమని వైసిపి అంటున్నది. అలాంటప్పుడు ఉభయులూ మోడీపై ఒత్తిడి తేవడానికి ఇంతకన్నా మంచి అవకాశం ఏముంటుంది? కానీ చూస్తుంటే ప్రమాణ స్వీకారం సందర్భంలోనూ తర్వాత కూడా ప్రత్యేక హోదా ప్రసక్తి రానేలేదు. పోలవరం పూర్తి, నిర్వాసితులకు పరిహారం, పునరావాసం మరో పెనుసవాలు. అమరావతి నిర్మాణానికి నిధులు, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ యోచన రద్దు లాంటి కీలకాంశాలు కేంద్రంలో జరగవలసి వుంది. మన మద్దతుపై ఆధారపడిన ఈ సమయంలో వీటిని సాధించుకోకపోతే ఇక మరెప్పుడూ వాటికి అవకాశం వుండదని చెప్పాలి. అలా చేస్తారా లేక పోటీ పడి మద్దతు ఇవ్వడానికే పాకులాడతారా అన్నది కీలక ప్రశ్న.

కేంద్రంపై ఒత్తిడి తెస్తారా?

ఈ పాలనా కోణాలకు బి.వి.రాఘవులు వంటి వామపక్ష నేతలు చెప్పిన రాజకీయాంశాలను కూడా జోడించవలసి వుంటుంది. వాస్తవానికి ఈ పాతికేళ్లలోనూ ఒక్క 2009లో మాత్రమే చంద్రబాబు వామపక్షాలతో కలసి ఎన్నికల్లో పాల్గొన్నారు. కాగా బిజెపితో కలసి చంద్రబాబు అధికారంలోకి రావడం ఇది మూడోసారి (ఒక ఓటమి). విభజన తర్వాత దశలో ఎ.పి ప్రత్యేక హోదా విషయంలో మోడీ శూన్యహస్తం చూపించారు. కేంద్రం నుంచి హోదా రాబట్టలేకపోయినందుకు జగన్, చంద్రబాబు ఒకరినొకరు విమర్శించుకున్నారు కాని ఆచరణలో చేసింది లేదు. బిజెపి తమ మద్దతు లేకుండానే కేంద్రంలో సర్కారు ఏర్పాటు చేయగలిగింది గనక ఏం చేయలేకపోయామని ఉభయులూ సమర్థించుకున్నారు. ఇప్పుడు అలా చూస్తే మోడీకి మెజార్టీకి అవసరమైన అతి పెద్ద మద్దతుదారుగా టిడిపి వుంది. కేంద్ర రాష్ట్రాలలో ఉభయులూ పాలన చేస్తున్నారు. కనక హోదా రాబట్టుకోవడానికి ఇది మంచి అవకాశం. తమకు లోక్‌సభలో నాలుగు, రాజ్యసభలో 11 స్థానాలున్నాయి గనక తమ మద్దతు కూడా కీలకమని వైసిపి అంటున్నది. అలాంటప్పుడు ఉభయులూ మోడీపై ఒత్తిడి తేవడానికి ఇంతకన్నా మంచి అవకాశం ఏముంటుంది? కానీ చూస్తుంటే ప్రమాణ స్వీకారం సందర్భంలోనూ తర్వాత కూడా ప్రత్యేక హోదా ప్రసక్తి రానేలేదు. పోలవరం పూర్తి, నిర్వాసితులకు పరిహారం, పునరావాసం మరో పెనుసవాలు. అమరావతి నిర్మాణానికి నిధులు, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ యోచన రద్దు లాంటి కీలకాంశాలు కేంద్రంలో జరగవలసి వుంది. మన మద్దతుపై ఆధారపడిన ఈ సమయంలో వీటిని సాధించుకోకపోతే ఇక మరెప్పుడూ వాటికి అవకాశం వుండదని చెప్పాలి. అలా చేస్తారా లేక పోటీ పడి మద్దతు ఇవ్వడానికే పాకులాడతారా అన్నది కీలక ప్రశ్న. బేషరతుగా మద్దతునిస్తున్నామని టిడిపి ప్రధాన కార్యదర్శి లోకేష్ చెప్పగా సమస్యలను బట్టి బలపరుస్తామని జగన్ అంటున్నారు (గతంలోనూ ఇలాగే అన్నప్పటికీ బిజెపికి అన్ని అంశాల్లో మద్దతునే ఇచ్చారు). విభజన హామీల అమలు, ఉమ్మడి అంశాల పంపిణీ విషయంలోనూ సమ న్యాయం సాధించుకోవలసి వుంటుంది. దక్షిణాదిన తన పునాది విస్తరించుకున్న బిజెపి చెప్పకుండానే ఎ.పి లో బలంగా కాలూనే వ్యూహం పన్నుతున్నందున వీటికి ఏ మేరకు ఒప్పుకుంటుందనేది వేచి చూడవలసిన విషయం. ప్రమాణ స్వీకారంలో మర్యాదలు, ఆలింగనాలు బాగానే వున్నా నిర్దిష్టమైన లేదా స్పష్టమైన హామీలేమీ రాకపోవడం అందరూ చూశారు. అసలు ఆ ప్రమాణ స్వీకార వేదిక బిజెపి దక్షిణాది స్థావరంగా చూపించే ప్రయత్నం స్పష్టంగా కనిపించింది.

తెలంగాణలో తీవ్ర పోరాటం

ఇక తెలంగాణలో బిజెపి మరో విధంగా పావులు కదుపుతున్నది. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలలో దాదాపు సగం అంటే ఎనిమిది తెచ్చుకోగలిగింది. సీట్లు రెట్టింపు చేసుకుంది. కాంగ్రెస్ కూడా గతంలో వచ్చిన మూడును ఎనిమిదికి పెంచుకున్నా మొన్నటి ఎన్నికల విజయం ఊపును సాగించలేకపోయింది. బిఆర్‌ఎస్ తన ఓట్లను పూర్తిగా బిజెపికి పోగొట్టుకున్నది. కేంద్ర నాయకత్వం సీనియర్లను కాదని కొత్తగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఇచ్చివుండకపోతే మరిన్ని సీట్లు వచ్చేవని కూడా బిజెపి నాయకులు వాపోతుంటారు. ఇది ఒక రహస్య ఒప్పందం అని కాంగ్రెస్ ఆరోపిస్తున్నది. అసలు ఆ పార్టీ బిజెపిలో కలసి పోతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటివారు ఆరోపిస్తున్నారు. ఈ కారణం వల్లనే తాము 12 తెచ్చుకోలేక ఎనిమిదికి పరిమితమైనామని కాంగ్రెస్ మంత్రులు ఆరోపిస్తున్నారు. ఏమైనా 2019లో 19.65 శాతం వున్న బిజెపి ఓటింగు ఈసారి ఏకంగా 35.08 శాతానికి పెరిగింది. మొత్తం 119 అసెంబ్లీ విభాగాలలోనూ 48 చోట్ల బిజెపికి మెజార్టీ వచ్చిందని అంచనా. మరోవంక బిఆర్‌ఎస్ ఓట్ల వాటా 41.71 శాతం నుంచి 16.68 శాతానికి దిగజారింది. మజ్లిస్ షరామామూలుగా తన హైదరాబాదు సీటు నిలబెట్టుకుంది.

ఒక విధంగా కర్ణాటక తర్వాత తెలంగాణ దక్షిణాన బిజెపికి ముఖ్య కేంద్రంగా మారుతున్న వైనం దీంతో విదితమవుతున్నది. కేంద్రంలో కిషన్ రెడ్డి మరోసారి క్యాబినెట్ పదవి చేపట్టడమే గాక బండి సంజయ్ కూడా మంత్రి కావడంతో హడావుడి బాగా పెంచుతున్నారు. కిషన్ రెడ్డి నిరంతరం తమకే భవిష్యత్తు అధికారమని మళ్లీ ఊదరగొట్టడం ప్రారంభించారు. ఇక బండి సంజయ్‌తో సమావేశమైన కేంద్ర పరిశీలకుడు తరుణ్‌చుగ్ మనమే కాబోయే ప్రత్యామ్నాయమని వ్యాఖ్యానించడం మీడియాలో విస్తారంగా ప్రచారమవుతున్నది. ఓట్ల శాతం పెరుగుదల గణనీయంగా వుందనే విషయం తమ శ్రేణులకు చేర్చాలని నిర్దేశించారు. కొత్త మంత్రులను అభినందించే పేరిట ఢిల్లీ వెళ్లిన బిజెపి రాష్ట్ర నేతలు వాస్తవానికి అక్కడ స్థానిక ఎన్నికల సన్నాహాలు, అందుకు వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నట్టు సమాచారం. మామూలు ఎన్నికలలో ఓట్లు వచ్చినా స్థానికంగా బిజెపికి పట్టు వుండదనే అభిప్రాయం పోగొట్టడానికి ఈ సారి గ్రామీణ నాయకత్వంపై దృష్టి పెంచాలని ఆదేశాలు ఇచ్చారట. పట్టణ ప్రాంతాల్లో స్థానాలు తెచ్చుకోవడం రేపు ఎన్నికల పోరాటానికి కీలకమని వ్యూహం చేపట్టారు. బిఆర్‌ఎస్ కూడా సంస్థాగతంగా మార్పులు చేర్పులకు సిద్ధమవుతున్నట్టు సమాచారం వస్తున్నా కాంగ్రెస్ మాత్రం తమకే ఆధిక్యత వుంటుందని విశ్వాసం ప్రకటిస్తున్నది. ఇటీవల శాసనమండలి ఎన్నికలలో తీన్మార్ మల్లన్న విజయం కూడా ఆ పార్టీకి ఒకింత ఉత్సాహం ఇచ్చింది. అదే సమయంలో 'ఇండియా' వేదికతోనూ అంతర్గత ఐక్యత పెంచుకుని పాలనా సంబంధమైన సవాళ్లను అధిగమించవలసి వుంటుంది. ఒక విధంగా చూస్తే శాసనసభ ఎన్నికలతో ఎ.పి రాజకీయాలు ప్రస్తుతానికి ఒక కొలిక్కి వచ్చాయనుకుంటే తెలంగాణలో మూడు శక్తుల మధ్య హోరాహోరీ రాజకీయ పోరాటం తథ్యం.

విశ్లేషణ

పొగడ దొరువు

మత్స్యకార మహిళలకేది భరోసా?

రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 14వ తేదీ నుండి సముద్రంలో చేపల వేటపై నిషేధం తొలగిపోయింది. దీంతో తీర ప్రాంతానికి మళ్లీ కళ వచ్చింది. లక్షలాదిమంది మత్స్యకారులు చేపల వేటలో నిమగ్నమైనారు. 2022 నాటి మత్స్యశాఖ గణాంకాల ప్రకారం రాష్ట్రంలో సుమారుగా 8.75 లక్షల మత్స్యకారులు ఉన్నారు. వీరిలో 4.13 లక్షల మంది మహిళలు. అంటే, దాదాపుగా 47 శాతం! రాష్ట్ర జిఎస్‌డిపిలో మత్స్యకార రంగం వాటా 6.01 శాతం! దీనిలో మహిళల శ్రమ వాటా గణనీయంగా ఉంటుందన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. సముద్రం మీద వేటను మినహాయిస్తే, ఆ తరువాత అన్ని దశల్లోనూ మత్స్యకార మహిళల ఈ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే వీరి ప్రమేయం లేకుండా మత్స్య సంపద వినియోగదారుల వద్దకు చేరే అవకాశమే లేదు. అయితే, ప్రభుత్వం నుండి వీరికి ఎటువంటి మద్దతు లభించడం లేదు. చేపల వేట అనగానే పురుషులకే పరిమితమైన రంగంగా చూడటం అలవాటు కావడంతో ఇక్కడ మహిళలు పెద్ద ఎత్తున చేస్తున్న శ్రమకు ఎటువంటి గుర్తింపు లభించడం లేదు. 2011 లెక్కల ప్రకారం 12,747 మోటరైజ్డ్, 1771 మెకనైజ్డ్, 14,677 సాంప్రదాయ బోట్లు రాష్ట్రంలో ఉండేవి. గడిచిన పదేళ్ల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించిన విధానాల కారణంగా మత్స్యకారుల జీవన విధానంలో గణనీయమైన మార్పులు వచ్చాయి. సాంప్రదాయ, మోటరైజ్డ్ బోట్ల సంఖ్య భారీగా తగ్గింది. వాటి స్థానంలో మెకనైజ్డ్ బోట్లు పెరిగాయి. వెజెల్స్ అత్యంత ఆధునిక నౌకలు చేపల వేటకు అందుబాటులోకి వచ్చాయి. కార్పొరేట్లు రంగ ప్రవేశం చేస్తున్నారు. తరతరాలుగా జీవనోపాధిగా ఉన్న చేపల వేట మత్స్య పరిశ్రమగా మారింది. స్వేచ్ఛా జీవులను వేతన జీవులుగా మార్చేసింది. ఈ మార్పుల ప్రభావం మత్స్యకార కుటుంబాల్లోని మహిళలపైనా పడుతోంది. గతంలో ఇష్టమున్న వారే పని చేసేవారు. ఇప్పుడు ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా పని చేయాల్సి వస్తోంది. గతంతో పోలిస్తే చాకిరి పెరిగింది. దానికి తగ్గ ప్రతిఫలం సంగతి అలా ఉంచితే, పని ప్రదేశాల్లో రక్షణ, మౌలిక వసతులు దాదాపు శూన్యం. ప్రభుత్వ పథకాలు వీరి దాకా రావు!



మత్స్యకార మహిళల్లో అక్షరాస్యతను పెంచాలి. ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచడానికి అసవరమైన చర్యలు తీసుకోవాలి. వైద్య సదుపాయాలను అభివృద్ధి చేయడంతో పాటు, పౌష్టికాహారాన్ని అందచేయాలి. చేపల వ్యాపారంలో మధ్యవర్తులను నిర్మూలించాలి. మత్స్యకార మహిళలకు నేరుగా మార్కెట్లలోకి ప్రవేశం కల్పించాలి. మహిళల నేతృత్వంలో సహకార సంఘాలను ఏర్పాటు చేయాలి. ఆ సంఘాలు నిలదొక్కుకునేందుకు అవసరమైన ఆర్థిక సహకారాలను అందించాలి. మత్స్య రంగంలో పెరుగుతున్న సాంకేతికతపై ప్రత్యేకంగా శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి. కోల్డ్ స్టోరేజిలు, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటులో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రభుత్వ పథకాలు పొందడానికి వీలుగా అవసరమైన గుర్తింపు కార్డులు ఇవ్వాలి. పథకాలపై అవగాహనను పెంపొందించాలి.

డెబ్బయ్యవ దశకంలో ఇలా....!

'రోల్ ఆఫ్ ఉమెన్ ఇన్ స్మాల్ స్కేల్ ఫిషరీస్ ఆఫ్ ది బే ఆఫ్ బెంగాల్' పేరిట 1980 సంవత్సరంలో స్వీడిష్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ అథారిటీ, ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ఆఫ్ ది యునైటెడ్ నేషన్స్ సంస్థలు ఒక పుస్తకాన్ని ప్రచురించాయి. ఈ పుస్తకంలో 1970వ దశకంలో రాష్ట్రంలోని మత్స్యకార మహిళల స్థితి గతుల గురించి క్షేత్ర స్థాయిలో పరిశీలించి కొన్ని అంశాలు పేర్కొన్నారు. 'మత్స్యకార మహిళలు నిరక్షరాస్యులు (ఇప్పటికీ అధిక శాతం మందిది అదే స్థితి). సముద్రంపై వేటకు వెళ్లకపోయినప్పటికీ, అనంతర కార్యక్రమాల్లో వీరిది కీలక పాత్ర. చేపలను ఎండబెట్టడం, క్యూరింగ్ చేయడం, మార్కెటింగ్, వలలు తయారు చేయడం వంటి రంగాల్లో మత్స్యకార మహిళలు నిమగ్నమయ్యారు. ఇప్పుడప్పుడే ఏర్పాటవుతున్న రొయ్యల పెంపకంలో భాగస్వాములవుతున్నారు. శ్రీకాకుళం జిల్లాలో మత్స్యకార మహిళలు సహకార సంఘాలను ఏర్పాటు చేసుకున్నారు. వీటికి శ్రీకాకుళంలోని కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఆర్థిక సహాయం చేస్తోంది. పని ప్రదేశాల్లో మహిళలకు అవసరమైన మౌలిక వసతులను కూడా ఈ సంఘాలే చూస్తున్నాయి. విశాఖపట్నంలోనూ ఈ తరహా సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నారు' అని పేర్కొన్నారు. 1978లో మత్స్యశాఖ ముగ్గురు మహిళా ఇన్‌స్పెక్టర్లను నియమించిందని, వీరు తీర ప్రాంతానికి సంబంధించి ఎనిమిది జిల్లాల్లో పర్యటించి మత్స్యకార మహిళల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తారని, సాంఘిక సంక్షేమశాఖ నుండి ఒక అధికారి కూడా ఇదే పని చేసేవారని పుస్తకంలో పేర్కొన్నారు.

ఇప్పుడిలా....

సహకార సంఘాలను 1970వ దశకంలోనే ఏర్పాటు చేసుకున్న శ్రీకాకుళం జిల్లాలోని మత్స్యకార మహిళలు ఇప్పుడు పని ప్రదేశాల్లో కనీస వసతులు లేక ఇబ్బంది పడుతున్నారు. రెండు నెలల క్రితం ఈ ప్రాంతంలో పర్యటించిన జాతీయ మీడియా ప్రతినిధులతో వారు మాట్లాడుతూ ఎన్ని సార్లు విజ్ఞప్తులు చేసినా తమకు ప్రత్యేకంగా మరుగు దొడ్లను ఏర్పాటు చేయడం లేదని చెప్పారు. తాము మగవారితో సమానంగా పని చేస్తున్నామని అయినా, అన్ని చోట్లా వివక్ష చూపుతున్నారని అన్నారు. ఒక్క శ్రీకాకుళం జిల్లాలోనే కాదు. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే స్థితి. మత్స్యకార మహిళల్లో అధిక శాతం ఇప్పటికీ నిరక్షరాస్యులుగానే ఉన్నారు. పౌష్టికాహార లోపం కారణంగా అనేక అరోగ్య సమస్యలను ఎదుర్కుంటున్నారు. పురుషులు తరుచుగా సముద్రంపై వేటకు పోతుండటంతో పిల్లల పెంపకం, కుటుంబ నిర్వహణ భారం వీరిదే! అయినప్పటికీ మత్స్య పరిశ్రమ పురోగతిలో వీరిది అత్యంత ముఖ్యమైన పాత్ర. వేలం నిర్వహించడం, చేపలను ప్రాసెస్ చేయడం, రిటైల్ వ్యాపారం, ఎండు చేపల తయారీ-విక్రయం, వలల్లో మిగిలిన వ్యర్థాలను సేకరించి కోళ్ల పరిశ్రమకు ఆహారాన్ని తయారు చేయడం వంటి పనుల్లో వీరు పెద్ద సంఖ్యలో నిమగ్నమైనారు. మార్కెట్లలోకి వీరికి నేరుగా ప్రవేశం దొరకకపోవడంతో అనివార్యంగా మధ్యవర్తుల మీద ఆధారపడక తప్పడం లేదు.

ఎంత శ్రమ చేసినా, ఆదాయం చాలకపోవడంతో ఆర్థిక అవసరాల కోసం పెద్ద ఎత్తున అప్పులు చేస్తున్నారు. పలువురు 'కాల్ మనీ' బారిన పడుతున్నారు. 2015 లోనే మత్స్యకార పల్లెల్లో ఈ తరహా సంఘటనలు 60 శాతం పెరిగినట్లు అధికారులు గుర్తించారు. అయితే, ప్రత్యామ్నాయ చర్యలు మాత్రం శూన్యం! బోట్ల నుండి సమీప మార్కెట్ ప్రాంతాలకు చేపలను తల మీద పెట్టుకొని మోసుకుంటూ తీసుకుపోతారు. ఇది వారి శరీరంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. పెద్ద సంఖ్యలో మత్స్యకార మహిళలు చిన్న వయసులోనే వెన్ను నొప్పి బారిన పడుతున్నారు. జ్వరం, కలరా, అతిసార వంటివి వీరికి అతి సాధారణ విషయాలు. సముద్రం మీద వెళ్లిన మగవారు గల్లంతు కావడం సహజమే! వీరిలో కొందరు క్షేమంగా ఇళ్లకు తిరిగివస్తారు. మరికొందరు సంవత్సరాలు గడిచినా తిరిగి రారు. వారి మృత దేహాలు కూడా దొరకవు. అటువంటి వారి జీవిత భాగస్వాములను మత్స్యకార సమాజం వితంతువులుగా పరిగణిస్తుంది. ప్రభుత్వం నుండి మాత్రం వారికి ఎటువంటి సాయం లభించదు. కారణం, ఎవిడెన్స్ చట్టంలోని సెక్షన్ 108 ప్రకారం కనీసం ఏడు సంవత్సరాల సమయం కావాలి! దీంతో వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుంది. ఇక నిరక్షరాస్యత కారణంగా ప్రభుత్వ పథకాల గురించిన సమాచారం వారికి తెలిసింది నామమాత్రమే. ఇటీవల విశాఖపట్నం, తూర్పు గోదావరిలో నిర్వహించిన ఒక సర్వేలో పి.ఎం మత్స్య సంపద యోజన వంటి కేంద్ర పథకాలు 25 శాతం మందికి కూడా తెలియవని, తెలిసిన వారిలో సగం మంది కూడా వాటిని వినియోగించుకోలేక పోయారని తేలింది. వైఎస్ఆర్ మత్స్యకార నేస్తం, వైఎస్ఆర్ మత్స్యకార భరోసా వంటి పథకాల గురించి 95 శాతం మందికి పైగా తెలిసినప్ప టికీ వినియోగించుకున్నది మాత్రం 55 శాతం లోపే!

ఏం చేయాలి....?

మత్స్యకార మహిళల్లో అక్షరాస్యతను పెంచాలి. ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి అసవరమైన చర్యలు తీసుకోవాలి. వైద్య సదుపాయాలను అభివృద్ధి చేయడంతో పాటు, పౌష్టికాహారాన్ని అందచేయాలి. చేపల వ్యాపారంలో మధ్యవర్తులను నిర్మూలించాలి. మత్స్యకార మహిళలకు నేరుగా మార్కెట్లలోకి ప్రవేశం కల్పించాలి. మహిళల నేతృత్వంలో సహకార సంఘాలను ఏర్పాటు చేయాలి. ఆ సంఘాలు నిలదొక్కుకునేందుకు అవసరమైన ఆర్థిక సహకారాలను అందించాలి. మత్స్య రంగంలో పెరుగుతున్న సాంకేతికతపై ప్రత్యేకంగా శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి. కోల్డ్ స్టోరేజిలు, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటులో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రభుత్వ పథకాలు పొందడానికి వీలుగా అవసరమైన గుర్తింపు కార్డులు ఇవ్వాలి. పథకాలపై అవగాహనను పెంపొందించాలి. పని ప్రదేశాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయడంతో పాటు, లైంగిక వేధింపుల నిరోధానికి కఠిన చర్యలు తీసుకోవాలి. మత్స్యకార మహిళలను దృష్టిలో ఉంచుకుని వారి బాగోగులను పర్యవేక్షించేందుకు అవసరమైన అధికార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి.

● శ్రీశైలం జలాశయానికి ఎగువ ప్రాంతాలైన స్వల్పంగా నీటి ప్రవాహం వస్తోంది. కర్ణాటక, మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాల వలన తెలంగాణ పరిధిలోని జూరాలకు నీటి ప్రవాహం వస్తోంది. శనివారం ఉదయం 6 గంటలకు తుంగభద్ర నుండి జలాశయానికి 15,131 క్యూసెక్కులు, మూడు గంటలకు 8,622 క్యూసెక్కుల స్వల్పంగా నీటి ప్రవాహం జలాశయానికి వచ్చి చేరుతున్నాయి. అదే సమయానికి జలాశయం నీటిమట్టం 810.90 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు. ప్రస్తుత నీటి నిలువ సామర్థ్యం 34.8332 టిఎంసిలుగా ఉంది.

అంబేద్కర్ విగ్రహానికి అవమానం కేసులో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి - రామచంద్రపురం (అంబేద్కర్ కోనసీమ జిల్లా)

అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపరిచిన ఇద్దరు వ్యక్తులను ఈ నెల 14న పోలీసులు అరెస్ట్ చేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సంచలనం సృష్టించిన యర్ర పోతవరం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి, అసభ్యమైన రాతలతో పోస్టర్ అంటించిన కేసును రామచంద్రాపురం డిఎస్‌పి బి.రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు ఛేదించారు. శనివారం డిఎస్‌పి తెలిపిన వివరాల ప్రకారం.. పంపన వారిపాలెం గ్రామానికి చెందిన పిల్లి రాంబాబు, ఎర్ర పోతవరం లాకుల వద్ద గల కోరుకొండ స్వామి నాయుడు పథకం ప్రకారం ఈనెల 8న రాత్రి సమయంలో చెప్పులదండను, అసభ్యకరంగా రాసిన పోస్టర్‌ను అంబేద్కర్ విగ్రహం ఎడమ చేతికి తగిలించారు. ఇది గమనించిన గ్రామస్తులు పరిసర ప్రాంతాల ఎస్‌సిలు, బిసిలు ఆందోళనకు దిగారు. దీనితో ఆందోళనకారులతో మాట్లాడిన రామచంద్రపురం డిఎస్‌పి బి.రామకృష్ణ , సిఐ పి.దొరరాజులు నేరస్తులను వీలైనంత త్వరగా అరెస్టు చేసి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. దీనిపై స్థానిక మంత్రి సుభాష్ నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని సూచించారు. గ్రామస్తుడు విప్పర్తి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఈ కేసును వేగంగా దర్యాప్తు చేసిన పోలీసులు డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం, సెల్‌ఫోన్ల ఆధారంగా నిందితులను గుర్తించారు. వర్గ వైషమ్యాలు సృష్టించేందుకు తామిద్దరం చెత్తకుప్ప నుంచి చెప్పులు దండలు సేకరించి ఈ సంఘటనకు పాల్పడినట్లు విచారణలో నిందితులు అంగీకరించారని పోలీసులు తెలిపారు.

నిందితులు ఇద్దరినీ అరెస్టు చేసి వారు ఉపయోగించిన వస్తువులను, సెల్‌ఫోన్లను, రెండు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను శనివారం కోర్టులో హాజరుపరిచినట్లు డిఎస్‌పి వివరించారు.

ఈ కేసును ఛేధించేందుకు కె.గంగవరం ఎస్‌ఐ జానీ బాష, ద్రాక్షారమ ఎస్‌ఐ సురేంద్ర, పోలీస్ సిబ్బంది సహకరించారని డిఎస్‌పి తెలిపారు. కేసును వేగంగా దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్‌పి అభినందించారని ఈ సందర్భంగా డిఎస్‌పి తెలిపారు.

డిప్యూటీ స్పీకర్ పదవి ఇస్తే సరే!

- లేకుంటే స్పీకర్ స్థానానికి పోటీ
- ప్రతిపక్షాల యోచన

న్యూఢిల్లీ : 18వ లోక్‌సభ తొలి సమావేశాలు ఈనెల 24 నుంచి ప్రారంభం కానున్నాయి. 26న లోక్‌సభ కొత్త స్పీకర్‌ను ఎన్నుకోనున్నారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్షాలు కూడా తమకు డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వకపోతే, స్పీకర్ పదవికి తమ అభ్యర్థిని నిలబెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరో వారం రోజుల్లో పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. అంతకుముందే దీనిపై తుది నిర్ణయం తీసుకోవాలని ప్రతిపక్షాలు నిర్ణయించినట్లు సంకేతాలు వస్తున్నాయి.

గత ఐదేళ్లుగా ఖాళీగా డిప్యూటీ స్పీకర్ పదవి

17వ లోక్‌సభలో ఐదేళ్లపాటు డిప్యూటీ స్పీకర్ పదవి ఖాళీగా ఉంది. సాధారణంగా డిప్యూటీ స్పీకర్ పదవిని ప్రతిపక్షాలకు ఇస్తారు. బిజెపికి మెజార్టీ ఉండటంతో, అంతా తానే అన్నట్టుగా వ్యవహరించిన మోడీ చివరి వరకూ ఆ సీటును ఖాళీగానే ఉంచారు.

బిజెపి అభ్యర్థికి జెడియు, టిడిపి మద్దతు

టిడిపి, జెడియు... బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ కూటమిలో భాగమని, లోక్‌సభ స్పీకర్ పదవికి బిజెపి ప్రతిపాదించిన అభ్యర్థికే మద్దతిస్తామని జనతాదళ్ (యునైటెడ్) నాయకుడు కెసి త్యాగి ముందుగానే చెప్పారు.

కొత్త లోక్‌సభ స్పీకర్ టిడిపి లేదా జెడియు నుంచి కావచ్చనే చర్చ కూడా నడుస్తోంది. ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలైన టిడిపి, జెడియుల నుంచి లోక్‌సభ స్పీకర్‌ను నియమించాలని ఆప్ సూచించింది. ఇది తమ ప్రయోజనాలతోపాటు రాజ్యాంగం, ప్రజాస్వామ్యానికి కూడా మేలు చేస్తుందని పేర్కొంది.

24న సెషన్ ప్రారంభం

18వ లోక్‌సభ తొలి సెషన్ ఈ నెల 24న ప్రారంభమై జులై 3న ముగుస్తుందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు తెలిపారు. తొమ్మిది రోజుల ప్రత్యేక సెషన్‌లో మొదటి మూడు రోజుల్లో కొత్తగా ఎన్నికైన పార్లమెంటు సభ్యులు (ఎంపీలు) ప్రమాణ స్వీకారం చేస్తారు. అనంతరం లోక్‌సభ స్పీకర్‌ను ఎన్నుకుంటారు.

మోడీ ప్రభుత్వం ఐదేళ్ల రూట్‌మ్యాప్‌ను ఖరారు చేసింది. రాష్ట్రపతి ప్రసంగం అనంతరం ప్రధాని మోడీ దీన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు.

మరోపక్క రాజ్యసభ 264వ సమావేశాలు జూన్ 27 నుంచి జూలై 3, 2024 వరకు జరగనున్నాయి. 2014 తర్వాత బిజెపి తక్కువ బలంతో అధికారంలోకి రావడం ఇదే తొలిసారి. జూన్ 27న ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు.

234 మందికి పైగా సభ్యులతో చాలా కాలంగా తర్వాత ప్రతిపక్షం బలమైన స్థానాన్ని సంపాదించుకున్నది. లోక్‌సభలో 99 మంది ఎంపీలను కలిగి ఉన్న కాంగ్రెస్, స్టాక్ మార్కెట్ స్కామ్, నీట్ పరీక్షలో అవకతవకల ఆరోపణలపై ఇప్పటికే ప్రభుత్వంపై దాడి చేస్తున్నది. దీనివల్ల వచ్చే పార్లమెంట్ సమావేశాలు మరింత ఆసక్తికరంగా మారే అవకాశం ఉన్నదని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు మిట్టపల్లి ట్రస్ట్, నరసరావుపేట తరుపున మేనేజింగ్ ట్రస్టి మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు గారి యొక్క సంజాయిషి పొంది యావన్మందికి తెలియజేయడ మేమనగా:-

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి ప్రప్రథమంగా నా క్లయింటు ట్రస్ట్ పేరిట మిట్టపల్లి భీమేశ్వర వెంకట సత్యనారాయణ నుండి కొనుగోలు చేసియుండి నా క్లయింటు ట్రస్ట్ పేరిటికి దస్తావేజు నెం.3839/2007రుగా రిజిష్టరు చేసుకొనియుండి, అటుపిమ్మట నాక్లయింటు సదర దిగువ షేడ్యులు దాఖల ఆస్తి అవిచ్చన్న స్వాధీన అనుభవాలలో అనుభవించుచూ యుంటిరి అయితే సదరు ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు దస్తావేజు నెం.3688/2007, 3775/2007 నరసరావుపేట పట్టణంలోని కోటప్పకొండ రోడ్డులోని నరశింహస్వామి పెట్రోల్ బంక్ దగ్గర జిరాక్స్ తీయించుట కొరకు బయటకి వచ్చినప్పుడు పోయినవి. కావున యావన్మందికి తెలియజేయడ మేమనగా సదరు ఒరిజినల్ దస్తావేజు నెం.3688/2007, 3775/2007 యెవరికైన దొరికిన యెడల దిగువ తెలిపిన చిరునామాలో సంప్రదించగలరు.

ఆస్తి షెడ్యూలు

గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్.డి. యిలాకా నడింపాలెం శివారు, తుమ్మలపాలెం గ్రామ పంచాయితి యేరియాలో చేరిన నడింపాలెం గ్రామ డి.నెం.323/ఎ, డి.నెం.323/బి వెరశి రెండు నెంబర్లు ఏకఖండముగా వున్న య.12.80 శెంట్లు మింజుమలె య.11.48 శెంట్లులోని య.3.78 శెంట్లు భూమికి హద్దులు:- తూర్పు: సర్కారు డొంక హద్దు. దక్షిణం: మీ తాలుకూ భుమి హద్దు. పడమర: జిల్లా విద్యా శిక్షణ సంస్థ వారి భూమి హద్దు. ఉత్తరం: యల్లటూరి వెంకట సుబ్బయ్య వగైరాల భూమి హద్దు.

జి.శాయికృష్ణ శ్రీనివాస్, టి.విజయ్ మోహన్
Date : 15-06-2024 అడ్వకేట్స్, డోర్ నెం.5-50-88, 5/13, బ్రాడీపేట, గుంటూరు

Karur Vysya Bank — Smart way to bank — ది కరూర్ వైశ్యాబ్యాంకు లిమిటెడ్

11/304, రాజావారి సెంటర్, చెమ్మనగిరి పేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా-521001. ఫోన్: 08672-229922

బంగారు నగల వేలము ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారుడు బంగారు నగలపై మా శాఖలో అప్పు తీసుకొని సకాలంలో తమ బకాయిలు చెల్లించని కారణంగా బ్యాంక్ నిబంధనలు ప్రకారం **తేది.28.06.2024 అనగా శుక్రవారం సాయంత్రం 3.00 గం॥లకు** మా బ్రాంచ్ ఆవరణలో వేలం వేసి బాకీలు వసూలు చేసుకుందామని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

షరతులు నిబంధనలు: 1) వేలంలో పాల్గొనదలచినవారు **రూ.10,000/-లు** ధరావత్తు కట్టి వేలంలో పాల్గొనవలెను. 2) హెచ్చు పాటదారుడు మొత్తం సొమ్ము అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 3) నగలు బరువునకు, నాణ్యతకు బ్యాంకు వారి పూచీ ఏమాత్రం లేదు. 4) ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుకొనుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ, వేలం ఆపుటకు గానీ, రద్దు చేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 5) అడ్రస్ నిర్ధారించు ఆధార్ కార్డు కాపీని గాని, పాన్‌కార్డు కాపీని జతచేయవలెను. 6) ఈ ఖాతాదారులలో ఎవరైనను మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకముగా తెలియపరచినట్లుగా భావించవలెను. 7) అప్పు వసూలు నోటీసు అందనివారు మరియు నోటీసులు తిరస్కరించినవారు ఈ ప్రకటన తుది నోటీసుగా భావించి వేలం తేదీలోగా సొమ్ము చెల్లించవలెను. 8) జి.ఎస్.టి. వర్తించబడును., 9) ఆన్‌లైన్ బిడ్స్ కూడా స్వీకరించబడును.

ఖాతా నెం.	ఋణగ్రస్తుని పేరు మరియు చిరునామా	ఆభరణముల సంఖ్య	బంగారం బరువు గ్రా॥లో
146895200005106	**తోట శివన్నారాయణ,** డి.నెం.2-111, ఆంజనేయస్వామి గుడి దగ్గర, కంకటావ (గ్రా)-521149, గూడూరు (మం), కృష్ణా (జిల్లా)	08	149.00

తేది : 15.06.2024
ప్రదేశం : మచిలీపట్నం
సం/- అధీకృత అధికారి, ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

Karur Vysya Bank — Smart way to bank — ది కరూర్ వైశ్యాబ్యాంకు లిమిటెడ్

చింతలపూడి బ్రాంచ్, 169-2. జి.బి.సి. రోడ్, మెయిన్ రోడ్, చింతలపూడి గ్రామం, పొన్నూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంప్ర, ఫోన్: 08643-241057, 08643-241058

బంగారు నగల వేలము ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారుడు బంగారు నగలపై మా శాఖలో అప్పు తీసుకొని సకాలంలో తమ బకాయిలు చెల్లించని కారణంగా బ్యాంక్ నిబంధనలు ప్రకారం **తేది.26.06.2024 అనగా బుధవారం మధ్యాహ్నం 3.00 గం॥ల నుండి** మా బ్రాంచి ఆవరణలో వేలం వేసి బాకీలు వసూలు చేసుకుందామని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

షరతులు నిబంధనలు : 1) వేలంలో పాల్గొనదలచినవారు ఋణ మొత్తమునకు **రూ.10,000/-** ధరావత్తు కట్టి వేలంలో పాల్గొనవలెను. 2) హెచ్చు పాటదారుడు మొత్తం సొమ్ము అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 3) నగలు బరువునకు, నాణ్యతకు బ్యాంకు వారి పూచీ ఏమాత్రం లేదు. 4) ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుకొనుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ, వేలం ఆపుటకు గానీ, రద్దు చేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 5) అడ్రస్ నిర్ధారించు ఆధార్ కార్డు కాపీని గాని, పాన్‌కార్డు కాపీని జతచేయవలెను. 6) ఈ ఖాతాదారులలో ఎవరైనను మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకముగా తెలియపరచినట్లుగా భావించవలెను. 7) అప్పు వసూలు నోటీసు అందనివారు మరియు నోటీసులు తిరస్కరించినవారు ఈ ప్రకటన తుది నోటీసుగా భావించి వేలం తేదీలోగా సొమ్ము చెల్లించవలెను. 8) జి.ఎస్.టి. వర్తించబడును. 9) వేలం ద్వారా వచ్చు సొమ్ము బాకీ మొత్తానికి సరిపోనియెడల మరి ఎటువంటి నోటీసు ఇవ్వకనే మీ పైన తీసుకొను చట్టపరమైన చర్యలన్నింటికీ మీ సొంత ఖర్చులపై తీసుకొనగలమని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రస్తుని పేరు , చిరునామా & ఖాతా నెం.లు	బకాయి మొత్తం	బంగారం స్థూల బరువు గ్రా॥లో
శరత్‌బాబు పొన్నూరు, చిరునామా : 4-9-20/ఎ, 4-3-3 నుండి 4-14-7-5, హాస్పిటల్ రోడ్, పొన్నూరు, గుంటూరు, ఆం.ప్ర.-522124. **ఖాతా నెం.4824951000002990, 4824951000004295,** ఓడి ఖాతా యొక్క బకాయి ఋణము తీరని కారణంగా బ్యాంకు వారికి గల లీన్ హక్కు ప్రకారం సదరు ఖాతాలలోని బంగారు ఆభరణములను వేలము వేయుటకు నిర్ణయించినారు.	రూ.2,37,553/-	64.0 గ్రా॥లు
	రూ.70,000/-	26.0 గ్రా॥లు

తేది : 15.06.2024, ప్రదేశం : చింతలపూడి — సం/- అధీకృత అధికారి, ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, చింతలపూడి

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వినుకొండ ఏసిబి (05882), పల్నాడు జిల్లా

ఇ-వేలం ద్వారా వాహనము (ట్రాక్టరు) అమ్మకం

ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నుండి వాహనములు కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యమును పొందియున్నారు. బ్యాంకుకు చెల్లించవలసిన వాయిదాలను సక్రమంగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనములను స్వాధీనం చేసుకొని **"యధాతథ స్థితి"** లో వాహనముల లోన్ తాలూకు అసలు బకాయి సొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై ఆన్‌లైన్ వేలమును ఆహ్వానించడమైనది.

వ.నెం	ఋణగ్రహీత పేరు & అకౌంట్ నెం.	వాహనము నెం. & మోడల్	రిజర్వు ధర & ధరావత్తు
1	శ్రీ మంచాల ఏడుకొండలు అకౌంట్ నెం.38956649730	AP39 DH 7292 (Model:2019) MAHINDRA TRACTOR - 585D1	రూ.3,06,000/- రూ.30,600/-

ఇ-వేలం తేది మరియు సమయం : 25-06-2024, సమయం మ॥ 12.00 గం.లకు
బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది & సమయం : 24-06-2024, సా॥ 04.00 గం.ల వరకు
(5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో)

బిడ్ పెంపుదల : బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను **రూ.1,000/-**లతో గుణింపు ఆన్‌లైన్‌లో హెచ్చించవలెను.

నియమ నిబంధనలు : 1) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. 2) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధర **2 రోజులలోపు** చెల్లించవలెను. చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. 3) వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. **4) 23-06-2024 తేది న ఉ.10 గం.ల నుండి 12 గం.ల వరకు** వాహనము తనిఖీ చేసుకోగలరు. వాహన తనిఖీ కొరకు సంప్రదించవలసిన నెంబర్లు. **బ్రాంచ్ మేనేజర్ : 9701984700 మరియు రికవరీ ఏజెంట్ : 96030 61724 / 93475 44565.** 5) ఇతర వివరములకు **అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, వినుకొండ ఏసిబి, పల్నాడు జిల్లా** నందు మరియు ఇ-వేలం కొరకు **మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ ధరణికృష్ణ మొబైల్ నెం.99481 82222** నందు సంప్రదించవచ్చును. **10% ధరావత్తును** చెల్లించు **ఖాతా నెం. 37608344734, (IFSC : SBIN0005882),** అకౌంట్ పేరు : **Parking A/c wigh INB.**

తేది : 15.06.2024, ప్రదేశం : వినుకొండ — సం/- అధీకృత అధికారి, వినుకొండ ఏసిబి

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT: VISAKHAPATNAM

Gr.& 1st Floor, Door No.31-31-21, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dagarden, Visakhapatnam-530020.

O.A No.340/2020

Between:
Bank of Baroda, Patnam Bazar Branch, Guntur (Consequent to amalgamation of Dena Bank wiht Bank of Baroda ...Applicant Bank
And
M/s Jaya Lakshmi Cotton Syndicate and another Rep.by it's Proprietor Sri Mannava Venkata Narasimha Rao ...Defendants

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To,
D-2 : Mr. Mannava Venkata Narasimha Rao, S/o Bharataiah, D.No.3-72, Zoonam Tsunduru Village, Chowdavaram, Guntur Dist. A.P.

1. Whereas the applicant has instituted an application under Section 19 of the Recovery of debts due to banks and Financial Institutions Act., 1993 against you (Defendants -2) for for recovery of a sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at **10:30 a.m.** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **04-07-2024** to answer the claim.
2. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intended to file any documents you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader/ Advocated duly instructed.
5. Take notice that, in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determined in your absence.

Given under my hand and the seal of this Tribunal on this day of 12-June-2024 At Visakhapatnam.

Signature of the Officer Authorized
Debts Recovery Tribunal Visakhapatnam.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వడోదర

(భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థ)
బ్లాక్ నెం.9, కెరాఫ్ గవర్నమెంట్ ఇంజినీరింగ్ కాలేజ్ క్యాంపస్, సెక్టార్ 28, గాంధీనగర్, గుజరాత్-382028 | URL: www.iiitvadodara.ac.in

ఎంటెక్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి ప్రకటన

కింది స్పెషలైజేషన్ ఏరియాలలో ఎం.టెక్ (సిఎస్ఇ) ప్రోగ్రామ్ (వి.సం2024-25)లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయి:

1) ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,
2) డేటా సైన్స్.

అభ్యర్థులు ఇన్స్టిట్యూట్ ఎంపిక ప్రక్రియ ద్వారా ఎంపిక చేయబడతారు.
మరిన్ని వివరాల కోసం http://pgadmissions.iiitvadodara.ac.in ని సందర్శించండి

పూర్తి-సమయం మరియు పార్ట్-టైమ్ పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లో అడ్మిషన్ కోసం నోటీసు
కింది స్పెషలైజేషన్ ప్రాంతాలలో పి.హెచ్‌డి ప్రోగ్రామ్ (ఆటం 2024-25)లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయి:

- ఇంజనీరింగ్ (సిఎస్ఇ& ఇసిఇ): క్రిప్టోగ్రఫీ, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ, ఎల్‌ఓటి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, ఇమేజ్ ప్రాసెసింగ్, కంప్యూటేషనల్ మ్యూజిక్, విఎల్ఎస్ఐ డిజైన్ మరియు ఎంబెడెడ్ సిస్టమ్, వైర్‌లెస్ కమ్యూనికేషన్, వైర్‌లెస్ సెన్సార్ నెట్‌వర్క్‌లు, కమ్యూనికేషన్ కోసం సిగ్నల్ ప్రాసెసింగ్, 5 కమ్యూనికేషన్, మరియు సిఎస్ఇ& ఇసిసి లో సంబంధిత ఏరియాలు.
- హ్యూమానిటిస్ మరియు సైన్సెస్: క్వాంటం సిస్టమ్స్, క్రిప్టోగ్రఫీ, ఆల్జీబ్రా, అప్లైడ్ లింగ్విస్టిక్స్ అండ్ లిటరేచర్, సైన్స్ టెక్నాలజీ అండ్ సొసైటీ స్టడీస్. చివరి తేదీ, అర్హత, ఎంపిక విధానం, ఫీజు %ఽ% అసిస్టెంట్‌షిప్ మరియు

మరిన్ని వివరాలకు, మమ్మల్ని సందర్శించండి :http://pgadmissions.iiitvadodara.ac.in

CBC 21346/12/0001/2425

Bank of India — Relationship beyond banking — బ్యాంక్ ఆఫ్ ఇండియా

నాజర్‌పేట బ్రాంచి, తెనాలి, గుంటూరు జిల్లా-522201.

[రూల్-8(1) చూడండి]

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 క్రింద సంక్రమించిన అధికారములు వినియోగించుకుంటూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా** అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు సదరు నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజులలోగా **బకాయిమొత్తము రూ.25,79,422.03 + (అక్షరాల ఇరవై ఐదు లక్షల డెబ్బై తొమ్మిది వేల నాలుగు వందల ఇరవై రెండు రూపాయలు మరియు మూడు పైసలు మాత్రమే) + 28.02.2024 తేదీనుండి ఛార్జ్‌చేయని వడ్డీ** తిరిగి చెల్లించవలసిందిగా **ఋణగ్రహీతలు: మెస్సర్స్ వెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్, యజమాని: శ్రీ తోట ద్వారకా శ్రీనివాసరావు, తండ్రి: అంకమయ్య, శ్రీ తోట ద్వారకా శ్రీనివాసరావు, తండ్రి: అంకమయ్య మరియు శ్రీమతి తోట శివపార్వతీ** వారిని కోరుతూ **ది.12.03.2024 తేదీ గల డిమాండ్ నోటీసు** జారీచేశారు.

ఋణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములు వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని క్రింది సంతకందారు **12 జూన్ 2024న స్వాధీనం చేసుకున్నారని** ఋణగ్రహీతకు / హామీదారుకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఆస్తితో ఎటువంటి వ్యవహారములు జరుపరాదని, ఆస్తితో జరిపే ఏ వ్యవహారములైనా **రూ.25,79,422.03 + (అక్షరాల ఇరవై ఐదు లక్షల డెబ్బై తొమ్మిది వేల నాలుగు వందల ఇరవై రెండు రూపాయలు మరియు మూడు పైసలు మాత్రమే) + 28.02.2024 తేదీనుండి ఛార్జ్‌చేయని వడ్డీ** కోసం **బ్యాంక్ ఆఫ్ ఇండియా** హక్కుకు లోబడి ఆ విధంగా చేయవచ్చునని ముఖ్యంగా ఋణగ్రహీతను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది. సదరు చట్టం యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) నియమావళి ననుసరించి సెక్యూర్డ్ ఆస్తులను విడిపించు కొనుటకు తగిన సమయం లభిస్తుందని ఋణగ్రహీతకు విన్నవించటమైనది.

స్థిరాస్తి యొక్క వివరములు

గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, తెనాలి మునిసిపాలిటీ, తెనాలి టౌన్, తెనాలి, గంగానమ్మపేట, పిల్లమర్రివారి స్ట్రీట్, నాంచారమ్మ టెంపుల్ దగ్గర, 1వ బ్లాక్, వార్డు నెం.9, టి.యస్.30/7, టౌన్ డోర్ నెం. 7-3-47 నందు 63.50 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందులోని ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్ భవనము, షెడ్స్ మరియు స్ట్రక్చర్స్‌నకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** గాట్ల కోటిరెడ్డి యొక్క స్థలము – 33'.6"; **దక్షిణం:** తమిరిస అప్పలాచార్యులు యొక్క ఆస్తి – 17'.0"; **పడమర:** నామాల సాంబశివరావు యొక్క ఆస్తి – 33'.9"; **ఉత్తరం:** $2^1/_2$ అ॥ వెడల్పుగల జాయింట్ బజారు– 17'.0". **ఈ హద్దుల మధ్యలోని 63.50 చ॥గ॥ లేదా 53.09 చ॥మీ॥** స్థలము మరియు అందులో **డోర్ నెం.7-3-47 కలిగిన ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్ భవనము.**

తేది: 12-06-2024, ప్రదేశం: నాజర్‌పేట — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

RACPC మంగళగిరి బ్రాంచ్
1వ అంతస్థు, సిఎ-5, సిఎఫ్‌సి ఏరియా, హోండా షోరూమ్ వెనుక, ఆటో నగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503.

స్వాధీనత ప్రకటన

APPENDIX IV రూల్ 8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002, (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలంగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుకోవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **భారతీయ స్టేట్ బ్యాంక్, RACPC బ్రాంచ్, మంగళగిరి , గుంటూరు జిల్లా** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నోటిసులో పేర్కొన్న బకాయి **తేది.10.04.2024** నాటికి **1.HTL Loan A/c No. 35272200975కు రూ.7,17,873/- (అక్షరాల ఏడు లక్షల పదిహేడు వేల ఎనిమిది వందల డెబ్బై మూడు రూపాయలు మాత్రమే). 2.Top Up A/c No.36258644377కు రూ.5,55,990/- (అక్షరాల ఐదు లక్షల యాభై ఐదు వేల తొమ్మిది వందల తొంభై రూపాయలు మాత్రమే). 3.Suraksha A/c No.35641594802కు రూ.25,439/- (అక్షరాల ఇరవై ఐదు వేల నాలుగు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే)** కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీతో సహ తిరిగి చెల్లించాల్సిందిగా సంభవించు ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥నవి సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ఋణగ్రహీతలు: 1.శ్రీమతి శ్రీరాములు శాంత కుమారి, భర్త: ఎస్.కోటేశ్వరరావు,** డి.నెం.3-244, దుగ్గిరాల గ్రామం, దుగ్గిరాల మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర-522330. **2.శ్రీ శ్రీరాములు కోటేశ్వరరావు, తండ్రి: ఎస్.మోషే,** డి.నెం.3-244, దుగ్గిరాల గ్రామం, దుగ్గిరాల మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర-522330. **3.శ్రీమతి శ్రీరాములు శాంత కుమారి, భర్త: ఎస్.కోటేశ్వరరావు,** డి.నెం.3-240, జాషువా నగర్, జివిఆర్ కోల్డ్ స్టోరేజీ దగ్గర, దుగ్గిరాల గ్రామం, దుగ్గిరాల మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర-522330. **4.శ్రీ శ్రీరాములు కోటేశ్వరరావు, తండ్రి: ఎస్.మోషే,** డి.నెం.3-240, జాషువా నగర్, జివిఆర్ కోల్డ్ స్టోరేజీ దగ్గర, దుగ్గిరాల గ్రామం, దుగ్గిరాల మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర-522330 వార్లను కోరుతూ **తేది.12.04.2024**న **డిమాండ్ నోటీసు** జారీచేసినారు.

సదరు డిమాండు నోటీసు జారీ చేసిన తరువాత ఋణగ్రహీత ఎటువంటి చెల్లింపులు చేసియుండలేదు. **తేది.14.06.2024** నాటికి **1.HTL కు రూ.7,33,660/- (అక్షరాల ఏడు లక్షల ముప్పై మూడు వేల ఆరు వందల అరవై రూపాయలు మాత్రమే). 2.Top Up కు రూ.5,64,690/- (అక్షరాల ఐదు లక్షల అరవై నాలుగు వేల ఆరు వందల తొంభై రూపాయలు మాత్రమే). 3.Suraksha కు రూ.25,915/- (అక్షరాల ఇరవై ఐదు వేల తొమ్మిది వందల పదిహేను రూపాయలు మాత్రమే)** తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మొ॥నవి ఋణగ్రహీత/హామీదారు బకాయి పడియున్నారు.

ఋణగ్రహీత సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. ఋణగ్రహీతకు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్‌లో 8&9 తో చదివే సదరు యాక్టులోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.14.06.2024 న లాంఛనాత్మకంగా స్వాధీనం** చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు / హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను **తేది.14.06.2024** నాటికి **1.HTL కు రూ.7,33,660/- (అక్షరాల ఏడు లక్షల ముప్పై మూడు వేల ఆరు వందల అరవై రూపాయలు మాత్రమే). 2.Top Up కు రూ.5,64,690/- (అక్షరాల ఐదు లక్షల అరవై నాలుగు వేల ఆరు వందల తొంభై రూపాయలు మాత్రమే). 3.Suraksha కు రూ.25,915/- (అక్షరాల ఇరవై ఐదు వేల తొమ్మిది వందల పదిహేను రూపాయలు మాత్రమే)** సంభవించు ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మరియు వడ్డీ మొ॥నవి **భారతీయ స్టేట్ బ్యాంక్, RACPC బ్రాంచ్, మంగళగిరి, గుంటూరు జిల్లా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీత & హామీదారుల సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలను గమనించగలరు.

స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, దుగ్గిరాల సబ్ జిల్లా, గ్రామ డి.నెం.401-1ఎ, సమీప డోర్ నెం.3-240, 3వ బ్లాక్, ఎ.1.31 సెంట్లలోని 93.5 చ॥గ॥ లేదా 80.94 చ॥మీ॥ల ఖాళీ ఇంటి స్థలం అందు ఆర్‌సిసి రెసిడెన్షియల్ ఇంటితో సహా డాక్యుమెంట్ నెం.1392/2015, తేది: 17.06.2015 ప్రకారం శ్రీరాములు శాంత కుమారి, భర్త: శ్రీరాములు కోటేశ్వరరావు గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** 6అ॥ వెడల్పు ఉమ్మడి దారి-19'.06", **దక్షిణం:** ఆర్ చినజయరావు గారి స్థలం-44'.06", **పడమర:** మార్కెట్ యార్డ్ స్థలం-19'.06", **ఉత్తరం:** రావుల వర ప్రసాద్ స్థలం-44'.06"

తేది : 14.06.2024
ప్రదేశం : మంగళగిరి
సం/- అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

పెదకూరపాడు బ్రాంచ్ (బ్రాంచ్ కోడ్ : 01454), పల్నాడు జిల్లా

స్వాధీనత ప్రకటన APPENDIX IV

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(1) క్రింద) (స్థిరాస్తి కొరకు)

1) ABL అకౌంట్ నం: 38325312477

ఇందుమూలంగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుకోవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **భారతీయ స్టేట్ బ్యాంక్, పెదకూరపాడు బ్రాంచ్, పల్నాడు జిల్లా** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నోటీసులో పేర్కొన్న బకాయి **1) తేది. 18.03.2024 నాటికి ABL కు రూ.10,04,833/- (అక్షరాల పది లక్షల నాలుగు వేల ఎనిమిది వందల ముప్పై మూడు రూపాయలు మాత్రమే)** మరియు పైన తెలిపిన సొమ్ము మీద కాంట్రాక్టువల్ రేటు ప్రకారం వడ్డీతో ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥నవి సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత : శ్రీ కృష్ణమనేని రమేష్, తండ్రి : పెద సుబ్బారావు,** డి.నెం.8-145/1, నాగేంద్ర స్వామి గుడి దగ్గర, లగడపాడు రోడ్, పెదకూరపాడు గ్రామం, పెదకూరపాడు మండలం, పల్నాడు జిల్లా, ఆంప్ర-522402 వారిని కోరుతూ **తేది.20.03.2024 న డిమాండ్ నోటీసు** జారీచేసినారు.

ఋణగ్రహీత డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత **రూ.3,31,000/-** చెల్లించినారు. మరియు ఋణగ్రహీత/హామీదారు చెల్లించవలసిన ప్రస్తుత బకాయి **తేది.11.06.2024 నాటికి (1) ABL కు రూ.10,32,156/- (అక్షరాల పది లక్షల ముప్పై రెండు వేల నూట యాభై ఆరు రూపాయలు మాత్రమే)** + వడ్డీతో ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥నవి.

ఋణగ్రహీతలు/హామీదారు సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. ఋణగ్రహీతకు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్‌లో 8 & 9తో చదివే సదరు యాక్టులోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **ది.11.06.2024 న లాంఛనాత్మకంగా స్వాధీనం** చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు/హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను **తేది.11.06.2024 నాటికి (1) ABL కు రూ.10,32,156/- (అక్షరాల పది లక్షల ముప్పై రెండు వేల నూట యాభై ఆరు రూపాయలు మాత్రమే)** + వడ్డీతో ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥నవి. సహా **భారతీయ స్టేట్ బ్యాంక్, పెదకూరపాడు బ్రాంచ్, పల్నాడు జిల్లా**వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలను గమనించగలరు

స్థిరాస్తి వివరములు

ఆస్తి - 1 : పల్నాడు జిల్లా, పెదకూరపాడు ఎస్ఆర్‌ఓ, పెదకూరపాడు మండలం, పెదకూరపాడు గ్రామ పంచాయితీ పరిధిలో, లగడపాడు రోడ్, పెదకూరపాడు, ఆర్‌ఎస్ నెం.461/1, డోర్ నెం.8-145/బి వద్ద ఉన్న 484 చ॥గ॥లు యావత్తు ఆస్తి డాక్యుమెంట్ నెం.402/2010, తేది.29.03.2010 ప్రకారం యావత్తు ఆస్తి **శ్రీ కృష్ణమనేని రమేష్, తండ్రి : పెద సుబ్బారావు** గారికి చెందినది. **హద్దులు:- తూర్పు:** శ్రీ గుంజి రామారావు గారికి చెందిన ఆస్తి, **పడమర :** చెరుకూరి సుబ్బారావు గారి భూమి, **ఉత్తరం :** సొంత ఆస్తి, **దక్షిణం :** సర్కారు రోడ్.
పై హద్దుల మధ్య విస్తీర్ణం 484 చ॥గ॥లు ఇంటి స్థలం ఉన్నది.

ఆస్తి - 2 : పల్నాడు జిల్లా, పెదకూరపాడు ఎస్ఆర్‌ఓ, పెదకూరపాడు మండలం, పెదకూరపాడు గ్రామ పంచాయితీ పరిధిలో, లగడపాడు రోడ్, పెదకూరపాడు, ఆర్‌ఎస్ నెం.464, డోర్ నెం.8-145/బి వద్ద ఉన్న 0.31 సెంట్లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు:** నర్రా రామయ్య గారి భూమి, **మరలా తూర్పు :** గుంజి రామారావు గారి భూమి, **పడమర :** చెరుకూరి సుబ్బారావు గారి భూమి, **ఉత్తరం :** శ్రీ పమిదల లక్ష్మమ్మ గారికి చెందిన భూమి, **దక్షిణం :** గుంజి రామారావు గారి భూమి, **మరలా దక్షిణం :** కె. రమేష్ గారి భూమి.
పై హద్దుల మధ్య విస్తీర్ణం 1500.40 చ॥గ॥లు స్థలం ఉన్నది.

తేది: 11.06.2024
ప్రదేశం : పెదకూరపాడు
సం/-అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

Karur Vysya Bank — Smart way to bank — ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ | లక్ష్మీపురం బ్రాంచ్

డి.నెం.6-29-7, బ్రహ్మం గారి మఠం వీధి, లక్ష్మీపురం, గుంటూరు-522007

బంగారు నగల వేలము ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా ఈ దిగువ ఉదహరించిన వ్యక్తి మా బ్యాంకు నందు బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణమును తిరిగి చెల్లించలేదు. సదరు వ్యక్తులకు అనేక పర్యాయములు నోటీసులు పంపియున్నాము. సదరు నోటీసులు పంపినప్పటికీ ఖాతరు చేయనందున / నోటీసు వారికి చేరక వాపసు వచ్చినందున / నగలు విడిపించుకోలేక పోయినందున వారి బకాయిలను రాబట్టుకొనుటకు బ్యాంకు నిబంధనలను అనుసరించి **తేది.28-06-2024 శుక్రవారం మ॥ 03.00 గం॥లకు** బ్యాంకు ఆవరణములో బహిరంగముగా వేలము వేయుటకు నిర్ణయించడమైనది. **షరతులు : 1)** నోటీసులు చేరనివారు ఇదే ఆఖరు నోటీసుగా భావించవలెను. 2) ఈ ప్రకటన ఖర్చు ఇందులో ఉదహరించిన వారే భరించవలెను. 3) ఎటువంటి కారణము తెలుపకనే వేలము నిలుపుదల చేయుటకు గాని పూర్తి /పాక్షికంగా రద్దు చేయుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 4) వేలములో పాల్గొనువారు **రూ.15,000/-** ధరావత్తు చెల్లించవలెను. 5) వేలము పొందినవారు వెంటనే పూర్తి సొమ్ము చెల్లించి నగలు స్వాధీనం చేసుకోవలెను. లేని యెడల ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు. 6) బిడ్ మొత్తంపై పన్నును చెల్లించాలి. 7) ఆన్‌లైన్ బిడ్డింగ్ కలదు.

ఖాతా నెం.	ఋణగ్రహీత పేరు మరియు చిరునామా	తూకం గ్రా ॥ లో
1453953000014292 1453953000016897	శ్రీమతి పసుపులేటి కల్పన, భర్త: పి శివరామకృష్ణ, ఇంటి నెం.5-90-29, 7వ లేన్, చంద్రమౌళి నగర్, గుంటూరు, ఆం.ప్ర-522 007	96.70 51.40

తేది.15-06-2024 — సం/-బ్రాంచి మేనేజర్, లక్ష్మీపురం శాఖ

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

RACPC మంగళగిరి బ్రాంచ్
1వ అంతస్థు, సిఎ-5, సిఎఫ్‌సి ఏరియా, హోండా షోరూమ్ వెనుక, ఆటో నగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503.

స్వాధీనత ప్రకటన

APPENDIX IV రూల్ 8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002, (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలంగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుకోవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **భారతీయ స్టేట్ బ్యాంక్, RACPC బ్రాంచ్, మంగళగిరి , గుంటూరు జిల్లా** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నోటిసులో పేర్కొన్న బకాయి **తేది.10.04.2024** నాటికి **1.HTL Loan A/c No. 41019882566కు రూ.3,68,254/- (అక్షరాల మూడు లక్షల అరవై ఎనిమిది వేల రెండు వందల యాభై నాలుగు రూపాయలు మాత్రమే)** కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీతో సహ తిరిగి చెల్లించాల్సిందిగా సంభవించు ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥నవి సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత: శ్రీమతి బొంగులూరి రాజ్యలక్ష్మి, భర్త: బి.చిరంజీవి,** డి.నెం.11-170, లూథరన్ చర్చి దగ్గర, హరిజనవాడ, పాత మంగళగిరి, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503, ఆం.ప్ర., వారిని కోరుతూ **తేది.12.04.2024**న **డిమాండ్ నోటీసు** జారీచేసినారు.

సదరు డిమాండు నోటీసు జారీ చేసిన తరువాత ఋణగ్రహీత ఎటువంటి చెల్లింపులు చేసియుండలేదు. **తేది.14.06.2024** నాటికి **1.HTLకు రూ.3,76,872/- (అక్షరాల మూడు లక్షల డెబ్బై ఆరు వేల ఎనిమిది వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే)** తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మొ॥నవి ఋణగ్రహీత/హామీదారు బకాయి పడియున్నారు.

ఋణగ్రహీత సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. ఋణగ్రహీతకు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్‌లో 8&9 తో చదివే సదరు యాక్టులోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.14.06.2024 న లాంఛనాత్మకంగా స్వాధీనం** చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు / హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను **తేది.14.06.2024** నాటికి **1.HTLకు రూ.3,76,872/- (అక్షరాల మూడు లక్షల డెబ్బై ఆరు వేల ఎనిమిది వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే) సంభవించు ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మరియు వడ్డీ మొ॥నవి భారతీయ స్టేట్ బ్యాంక్, RACPC బ్రాంచ్, మంగళగిరి, గుంటూరు జిల్లా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీత & హామీదారుల సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలను గమనించగలరు.

స్థిరాస్తి వివరములు

షెడ్యూలు-ఎ: గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్ రిజిస్ట్రేషన్, మంగళగిరి పరిధిలోని తాడేపల్లి మున్సిపల్ కార్పోరేషన్, రాజీవ్ గృహకల్ప ఏరియా, మంగళగిరి సర్వే నెం.39/4 (పాత సర్వే నెం.39/3) మొత్తం విస్తీర్ణం ఎ.14.70 సెంట్ల భూమి.

షెడ్యూలు-బి: రాజీవ్ గృహకల్ప కాలనీ, మంగళగిరి పిఎంఎవై(యు)-వైఎస్సార్ జగనన్న నగర్, సర్వే నెం.39/4 (పాత సర్వే నెం.39/3) విస్తీర్ణం 362 చ॥అ॥ (కామన్ ఏరియాలతో కలుపుకుని) మొత్తం 319.61 చ॥గ॥లలోని అవిభాజ్యపు వాటా భూమి 19 చ॥గ॥లలో మూడవ అంతస్థులోని బ్లాక్ నెం.బి38, ఫ్లాట్ నెం.5నకు హద్దులు. **బ్లాక్ హద్దులు: తూర్పు:** ఓపెన్ స్పేస్, **దక్షిణం:** ఓపెన్ స్పేస్, **పడమర:** బ్లాక్ నెం.37, **ఉత్తరం:** 9.00 మీటర్ల వెడల్పు రోడ్డు. **మూడవ అంతస్థులోని ఫ్లాట్ నెం.టిఎఫ్-5 నకు హద్దులు: తూర్పు:** ఫ్లాట్ నెం.టిఎఫ్-4, **దక్షిణం:** ఓపెన్ స్పేస్, **పడమర:** బ్లాక్ నెం.37, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.టిఎఫ్-6.

తేది : 14.06.2024
ప్రదేశం : మంగళగిరి
సం/- అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

కొల్లిపర బ్రాంచ్ (బ్రాంచ్ కోడ్ : 14366), గుంటూరు జిల్లా

స్వాధీనత ప్రకటన APPENDIX IV

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(1) క్రింద) (స్థిరాస్తి కొరకు)

1) Asset Backed (Agri) Loan OD A/c No. 39171206189

ఇందుమూలంగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుకోవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **భారతీయ స్టేట్ బ్యాంక్, కొల్లిపర బ్రాంచ్, గుంటూరు జిల్లా** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నోటీసులో పేర్కొన్న బకాయి **1) తేది. 05.04.2024 నాటికి OD కు రూ.6,19,187/- (అక్షరాల ఆరు లక్షల పంతొమ్మిది వేల నూట ఎనభై ఏడు రూపాయలు మాత్రమే)** మరియు పైన తెలిపిన సొమ్ము మీద కాంట్రాక్టువల్ రేటు ప్రకారం వడ్డీతో ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥నవి సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత : శ్రీ ఆరుమళ్ళ సుధాకర్ రెడ్డి, తండ్రి : గురవా రెడ్డి,** డి.నెం.1-224, తుములూరు గ్రామం, కొల్లిపర మండలం, గుంటూరు జిల్లా-522304.వారిని కోరుతూ **తేది.05.04.2024 న డిమాండ్ నోటీసు** జారీచేసినారు.

ఋణగ్రహీత డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత **రూ.40,000/- (అక్షరాల నలభై వేలు రూపాయలు)** చెల్లించినారు. మరియు ఋణగ్రహీత/హామీదారు చెల్లించవలసిన ప్రస్తుత బకాయి **1) తేది. 11.06.2024 నాటికి OD కు రూ.5,29,650/- (అక్షరాల ఐదు లక్షల ఇరవై తొమ్మిది వేల ఆరు వందల యాభై రూపాయలు మాత్రమే)** + వడ్డీతో ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥నవి.

ఋణగ్రహీతలు/హామీదారు సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. ఋణగ్రహీతకు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్‌లో 8 & 9తో చదివే సదరు యాక్టులోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **ది.11.06.2024 న లాంఛనాత్మకంగా స్వాధీనం** చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు/హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను **1) తేది. 11.06.2024 నాటికి OD కు రూ.5,29,650/- (అక్షరాల ఐదు లక్షల ఇరవై తొమ్మిది వేల ఆరు వందల యాభై రూపాయలు మాత్రమే)** + వడ్డీతో ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥నవి. సహా **భారతీయ స్టేట్ బ్యాంక్, కొల్లిపర బ్రాంచ్, గుంటూరు జిల్లా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలను గమనించగలరు

స్థిరాస్తి వివరములు

ఆస్తి-1 : గుంటూరు జిల్లా, కొల్లిపర సబ్-జిల్లా, తుములూరు గ్రామ పంచాయితీ ఏరియా, తుములూరు గ్రామ డి.నెం.370/3 నందు డాక్యుమెంట్ నెం.12/1986 ప్రకారం విస్తీర్ణం 193 చ॥గ॥లు = 161-37 చ॥మీ॥లు యావత్తు ఆస్తి.
హద్దులు: తూర్పు : 4 గజాల వెడల్పు గల ఉమ్మడి గల్లీ బజార్ 66 లింకులు, **దక్షిణం :** అవుతు సంజీవ రెడ్డి గారి స్థలం 60 లింకులు, **పడమర :** బొంతు సుబ్బారెడ్డి గారి మరియు ఇతరుల స్థలం 67 లింకులు, **ఉత్తరం :** ఆరుమళ్ళ కృష్ణా రెడ్డి గారి స్థలం 60 లింకులు.

ఆస్తి-2 : గుంటూరు జిల్లా, కొల్లిపర సబ్-జిల్లా, తుములూరు గ్రామ పంచాయితీ ఏరియా, తుములూరు గ్రామ డి.నెం.370/3 నందు డాక్యుమెంట్ నెం.879/1989 ప్రకారం విస్తీర్ణం 96 ½ చ॥గ॥లు = 87-82 చ॥మీ॥లు యావత్తు ఆస్తి.
హద్దులు: తూర్పు : 4 గజాల వెడల్పు గల ఉమ్మడి గల్లీ బజార్ 32 ½ లింకులు, **దక్షిణం :** వింతకాశీ రెడ్డి గారి స్థలం 60 లింకులు, **పడమర :** బొంతు ప్రేమ సుందర రెడ్డి గారి 34 లింకులు, **ఉత్తరం :** ఆరుమళ్ళ గురవా రెడ్డి గారి స్థలం 60 లింకులు.
డాక్యుమెంట్ నెం.లు.12/1986 మరియు 879/1989 ప్రకారం మొత్తం విస్తీర్ణం 289 ½ చ॥గ॥లు స్థలం ఒకదానికొకటి ప్రక్కనే ఉంటుంది, ఒకే ప్లాటుగా ఉంటుంది.

ఆస్తి-3 : గుంటూరు జిల్లా, కొల్లిపర సబ్-జిల్లా, తుములూరు గ్రామ పంచాయితీ ఏరియా, తుములూరు గ్రామ డి.నెం.370/3 నందు డాక్యుమెంట్ నెం.671/2019 ప్రకారం మొత్తం 193 చ॥గ॥ల విస్తీర్ణంలో 128-66 చ॥గ॥లు = 107.57 చ॥మీ॥ల విస్తీర్ణంలో 2/3 వంతు ఉమ్మడి వాటా కలిగి ఉన్న స్థలం నందు ఎ.సి.సి షీట్ షెడ్ ఉన్నది.
హద్దులు: తూర్పు : పంచాయితీ బజార్ 66 లింకులు, **దక్షిణం :** వింతకాశీ రెడ్డి గారి స్థలం 60 లింకులు, **పడమర :** బొంతు సుబ్బారెడ్డి మరియు ఇతరులు 67 లింకులు, **ఉత్తరం :** ఆరుమళ్ళ కృష్ణా రెడ్డి గారి స్థలం 60 లింకులు.
మొత్తం 193 చ॥గ॥ల విస్తీర్ణంలో 128-66 చ॥గ॥లు = 107.57 చ॥మీ॥ల విస్తీర్ణంలో 2/3 వంతు ఉమ్మడి వాటా కలిగి ఉన్న స్థలం నందు ఎ.సి.సి షీట్ షెడ్ ఉన్నది.

ఆస్తి-4 : గుంటూరు జిల్లా, కొల్లిపర సబ్-జిల్లా, తుములూరు గ్రామ పంచాయితీ ఏరియా, తుములూరు గ్రామ డి.నెం.370/3 నందు డాక్యుమెంట్ నెం.1164/2019 ప్రకారం మొత్తం 96 ½ చ॥గ॥ల విస్తీర్ణంలో 64-33 చ॥గ॥లు = 53-79 చ॥మీ॥ల విస్తీర్ణంలో 2/3 వంతు ఉమ్మడి వాటా కలిగి ఉన్న స్థలం ఉన్నది.
హద్దులు: తూర్పు : పంచాయితీ బజార్ 32 ½ లింకులు, **దక్షిణం :** వింతకాశీ రెడ్డి గారి స్థలం 60 లింకులు, **పడమర :** బొంతు సుబ్బారెడ్డి మరియు ఇతరులు 34 లింకులు, **ఉత్తరం :** ఆరుమళ్ళ సుధాకర్ రెడ్డి గారి ఆస్తి 60 లింకులు.
మొత్తం 96 ½ చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలంలో 64-33 చ॥గ॥లు = 53-79 చ॥మీ॥ల విస్తీర్ణం ఉన్నది.

తేది : 11.06.2024
ప్రదేశం : కొల్లిపర
సం/-అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

అక్కివారిపాలెంలో అతిసార

- 20 మందికి అస్వస్థత

ప్రజాశక్తి-భట్టిప్రోలు (బాపట్ల జిల్లా)

బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం పెదపూలివరు పంచాయతీ అక్కివారిపాలెం గ్రామంలో అతిసారతో 20 మంది అస్వస్థతకు గురయ్యారు. తాగునీరు కలుషితం కావడంతో వాంతులు, విరోచనాలతో బాధపడుతున్నారు. సమాచారం తెలుసుకున్న వెల్లటూరు పిహెచ్‌సి వైద్యులు ఇంటింటి సర్వే చేపట్టారు. గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. తీవ్రంగా బాధపడుతున్న ఆరుగురు మహిళలను తెనాలి వైద్యశాలకు తరలించారు. డిఎంఅండ్‌హెచ్‌ఒ విజయమ్మ, జిల్లా ఎపిడమిక్ విభాగం సిబ్బంది శనివారం గ్రామాన్ని సందర్శించి, వివరాలు సేకరించారు. బాధితులు కోలుకునే వరకు వైద్య శిబిరాలు కొనసాగిస్తామని తెలిపారు. అతిసారకు గల కారణాలు తెలుసుకుని, చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు.

రాజకీయ తొలగింపులు ఆపాలి


- మధ్యాహ్న భోజన పథకం యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులను, ఆయాలను రాజకీయ కక్షసాధింపులతో తొలగించడం ఆపాలని ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ కోరింది. ఈ మేరకు ఆ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి వరలక్ష్మీ ,దయా రమాదేవి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక జిల్లాల్లో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, ఆయాలను తొలగించి టిడిపికి అనుకూలంగా ఉన్నవారిని నియమిస్తున్నారని ప్రకటనలో వివరించారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో వంట సామాన్లు బయటపడేసి పాఠశాలకు రావొద్దని బెదిరింపులకు దిగుతున్నారని పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలో దాదాపు 200 మంది మధ్యాహ్న భోజన పథకం కార్మికులను రాజకీయ వేధింపులతో తొలగించారని పేర్కొన్నారు. ఇటువంటి రాజకీయ కక్షసాధింపులు మానుకోవాలని కోరారు. దాదాపు 24ఏళ్ల నుంచి అనేక ఇబ్బందులకు గురవుతూ పథకాన్ని కార్మికులు కొనసాగిస్తున్నారని వివరించారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా కార్మికులను వేధింపులకు గురిచేసి తొలగిస్తున్నారని,గతంలో యూనియన్ ఆధ్వర్యంలో కోర్టుకు వెళ్లి వారి ఉపాధిని కాపాడిన్నట్లు తెలిపారు. రాజకీయ కక్షసాధింపులతో తొలగించొద్దని గతంలో ప్రభుత్వం స్టాండింగ్ ఉత్తర్వులు విడుదల చేసిందని తెలిపారు. ఈ ఉత్తర్వులను పట్టించుకోకుండా గ్రామస్థాయిలో అధికార పార్టీ మండల స్థాయి నాయకులు కార్మికులను వేధింపులకు గురిచేస్తూ తొలగిస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జోక్యం చేసుకుని కార్మికులను యధాతథంగా కొనసాగించి రాజకీయ కక్షసాధింపులను అరికట్టాలని కోరారు.

రైతు 'చింత' తీరేనా..!

- చింతలపూడి ఎత్తిపోతల బాధిత రైతుల పరిస్థితి అగమ్యగోచరం
- భూములకు న్యాయమైన పరిహారం కోసం అలుపెరగని పోరాటం
- పట్టించుకోని గత ప్రభుత్వం - కొత్త సర్కార్ రాకతో రైతుల్లో మళ్లీ ఆశలు
- భూములను బ్లాక్‌లిస్టులో పెట్టడంతో తీవ్ర ఇబ్బందుల్లో రైతులు
- తమకు న్యాయం చేసి ప్రాజెక్టు పూర్తి చేయాలని వేడుకోలు



ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

చింతలపూడి ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న బాధిత రైతులకు ఇప్పటికైనా న్యాయం జరిగేనా అనే చర్చ సర్వత్రా సాగుతోంది. చింతలపూడి బాధిత రైతులకు న్యాయం చేస్తామని 2019 ఎన్నికల్లో హామీ ఇచ్చిన వైసిపి అధికారంలోకి వచ్చాక పట్టించుకున్న దాఖలాల్లేవు. ఎంపీగాని, ఎంఎల్‌ఎగాని రైతులతో కూర్చుని మాట్లాడిన పరిస్థితీ లేకుండాపోయింది. చింతలపూడి ప్రాజెక్టులో భాగంగా కాలువ తవ్వకాల కోసం సేకరిస్తున్న భూములకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని ఏళ్ల తరబడి రైతులు తమ పోరాటం సాగిస్తూనే ఉన్నారు. ఇప్పటికీ న్యాయం జరగని పరిస్థితి నెలకొంది. జిల్లాలో అత్యంత ముఖ్యమైన సాగునీటి ప్రాజెక్టుల్లో చింతలపూడి ఎత్తిపోతల పథకం ప్రధానమైంది. 2008లో చింతలపూడి ప్రాజెక్టును రూ.1,701 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించారు. 2014లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 4.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా ఈ ప్రాజెక్టును కృష్ణా జిల్లాకు విస్తరించింది. అందుకుగాను రూ.4,909 కోట్లు ఖర్చు కానున్నట్లు అంచనా వేశారు. ఇప్పటికీ భూసేకరణ పూర్తికాని పరిస్థితి నెలకొంది. దీనికి ప్రధాన కారణం ఒక్కటే. బహిరంగ మార్కెట్లో ఉన్న ధరకు, ప్రభుత్వం రైతులకు ఇస్తామని చెప్పిన ధరకు పొంతన లేకపోవడమే. అప్పట్లోనే బహిరంగ మార్కెట్లో ఎకరా భూమి రూ.30 లక్షలకుపైగా పలుకుతుండగా ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.12.50 లక్షలు మాత్రమే. ఎకరా పొలం కోల్పోయిన రైతులు ప్రభుత్వం ఇచ్చే సొమ్ముతో అర ఎకరా సైతం కొనలేని పరిస్థితి నెలకొంది.

అప్పట్లో పట్టిసీమ ప్రాజెక్టుకు భూములిచ్చిన రైతులకు ప్రభుత్వం రూ.30 లక్షల నుంచి రూ.50 లక్షల వరకూ పరిహారం ఇచ్చారు. పట్టిసీమ ప్రాజెక్టులో రైతులకు ఇచ్చినట్లుగా తమకూ ఎకరాకు రూ.30 లక్షలు పరిహారం ఇవ్వాలని రైతులు ఆందోళన బాట పట్టారు. ప్రభుత్వం విన్పించుకోలేదు. దీంతో కాలువల తవ్వకాలు ఆగిపోయాయి. బలవంతంగా తవ్వకాలు సాగించేందుకు అధికారులు ప్రయత్నించినప్పటికీ రైతులు అడ్డుకున్నారు. 2019 ఎన్నికల పర్యటనలో భాగంగా చింతలపూడి వచ్చిన వైసిపి అధ్యక్షుడు జగన్ తాము అధికారంలోకి వచ్చాక చింతలపూడి రైతులకు న్యాయం చేస్తామని ప్రకటించారు. గడిచిన ఐదేళ్లలో పట్టించుకున్న దాఖలాల్లేవు. దీంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ప్రభుత్వం సేకరించిన భూములను బ్లాక్‌లిస్టులో పెట్టింది. దీంతో బ్యాంకులు పంట రుణాలు ఇవ్వడం లేదు. భూములు అమ్ముకోవడానికి వీల్లేకుండాపోయింది. దీంతో పిల్లల వివాహాలకు, చదువులకు, ఆరోగ్య సమస్యలకు సంబంధించిన ఖర్చుల కోసం భూములు అమ్ముకునేందుకు సైతం వీల్లేకపోవడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. చింతలపూడి, లింగపాలెం, కామవరపుకోట మండలాల్లో బాధిత రైతులు పెద్దఎత్తున ఉన్నారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరడంతో రైతుల్లో కొత్త ఆశలు చిగురించాయి. జిల్లాకు చెందిన పాలకొల్లు ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు ఇరిగేషన్ మంత్రిగా ఉన్నారు. ఇప్పటికైనా తమ భూములకు న్యాయమైన పరిహారం ఇచ్చి ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని కృత నిశ్చయంతో ముందుకు సాగాలని నిర్ణయించింది. చింతలపూడి రైతులకు న్యాయమైన పరిహారం అందిస్తే ప్రాజెక్టుకు ఉన్న అడ్డంకులు తొలగిపోతాయి.

ప్రజావేదిక శిథిలాలను తొలగించం

- విధ్వంస పాలనకు అది ప్రతీక
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గత ప్రభుత్వం కూల్చిన ప్రజావేదిక శిథిలాలను తొలగించబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విధ్వంస పాలనకు ప్రతీకగా ఆ శిథిలాలను అలాగే ఉంచుతామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని, నష్టాన్ని కూల్చివేసిన ఆ ప్రజావేదిక ఎప్పటికీ చాటి చెబుతుందని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. టిడిపి కార్యాలయంలో తనను కలిసిన మీడియా ప్రతినిధులతో చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్రంలో విధ్వంస పాలన మొదలైంది ప్రజావేదిక కూల్చివేత ద్వారానే అని, దానిని ఒక చిహ్నంగా ఉంచుతామని చెప్పారు. ప్రజల నుంచి తానే నేరుగా వినతులు తీసుకునేందుకు ఒక ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వ పెద్దలతో చెప్పుకునే అవకాశం కల్పిస్తానని అన్నారు. దీనికోసం ఏ పద్ధతి అనుసరించాలి, ఎలా చేయాలి అనే అంశాన్ని చర్చిస్తున్నామని అన్నారు. సచివాలయంలోనే వినతుల స్వీకరణ కార్యక్రమం పెట్టవచ్చా? లేక మరేదైనా వేదికను ఏర్పాటు చేయాల్సి ఉంటుందా? అనేది ఆలోచన చేస్తున్నట్లు వివరించారు. నాడు ఉన్న ప్రజావేదిక ఉండి ఉంటే వినతులు స్వీకరణకు అనువుగా ఉండేదని, కానీ గత ప్రభుత్వం కూల్చివేసిందని చెప్పారు. రానున్న రోజుల్లో రాష్ట్ర సచివాలయంలో, రాజధాని ప్రాంతంలో యాక్టివిటీ బాగా పెరుగుతుందన్నారు. సచివాలయానికి రాకపోకలు కోసం రోడ్లు, రవాణా, ఇతరత్రా సౌకర్యాలు పెంచుతామని చెప్పారు. పోలవరం పర్యటన ద్వారా తన క్షేత్రస్థాయి పర్యటనలు ప్రారంభమవుతాయని చెప్పారు. సామాన్య ప్రజలను కలిసేందుకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. ప్రజల్లోకి వెళ్లిన సమయంలో పరదాలు, బారికేడ్లు, ఆంక్షలు ఉండకూడదనేది తమ విధానం అని చెప్పారు. భద్రత నిబంధనలు పాటిస్తూనే సాధ్యమైనంతగా ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి ఎం రమేష్

1.5 కేజీల గంజాయి స్వాధీనం

- ఇద్దరు నిందితులు అరెస్టు


ప్రజాశక్తి- తెనాలిరూరల్ (గుంటూరు జిల్లా)

గుంటూరు జిల్లా తెనాలిలో గంజాయి విక్రయిస్తున్న, కొనుగోలు చేస్తున్న ఇద్దరు నిందితులను శనివారం పోలీసులు అరెస్టు చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను తెనాలి డిఎస్‌పి ఎం.రమేష్ మీడియాకు వెల్లడించారు. ఆయన వివరాల మేరకు..తెనాలి ఆర్‌టిసి బస్టాండ్ ప్రధాన గేటు ఆవరణంలో గంజాయి విక్రయిస్తున్న పఠాన్ సస్కర్ (32), గంజాయి కొనుగోలు చేస్తున్న ప్యాడిసన్ పేటకు చెందిన పురుషోత్తం నాని (30)లను అరెస్టు చేశారు. పట్టణానికి చెందిన మగ్గం వ్యాపారి జుపాలి వద్ద మగ్గం పనులు చేస్తున్న మొహమ్మద్ షఫీ వద్ద పఠాన్ సస్కర్ గంజాయి కొనుగోలు చేసిన చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి స్టేషన్ రోడ్డు, బస్టాండ్ ఆవరణంలో విద్యార్థులకు విక్రయిస్తున్నాడన్న పక్కా సమాచారంతో అరెస్టు చేశామని డిఎస్‌పి తెలిపారు. 1.5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

పౌరసరఫరాల శాఖలో ప్రక్షాళన

- మంత్రి మనోహర్ వెల్లడి

ప్రజాశక్తి - తెనాలి (గుంటూరు జిల్లా)



ప్రజా పంపిణీ వ్యవస్థలో లోపాలను క్షుణంగా అధ్యయనం చేసి, గత ప్రభుత్వంలో శాఖా పరంగా జరిగిన అవినీతిని వెలికితీసేందుకే తనిఖీలు చేస్తున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో అక్రమాలు జరుగుతున్నందున ఎక్కడికక్కడ సరుకుల పంపిణీ నిలిపివేయాలని, జిల్లా కలెక్టర్లు, తహశీల్దార్లు సంయుక్తంగా ఆడిట్ నిర్వహించి వారంలోగా నివేదిక సమర్పించాలని ఆదేశించారు. గుంటూరు జిల్లా తెనాలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలోని సివిల్ సప్లై గోడౌన్‌లు, పినపాడు గోడౌన్‌లు, ఎండియు వాహనాలను జిల్లా జాయింట్ కలెక్టర్, తెనాలి సబ్ కలెక్టర్‌తో కలిసి శనివారం ఆయన పరిశీలించారు.

రికార్డుల నిర్వహణ, సరుకుల నిల్వ, తూకంలో మోసం వంటి అంశాలపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రికార్డుల ప్రకారం సరుకు నిల్వలో తేడాలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సరుకుల పంపిణీ నిలిపివేసి, వెంటనే తాహశీల్దార్లు, కలెక్టర్లు ఆడిట్ చేసి నివేదిక పంపాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి అవకతవకలను, అవినీతిని వెలికితీస్తామన్నారు. ప్రజలకు పంచాల్సిన సరుకుల తూకంలో అర కేజీకి 50 గ్రాములు తగ్గటం ఏమిటని ప్రశ్నించారు. సరఫరాకు సంబంధించిన కాంట్రాక్టర్లు ఎవరు, ఇంత అవినీతికి కారణాలేంటన్నది నిగ్గు తేలుస్తామన్నారు. ఈ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేస్తామని తెలిపారు.

వైసిపి నేత కార్యాలయంపై దాడి

- రాళ్లు, కోడి గుడ్లు విసిరిన గుర్తుతెలియని వ్యక్తులు
- కారు, కిటికీ అద్దాలు ధ్వంసం

ప్రజాశక్తి - కంచికచర్ల (ఎన్‌టిఆర్ జిల్లా)



కోడిగుడ్లు విసరడంతో దెబ్బతిన్న కారు

ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్లలోని వైసిపి నాయకుడు వేమా సురేష్‌బాబు కార్యాలయంపై గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం అర్ధరాత్రి రాళ్లు, కోడిగుడ్లతో దాడి చేశారు. ఈ దాడిలో కారు, కిటికీ అద్దాలు ధ్వంసమయ్యాయి. కార్యాలయం అంటెండర్ తెలిపిన వివరాల ప్రకారం.. వైసిపి కంచికచర్ల పట్టణ అధ్యక్షులు, ఉప సర్పంచ్ వేమా సురేష్‌బాబు, ఆయన అనుచరులు శుక్రవారం రాత్రి 10 గంటల వరకూ కార్యాలయంలో ఉండి ఇళ్లకు వెళ్లారు. ఆ తరువాత అర్ధరాత్రి సమయంలో పలువురు గుర్తుతెలియని వ్యక్తులు బైక్‌లపై వచ్చి హల్‌చల్ చేశారు. సురేష్ కార్యాలయం తలుపులకు బయట గడియపెట్టి వెంట తెచ్చుకున్న రాళ్లు, గుడ్లు, మద్యం సీసాలతో దాడి చేశారు. పక్కనే షెడ్లో ఉన్న కారుపై కోడిగుడ్లు, రాళ్లు విసిరారు. ఈ దాడిలో కార్యాలయం కిటికీ అద్దాలు ధ్వంసమయ్యాయి. కార్యాలయంలో నిద్రపోతున్న అటెండర్ సాంబశివరావు మెలుకువ వచ్చి తలుపులు తీసేందుకు ప్రయత్నించగా.. బయట గడియపెట్టి ఉంది. విషయం తెలుసుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కార్యాలయం అటెండర్ సాంబశివరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. సురేష్‌ను హత్య చేసేందుకే అల్లరి మూకలు అర్ధరాత్రి సమయంలో కార్యాలయంపై దాడి చేశాయని వైసిపి కార్యకర్తలు ఆరోపిస్తున్నారు.

17 నుంచి పద్మావతి అమ్మవారి వార్షిక తెప్పోత్సవాలు

ప్రజాశక్తి - క్యాంపస్

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక తెప్పోత్సవాలు జూన్ 17 నుంచి 21వ తేదీ వరకు ఐదు రోజుల పాటు ఘనంగా జరగనున్నాయి. ప్రతిరోజూ సాయంత్రం 6.30 గంటల నుండి రాత్రి 7.30 గంటల వరకు అమ్మవారు పద్మసరోవరంలో తెప్పలపై విహరించనున్నారు. ప్రతి సంవత్సరం అమ్మవారికి జ్యేష్ఠశుద్ధ ఏకాదశి నుంచి పౌర్ణమి వరకు తెప్పోత్సవాలు నిర్వహిస్తారు. తెప్పోత్సవాల కారణంగా అమ్మవారి ఆలయంలో ఐదు రోజుల పాటు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, జూన్ 21న లక్ష్మీ పూజను రద్దు చేశారు.

గిరిజన పాఠశాలల్లో త్వరలో ఎఎన్‌ఎంల నియామకం

- మంత్రి సంధ్యారాణి

ప్రజాశక్తి- సాలూరు (పార్వతీపురం మన్యం జిల్లా

గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా త్వరలోనే ఎఎన్‌ఎంల నియామకం చేపడతామని రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళా, శిశుసంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. శనివారం ఆమె తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గిరిజన గ్రామాల్లో విద్య, వైద్యం, తాగునీటి సౌకర్యం కల్పించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏజెన్సీలో గిరిజనులకు డోలీ మోతలు లేకుండా చూస్తామన్నారు.

యువకుడు హత్య

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

యువకుడు దారుణ హత్యకు గురైన ఘటన శుక్రవారం అర్ధరాత్రి తిరుపతిలో చోటుచేసుకుంది. అలిపిరి పోలీసుల కథనం మేరకు... అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటోనగర్‌లోని ఓ ఆయిల్ షాపు వద్ద శుక్రవారం రాత్రి ఇద్దరు యువకులు మద్యం సేవించారు. మద్యం మత్తులో శుక్రవారం రాత్రి రెండు గంటల వరకు ఇరువురు గొడవపడ్డారు. ఓ యువకుడు మరో యువకుడి గొంతు కోసి దారుణంగా హత్య చేశాడు. చుట్టుపక్కల వాళ్ళు గమనించి కేకలు వేయడంతో హంతకుడు పరారయ్యాడు. యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, హత్య జరిగిన తీరును పరిశీలించారు. మృతుడు ముంగిలి పట్టుకు చెందిన మాదం ప్రసాద్‌గా పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని తిరుపతి రూయా మార్చురీకి తరలించారు. నిందితుడి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ముమ్మరంగా గాలింపు చేపట్టారు.

తెలుగు సృజనకు పురస్కారం

- బాల సాహిత్యంలో చంద్రశేఖర ఆజాద్‌కు, యువ సాహిత్యంలో రమేష్ కార్తీక్‌కు
- దేశవ్యాప్తంగా 47 మందికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులు



చంద్రశేఖర అజాద్





రమేశ్ కార్తీక్ నాయక్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రతిష్టాత్మకమైన సాహిత్య అకాడమీ 24 మంది రచయితలకు బాల పురస్కారాలు, 23 మంది రచయితలకు యువ పురస్కారాలు ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు చెందిన పమిడిముక్కల చంద్రశేఖర ఆజాద్‌కు బాల సాహిత్య పురస్కారం లభించింది. తెలంగాణకు చెందిన యువ రచయిత రమేశ్ కార్తీక్ నాయక్‌ను యువ సాహిత్య పురస్కారం వరించింది. పి.చంద్ర శేఖర ఆజాద్ రాసిన బాలల నవల 'మాయాలోకం'; రమేష్ కార్తీక్ రాసిన 'ఢావ్లో' గోర్ బంజారా కథల సంపుటికి ఈ గౌరవం లభించింది.

సాహిత్య అకాడమీ అధ్యక్షులు మాధవ్ కౌశిక్ ఆధ్వర్యాన కార్యనిర్వాహక బోర్డు శనివారం సమావేశమై వివిధ భాషలకు చెందిన 24 మంది రచయితలకు బాల సాహిత్య పురస్కారం, 23 మంది వర్ధమాన రచయితలకు యువ సాహిత్య పురస్కారం ప్రకటించారు. ఇందులో తెలుగుతో పాటు తమిళం, కన్నడ, బెంగాలీ, ఆంగ్లం తదితర 23 భాషల్లో రాసిన పుస్తకాలకు ఈ అవార్డులు ప్రకటించారు. తెలుగులో బాల సాహిత్య పురస్కారం ఎంపికకు డాక్టర్ సిహెచ్ లక్ష్మణ చక్రవర్తి, డికె చదువుల బాబు, డాక్టర్ పిఎస్ గోపాలకృష్ణ జ్యూరీ సభ్యులుగా వ్యవహరించారు. తెలుగులో యువ పురస్కార ఎంపికకు ప్రొఫెసర్ సూర్య ధనంజయ్, ఆర్.సీతారామారావు, శిఖామణి (కె సంజీవరావు) జ్యూరీగా వ్యవహరించారు. ఎంపికైన సాహిత్య కారులకు సాహిత్య అకాడమీ ప్రత్యేకంగా నిర్వహించే కార్యక్రమంలో పురస్కారాలు అందించనున్నారు. అవార్డు గ్రహీతలకు తామ్రపత్రంతోపాటు రూ.50 వేల నగదు బహుమతి ఇవ్వనున్నారు.

40 ఏళ్లుగా ఆజాద్ సాహిత్య కృషి

బాల సాహిత్య పురస్కారం పొందిన పి.చంద్రశేఖర ఆజాద్ 40 ఏళ్ల నుంచి అవిరళమైన సాహిత్య కృషి చేస్తున్నారు. 1955 మే 22న గుంటూరు జిల్లా భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామంలో లక్ష్మణరావు, విజయలక్ష్మి దంపతులకు ఆయన జన్మించారు. ఆయన తండ్రి ఉద్యోగాలను, మున్సబు పదవిని తిరస్కరించి కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేశారు. బిఎ వరకూ చదివిన ఆజాద్ స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేశారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. సినిమా రంగంలోను, టివి రంగంలోను రచయితగా, ఆర్టిస్టుగా కొనసాగుతున్నారు. చంద్రశేఖర ఆజాద్‌కు కథల, నవలల పోటీల్లో అనేక బహుమతులు లభించాయి. ఆయన నవలలు అనేక పత్రికల్లో సీరియళ్లుగా వచ్చాయి. రోడ్డు మీద గులాబీ, పి.చంద్రశేఖర ఆజాద్ కథలు వంటి కథల సంపుటాలు; అహానికి రంగుండదు, ఫ్యామిలీ ఫోటో, అడవి, కిడ్నాప్ కిడ్నాప్, శ్వేతపత్రం, మహావృక్షం, తెలిమబ్బుల ఛాయ, నాన్నకో ఉత్తరం, జీవన సంగీతం, పావురం, టు మై కంట్రీ విత్ లవ్, మనో ప్రస్థానం వంటి నవలలు; మూడ్స్ వంటి ఫీచర్, అందమైన పూలతోట, దేవతా! ఓ దేవతా!!, జమీందారు కోట వంటి పిల్లల నవలలు, మా హృదయం వంటి రచనలు పుస్తక రూపంలో వచ్చాయి. ఫ్యామిలీ ఫొటో, తెలిమబ్బుల ఛాయ, మనో ప్రస్థానం వంటి నవలలు పోటీల్లో బహుమతులు పొందాయి. ఆయన 80వ దశకంలో రాసిన అందమైన పూలతోట బాలల నవల చాలా ప్రాచుర్యం పొందింది. ఆయనకు భార్య పి.జానకి, కుమారుడు స్పందన్ ఉన్నారు.

సాహిత్యంలో వికసించిన 'తండా' బిడ్డ

తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా గోర్ బంజారా కుటుంబంలో (జాక్రాన్ పల్లి తండా) జన్మించిన రమేశ్ కార్తీక్ నాయక్ చదువుకునే నాటి నుంచే కవిత్వం, కథలు రాయడంపై మక్కువ పెంచుకున్నాడు. అసలు పేరు సునావత్ కార్తీక్ కాగా, మిత్రుడిపై అభిమానంతో రమేశ్ కార్తీక్ నాయక్‌గా పేరు మార్చుకున్నాడు. గిరిజనుల జీవితాలు, మనస్తత్వాలు, సుఖ దుఃఖాలను లోతుగా పరిశీలించాడు. ప్రపంచం ఎప్పటికప్పుడు మారిపోతూ కొత్త దారుల్ని వెతుకుతుంటే తన సమాజం ఇంకా అవే నమ్మకాల్ని గుడ్డిగా నమ్ముతూ గతంలోనే జీవిస్తున్నారని మదనపడ్డాడు. తను చూసిన బతుకుల్ని, వెతల్ని, కథల్ని కవిత్వంలో చెప్పాలనుకున్నాడు. ఆ క్రమంలో ఇతను రాసిన తొలి కవితా సంపుటి 'బల్దేర్ బండి' 2018లో ప్రచురణ పొంది, మంచి ప్రశంసలు అందుకుంది. కేంద్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యాన నిర్వహించిన గిరిజన విద్యా సదస్సులో సన్మానం పొందారు. 'బల్దేర్ బండి'లోని జారేర్ బాటి (జొన్నరొట్టెలు) కవితను ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు సాహిత్యంలో ఒక పాఠంగా పొందుపరిచించి. ప్రస్తుతం సాహిత్య యువ పురస్కారానికి ఎంపికైన ఢావ్లో కథా సంకలనంలోని 'పురుడు కథ' ఆంగ్లంలోకి అనువాదమైంది. ఎక్స్‌చేంజెస్ సాహిత్య అనువాద జర్నల్‌లో ఈ కథ ప్రచురితమైంది. రమేశ్ కవితలు ఆంగ్లం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లోకి అనువాదమయ్యాయి.

దక్షిణాఫ్రికా అధ్యక్షులుగా రమాఫొసా తిరిగి ఎన్నిక

- 19న ప్రమాణ స్వీకారం



కేప్‌టౌన్ : దక్షిణాఫ్రికా అధ్యక్షుడిగా సిరిల్ రమాఫొసా తిరిగి ఎన్నికయ్యారు. పాలక ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఎఎన్‌సి) నేత అయిన సిరిల్‌ను శుక్రవారం నేషనల్ అసెంబ్లీ ఎన్నుకుంది. రమాఫొసాకు 283ఓట్లు వచ్చాయని నేషనల్ అసెంబ్లీ మొదటి సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రేమండ్ జోండో ప్రకటించారు. మరో అభ్యర్థి జూలియస్ మలెమాకు కేవలం 44ఓట్లు వచ్చాయి. అధ్యక్షుడుగా ఎన్నికైన అనంతరం పార్లమెంట్‌ను ఉద్దేశించి రమాఫొసా ప్రసంగించారు. ఈ ఎన్నిక తనపై పెద్ద బాధ్యతను మోపిందని వ్యాఖ్యానించారు. తనకు మద్దతివ్వని వారితో కూడా కలిసి పనిచేస్తానని చెప్పారు. దారిద్ర్యం, నిరుద్యోగం, అసమానతలు ఈ మూడు సవాళ్ళను ఎదుర్కొనేందుకు, అందరికీ సంక్షేమాన్ని సాధించేందుకు శాంతి, న్యాయం, సుస్థిరత ప్రాతిపదికగా వివక్షారహిత ప్రజాస్వామ్య సమాజ లక్ష్యాలను సాధించేందుకు రాజకీయ పార్టీలు మన రాజ్యాంగం పరిధిలో కలిసి కృషి చేయాలని తమ ఓట్ల ద్వారా ప్రజలు ఆకాంక్షిస్తున్నారని రమాఫొసా పేర్కొన్నారు. జాతీయ ఐక్యతా ప్రభుత్వమంటే కేవలం రెండు మూడు పార్టీల సంకీర్ణం కాదని, అనేక పార్టీలు ఒక తాటిపైకి వచ్చి పాలన సాగిస్తాయని తెలిపారు. మన దేశ చరిత్రలో ఇదొక చారిత్రక తరుణమని అన్నారు. మన రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యాన్ని, చట్టబద్ధ పాలనను పెంపొందించడానికి మనందం కలిసి కట్టుగా పనిచేయాల్సి వుందన్నారు. దేశ పాలనా రాజధాని అయిన ప్రిటోరియాలో 19న రమాఫొసా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

అరుంధతి రాయ్ ప్రాసిక్యూషన్‌కు అనుమతిపై సిపిఎం ఖండన

న్యూఢిల్లీ : యుఎపిఎ వంటి క్రూరమైన చట్టం కింద రచయిత అరుంధతి రాయ్‌ను ప్రాసిక్యూట్ చేయడానికి ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నరు అనుమతి ఇవ్వడాన్ని సిపిఎం ఢిల్లీ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. 14ఏళ్ల నాటి కేసులో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా ఇలా అనుమతి మంజూరు చేయడం దురుద్దేశంతో తీసుకున్న చర్య అని విమర్శించింది. ఐపిసిలోని 124ఎ, 153ఎ, 153బి, 504, 505, 13 యుఎపిఎ వంటి తీవ్రమైన సెక్షన్ల కింద ప్రాసిక్యూట్ చేయడానికి అనుమతినివ్వడం చూస్తుంటే ప్రజల ప్రజాస్వామిక హక్కుల కోసం నినదించే గొంతులను అణచివేయాలని బిజెపి ప్రభుత్వం భావిస్తోందని స్పష్టమవుతోందని పేర్కొంది. అరుంధతిరాయ్ ప్రాసిక్యూషన్‌కు అనుమతిని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం ఢిల్లీ శాఖ డిమాండ్ చేసింది.

సహమత్ ఖండన

రచయిత అరుంధతి రాయ్‌ను, విద్యావేత్త షేక్ షౌకత్ హుస్సేన్‌ను 14ఏళ్ల నాటి కేసులో యుఎపిఎ కింద ప్రాసిక్యూషన్ చేసేందుకు అనుమతినివ్వడాన్ని సఫ్దర్ హష్మి మెమోరియల్ ట్రస్ట్ సహమత్ తీవ్రంగా ఖండించింది. ఎన్నికల ఫలితాల అనంతరమే ఇలా చేయడం చూస్తుంటే ఇది భావ ప్రకటనా స్వేచ్ఛకు వ్యతిరేకంగా తీసుకున్న ప్రతీకార చర్యే అని విమర్శించింది. వారిద్దరికీ మద్దతుగా నిలుస్తామని ప్రకటించింది. ఈ చర్యకు వ్యతిరేకంగా ప్రజాస్వామిక వాదులందరూ తమ గళాన్ని వినిపించాలని కోరింది.

ఉత్తరాఖండ్‌లో ఘోరం

- నదిలో టెంపో పడి 14మంది మృతి

ఉత్తరాఖండ్ : ఉత్తరాఖండ్‌లోని బద్రీనాథ్ జాతీయ రహదారి పక్కనే వున్న అలకనంద నదిలో ఒక వాహనం పడి పోవడంతో 14 మంది ప్రాణాలు కోల్పో యారు. మరో 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. రుద్రప్రయాగ్‌కు ఐదు కిలోమీటర్ల దూరంలో హైవేపై రతౌలీ గ్రామ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. రుద్రప్రయాగ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఆఫీసర్ నందన్‌సింగ్ రాజ్వార్ తెలిపిన వివరాల ప్రకారం... 26 మందితో వెళ్తున్న టెంపో అదుపు తప్పి శనివారం ఉదయం 11 గంటల సమయంలో అలకనంద నది ఒడ్డున పడిపోయింది. 250 మీటర్ల దిగువకు పడిపోవడంతో 14 మంది ప్రాణాలు కోల్పోయారు. 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. గ్రామస్తులు, పోలీసులు, అధికారులు, డిడిఆర్ఎఫ్, ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. టెంపో నుంచి క్షతగాత్రులను బయటకు తీసుకువచ్చి, జిల్లా ఆసుపత్రిలో చేర్చాయి. వారిలో పరిస్థితి విషమంగా ఉన్న వారిని విమానంలో రిషికేశ్‌లోని ఎయిమ్స్‌కు తరలిస్తున్నట్లు ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్‌సింగ్ ధామి ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఘటనపై విచారం వ్యక్తం చేసిన ఆయన క్షతగాత్రులకు అవసరమైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతులకు రూ.2 లక్షల చొప్పున, తీవ్రంగా గాయపడిన వారికి రూ.50 వేలు చొప్పున నష్టపరిహారాన్ని ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటించింది.



మణిపూర్ సిఎం బంగ్లా సమీపంలో అగ్నిప్రమాదం

ఇంఫాల్ : మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్.బీరేన్‌సింగ్ అధికారిక బంగ్లా సమీపంలోని సెక్రటేరియట్ కాంప్లెక్స్ భవనంలో శనివారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మూడు అగ్నిమాపక యంత్రాలు మంటలను అదుపులోకి తీసుకొచ్చాయి. ఈ ప్రమాదం వల్ల సిఎం నివాసానికి ఎటువంటి ఇబ్బంది లేదని అధికారులు తెలిపారు. సిఎం భవనానికి భద్రతను మరింత కట్టుదిట్టం చేశామని చెప్పారు.

ఒఎంఆర్ షీట్‌లను రీ వాల్యుయేషన్ చేయాలి

- కోర్టు పర్యవేక్షణలో నీట్‌పై దర్యాప్తు జరగాలి
- న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు
- నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించండి : అభ్యర్థుల డిమాండ్



న్యూఢిల్లీ : నీట్ స్కామ్‌పై మరో పిటిషన్ సుప్రీంకోర్టులో దాఖలైంది. స్కోర్లు ఇవ్వడంలో తేడాలున్నాయని, అందువల్ల అందరి ఒఎంఆర్ ఆన్సర్ షీట్‌లను మళ్లీ పూర్తిగా రీ వాల్యుయేషన్ చేయాలని, అభ్యర్థులకు తిరిగి ర్యాంకులివ్వాలని, కోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలని ఆ పిటిషన్ పేర్కొంది. మే 5న జరిగిన నీట్ పరీక్షకు హాజరైన 8మంది విద్యార్థులు 32వ ఆర్టికల్ కింద ఈ రిట్ పిటిషన్ వేశారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ పరీక్షకు 24లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు

ఒఎంఆర్ షీట్‌లతో పోలిస్తే విద్యార్థులు వారి స్కోరు కార్డులపై భిన్నమైన మార్కులు నమోదయ్యాయి. గ్రేస్‌మార్కుల వల్ల ఈ తేడాలు రాలేదు. పైగా వీరు, గ్రేస్ మార్కులు కలిపిన కేంద్రాలకు చెందిన విద్యార్థులు కూడా కాదు. సాధారణంగా 720కి 720 మార్కులు సాధించేవారు ముగ్గురు లేదా నలుగురు వుంటారు కానీ ఈసారి ఏకంగా 67మంది అభ్యర్థులకు టాప్ ర్యాంకులు వచ్చాయి. కనివినీ ఎరుగని రీతిలో కటాఫ్ మార్కులు, సగటు మార్కులు పెంచడం వల్లనే ఈ పరిస్థితి ఎదురైందని ఆ పిటిషన్ పేర్కొంది. జూన్ 4న ఫలితాల ప్రకటన, 6న ఫలితాలపై అడిగిన ప్రశ్నలకు వివరణ ఇస్తూ ఎన్‌టిఎ జారీ చేసిన పత్రికా ప్రకటనలు కూడా అక్రమమైనవని, చెల్లవని ప్రకటించాల్సిందిగా వారు కోరారు.

అందరికీ మళ్లీ పరీక్ష పెట్టండి

నీట్ పరీక్షను దేశవ్యాప్తంగా మళ్లీ నిర్వహించాల్సిందిగా అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. గ్రేస్ మార్కులు కలిపిన 1563 మంది విద్యార్థులకు మళ్లీ పరీక్ష నిర్వహిస్తామని ఎన్‌టిఎ ప్రకటించిన మరుసటి రోజు ఆందోళనకారులు తమ మిగిలిన డిమాండ్ల సాధనకై కేంద్ర విద్యాశాఖ కార్యాలయానికి ప్రదర్శన నిర్వహించారు. తక్షణమే ఈ అవకతవకలపై దర్యాప్తు చేపట్టి, చర్యలు తీసుకోవాలని కోరారు. లోపాలు, లొసుగులు వున్నాయని తేలితే ఎన్‌టిఓలో జవాబుదారులెవరో నిర్ధారిస్తామని కేంద్ర మంత్రి దేవేంద్ర ప్రధాన్ చెప్పారు. తమ డిమాండ్లన్నీ నెరవేరేవరకు తమ ఆందోళన కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.

నీట్ పరీక్షలో గ్రేస్ మార్కులొక్కటే సమస్య కాదని, అనేక అక్రమాలు జరిగాయని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాలకు అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవడానికి ఎన్‌టిఎ సిద్ధంగా వుందని మంత్రి ప్రధాన్ చెప్పారు. కౌన్సెలింగ్ ప్రక్రియ కూడా అనుకున్న విధంగా సాగుతుందన్నారు. తమ అభ్యంతరాలన్నీ పరిష్కారమయ్యేవరకు కౌన్సెలింగ్ జరగరాదని ఆందోళనచేస్తున్న అభ్యర్థులు కోరారు. నీట్ స్కామ్‌పై సిబిఐ దర్యాప్తు చేపట్టి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు కేంద్రానికి ఒక లేఖ రాశారు. సమస్యలు పరిష్కారం కాకుండా కౌన్సెలింగ్ నిర్వహిస్తే దొడ్డిదారిన వెళేంల వారందరూ లబ్ది పొందుతారని, రోజుకు 16గంటలు కష్టపడి చదివిన వారు ఇబ్బందులు పడతారని డాక్టర్, సామాజిక కార్యకర్త భూపేంద్ర చౌరాసియా వ్యాఖ్యానించారు. నీట్ అభ్యర్థులతోపాటు ఐఎఫ్ఎంఎస్ (ఇండియన్ ఫారిన్ మెడికల్ స్టూడెంట్స్) ప్రతినిధి బృందంలో ఆయన కూడా వున్నారు.

18న పిఎం కిసాన్ నిధులు విడుదల

- కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఈనెల 18న పిఎం కిసాన్ నిధులను విడుదల చేయనున్నట్లు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. శనివారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ ఈనెల 18న వారణాసిలో పర్యటిస్తారని చెప్పారు. అక్కడ ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పిఎం కిసాన్) స్కీమ్ 17వ ఇన్‌స్టాల్‌మెంట్ కింద 9.26 కోట్ల మంది రైతులకు రూ.20 వేల కోట్లు విడుదల చేస్తారని చెప్పారు. అనంతరం 30 వేల సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌లకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తారని తెలిపారు. 2019 ఫిబ్రవరిలో ప్రారంభించిన ఈ పథకం కింద రైతుల ఆధార్ సీడెడ్ బ్యాంక్ అకౌంట్లకు నేరుగా రూ.6,000 చొప్పున వార్షిక మొత్తంగా జమ అవుతుంది. ఒక్కో ఇన్‌స్టాల్‌మెంట్‌కు రూ.2,000 చొప్పున మూడు ఇన్‌స్టాల్‌మెంట్స్‌గా ఈ మొత్తాన్ని జమ చేస్తారు.

హజ్ కోలాహలం



వార్షిక హజ్ యాత్ర మరో అయిదు రోజుల్లో ముగుస్తుందనగా శనివారం లక్షలాది మంది ముస్లింలు అరాఫత్ పర్వతంపై ప్రార్థనలు చేస్తున్న దృశ్యం. అరాఫత్ పర్వతం మక్కాకు 20 కి.మీ దూరంలో ఉంది. మహ్మద్ ప్రవక్త తన చివరి ఉపన్యాసం ఇక్కడే ఇచ్చారని ముస్లింలు విశ్వసిస్తారు.

కోర్టు విచారణ వీడియోను తొలగించండి

- సునీతా కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు ఆదేశం



న్యూఢిల్లీ : ఎక్సైజ్ కేసులో కేజ్రీవాల్‌కు సంబంధించిన కోర్టు విచారణ వీడియోను సోషల్ మీడియా నుంచి తొలగించాలని ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ భార్య సునీత కేజ్రీవాల్‌కు, మరో ఐదుగురికి ఢిల్లీ హైకోర్టు శనివారం నోటీసులు జారీ చేసింది.

మార్చి 28న కేజ్రీవాల్‌ను ట్రయల్ కోర్టులో ప్రవేశ పెట్టినప్పుడు తీసిన కోర్టు ప్రొసిడింగ్స్ వీడియోను సోషల్ మీడియాలో సునీతా కేజ్రీవాల్., మరికొందరు షేర్ చేశారు. ఢిల్లీ హైకోర్టు రూల్స్ 2021 ప్రకారం సోషల్ మీడియా ప్లాట్ ఫారాలలో కోర్టు ప్రొసీడింగ్స్‌కు సంబంధించిన వీడియో కాన్ఫరెన్స్ రికార్డింగ్‌లను పోస్టు చేయకూడదు. ఈ నిబంధనలను ఉల్లంఘించి, వీడియో షేర్ చేశారంటూ న్యాయవాది వైభవ్ సింగ్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ నీనా బన్సల్ కృష్ణ, అమిత్ శర్మలతో కూడిన ధర్మాసనం వీడియో షేర్ చేయడం కోర్టు ప్రొసిడింగ్స్‌ను ఉల్లంఘించనట్లవుతుందని పేర్కొంది.

మార్చి 28న కేజ్రీవాల్ కోర్టులో మాట్లాడుతున్న దృశ్యాలను తన సోషల్ మీడియా ఖాతాల నుంచి వెంటనే తొలగించాలని సునీతా కేజ్రీవాల్‌తో పాటు మరో ఐదుగురిని ఆదేశించింది. ఆ వీడియో ఎక్కడున్నా తీసివేయాలంటూ ఫేస్‌బుక్, ఎక్స్, మేటా, యూట్యూబ్ తదితర సోషల్ మీడియా సంస్థలను ఆదేశిస్తూ, హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను జులై 9కి జాబితా చేసింది.

కొత్త ఆర్థిక కారిడార్

(మొదటి పేజీ తరువాయి)

అందరినీ కలుపుకుని పోయే సుస్థిర అభివృద్ధి కావాలని కోరుకుంటున్నందున ఈ ప్రయత్నాల్లో రిస్క్‌ను కూడా మనం తీసుకోవాల్సి వుంటుందని డిక్లరేషన్ పేర్కొంది.

రష్యాపై అమెరికా-నాటో యుద్ధాన్ని ఎగదోసేందుకు జి-7 పథక రచన చేసింది. దీనిలో భాగంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పదేళ్ల భద్రతా ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు 26 వేల కోట్ల యూరోలను సాయంగా అభ్యర్థించగా, జి-7 దేశాలు 4,700 కోట్ల యూరోల సాయాన్ని మాత్రమే ప్రకటించాయి. అమెరికా, యూరప్‌లలోని రష్యన్ ఆస్తులను తాకట్టుపెట్టి ఆ డబ్బును ఉక్రెయిన్ యుద్ధానికి వెచ్చించాలని ఏడు సామ్రాజ్యవాద దేశాలు నిర్ణయించాయి. ఆఫ్రికా దేశాలకు ఉదారంగా సాయం అందిస్తూ, పెద్దగా షరతులేమీ లేకుండా పెట్టుబడులు పెడుతున్న చైనా అక్కడ తన పలుకుబడి పెంచుకోవడం గిట్టని జి-7 దేశాలు ఇప్పుడక్కడ తాము కూడా భారీగా పెట్టుబడులు పెడతామని ప్రకటించాయి. సామ్రాజ్యవాదులు ఎగదోస్తున్న యుద్ధాలు, కరువు కాటకాల వల్ల ఆఫ్రికా, ఆసియా, మధ్య ప్రాచ్యం నుండి సముద్ర మార్గం గుండా వస్తున్న వలసకార్మికులను తమ దేశాల్లోకి రానీయకుండా అడ్డుకోడానికి జి-7 దేశాలు ప్రణాళిక రూపొందించాయి. తద్వారా మితవాద శక్తులకు అవి మరింత బలం చేకూర్చుతున్నాయి. గాజాలో పాలస్తీనీయులను ఊచకోత కోస్తున్న ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా తమ దేశాల్లో పెల్లుబుకుతున్న నిరసనలపై ఉక్కుపాదం మోపుతున్నాయి. గాజాలో ఇజ్రాయిల్ దాష్టీకాలపై ప్రపంచవ్యాపితంగా నిరసనలు హోరెత్తుతున్నా జి-7 డిక్లరేషన్ ఈ అంశంపై మౌనం వహించింది. జి-7దేశాల రెండు రోజుల సదస్సు భద్రత కోసం 8వేల మంది మిలిటరీ, సెక్యూరిటీ సిబ్బందిని మోహరించారు. నిరసనల తాకిడికి భయపడి సమావేశ స్థలికి 80 కి.మీ దూరంలో మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేశారు.

మిన్నంటిన రోదనలు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చాయి. వాటిని మృతుల స్వగ్రామాలకు అధికారులు శనివారం తరలించారు. వాటిని కుటుంబసభ్యులు చూసి చలించిపోయారు. వ్యవసాయ కార్మిక కుటుంబానికి చెందిన మొల్లేటి సత్యనారాయణ 12 ఏళ్ల క్రితం, మీసాల ఈశ్వరుడు పదేళ్ల క్రితం కువైట్ వెళ్లారు. లోకనాథం అవివాహితుడు. ఆయన తండ్రి కాకినాడలో కర్రల మిల్లులో పనిచేస్తున్నారు. తల్లి వ్యవసాయ కార్మికురాలు.

మృతుల కుటుంబీలకు మంత్రి దుర్గేష్ పరామర్శ

తూర్పుగోదావరి జిల్లాకు చెందిన మృతుల కుటుంబ సభ్యులను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ నుంచి రూ.ఐదు లక్షల చొప్పున చెక్కులను మృతుల కుటుంబాలకు అందించారు. కేంద్ర ప్రభుత్వం రూ.రెండు లక్షల చొప్పున సాయం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. లోకనాథం కుటుంబాన్ని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, ఆర్‌డిఒ భరత్ నాయక్ పరామర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.ఐదు లక్షల పరిహారం చెక్కును అందజేశారు.



మీకోసం

కుక్కర్‌లో అన్నం, పప్పు వండేటప్పుడు అందులో పొడవాటి చెంచా వేస్తే ఎసరు బయటికి రాకుండా ఉంటుంది.

జీవన సౌరభం

ఇంగిత జ్ఞానం లేని మెదడులో ప్రశ్న ఉదయించదు. మౌఢ్యం నిండిన మనసుల్లో ఆలోచన పుట్టదు.

వేలం వెర్రి



ఉరవ కొండ గ్రామంలో రాజీవ్, లక్ష్మి నివసిస్తూ ఉండేవారు. ఒకరోజు వారు దేవాలయానికి బయలుదేరారు. వెళ్ళే దారిలో రావిచెట్టుకు దారం చుట్టి పసుపు రాసి బొట్టు పెడుతోంది ఒక భక్తురాలు. అప్పటికే ఆ చెట్టుకు కొన్ని వందల దారాల చుట్లు ఉన్నాయి. మరికొంచెం దూరం వెళ్ళేసరికి మరొక చెట్టు మొదట్లో 'కోర్కెలు తీర్చే చెట్టు' అని రాసి ఉంది. ఆ చెట్టు కొమ్మల నిండా కోర్కెల చిట్టాలు రాసి, వేలాడదీసి ఉన్నాయి. ఇంకొంచెం దూరం వెళ్ళేసరికి కొంతమంది చిన్న రాళ్ళను విసిరి దండం పెడుతున్నారు. 'ఎందుకు?' అని అడిగితే. 'ఇలా విసిరితే పాపాలు పోతాయి' అన్నాడు ఒక భక్తుడు. అలా విసిరిన రాళ్ళతో పెద్ద గుట్ట తయారయ్యింది అక్కడ.

ఇద్దరూ దేవాలయంలో ప్రవేశించారు. అక్కడ ఒకామె 'మీకు మగపిల్లలు ఉన్నారా?' అని అడిగి మరీ, ఎర్ర గాజులు పంచిపెడుతోంది. 'మగపిల్లలు ఉన్న తల్లి మూడు ఎర్రగాజులు వేసుకోవాలి' అని కూడా చెప్తోంది. 'మన ఎదురింటావిడ పుస్తెల తాడులో పసుపు కొమ్ము కట్టు కోవాలని' చెప్పింది. 'సరే'నని నేను కట్టుకున్నాను' అని పసుపుకొమ్ము భర్తకి చూపించింది లక్ష్మి.

'ఏంటో ఈ వేలం వెర్రి' అన్నాడు రాజీవ్ కోపంగా.

'అంటే ఏమిటండీ?' అని అడిగింది లక్ష్మి.

'పూర్వం గ్రామాల్లో బహిరంగ వేలం వేసేటప్పుడు పంతాలకు, పౌరుషాలకు పోయి మరీ ఒకరిని మించి ఒకరు పోటీగా పాడేవారు. లాభమా, నష్టమా అనేది కూడా ఆలోచించేవారు కాదు. కొంతమందికి ధర పెంచడం అలవాటు. వాళ్లు కొనరు, వేలం పాటలో పాల్గొని, ధరను పెంచి ఇతరులచేత కొనిపిస్తారు. ఇదే వేలం వెర్రి అనే పలుకుబడిగా జనాల నోటిలో నానిపోయింది. పక్కవాళ్ళు చేస్తున్నారు కదా! అని, అవసరం ఉన్నా లేక పోయినా, ఉచితానుచితాలు ఆలోచించకుండా ఏదైనా పనిని చేయడాన్ని వేలం వెర్రి అంటారు' వీధి గోడ మీద చేతి ముద్రలు వేసి 'ఓ స్త్రీ రేపురా' అని రాయడం, దేవుడి పేరుతో ఉత్తరాలు రాయడం, ఈ విషయాన్ని పదిమందికి చేరవేస్తే శుభం కలుగుతుంది' వంటి ప్రచారాలు ఇలాంటివే' అని వివరించాడు రాజీవ్.

– కాశీ విశ్వనాథం పట్రాయుడు,
94945 24445.

సరైన అర్థాలు రాయండి

పిల్లలూ, కింద ఇచ్చిన పదాలకు సరైన అర్థాలు వచ్చేలా పక్కనే రాయండి. అయితే వాటి చివరి అక్షరం యం అని ఉండాలి. ఉదాహరణకు ఒకటి ఇచ్చాం. మిగతావి మీరు రాయండి చూద్దాం.

రెండు	- ద్వయం
వినాశం	-
అదృశ్యం	-
కొనడం	-
గెలుపు	-
మూడింటి సమూహం	-

నేను గీసిన బొమ్మ





ఆర్. కుందనిక,
7వ తరగతి,
అరవింద హైస్కూలు,
కుంచనపల్లి,
గుంటూరు జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

వెనుకబడిన విద్యార్థుల కోసం ...



పరీక్షలు విద్యార్థుల ప్రతిభా పాటవాలకు కొలమానాలు అని చాలిమంది భావిస్తారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారి చుట్టూ ప్రశంసలు, పొగడ్తలు ఉన్నట్లే ఉత్తీర్ణత కాని వారి చుట్టూ అవమానాలు, భయాలూ చుట్టుముడతాయి. ఆ అవమానాలతో చాలామంది విద్యార్థులు అసలు చదువు జోలికే వెళ్లరు. అంతటితో స్వస్తి చెప్పి ఏ పనో చూసుకుంటారు. అయితే తమిళనాడుకు చెందిన మరిముత్తు మాత్రం అందరిలా అలా ఊరుకోలేదు. తనలాంటి పరిస్థితి ఏ విద్యార్థికి రాకూడదని కంకణం కట్టుకున్నారు. ఆ ప్రయాణంలో అతను చేసిన కృషికి గాను ఇప్పుడు అతను ఉంటున్న జిల్లాలో పరీక్షల ఉత్తీర్ణత శాతం వృద్ధి చెందుతోంది.

తమిళనాడు అరియలూర్ జిల్లాకి చెందని మరిముత్తు విద్యార్థిగా ఉన్నప్పుడు చదువుపై పెద్దగా దృష్టి పెట్టలేదు. ఆటపాటలతోనే కాలం గడిపేవాడు. టీవీ చూడడం, స్నేహితులతో గడపడం అతని దినచర్య. ఈ పరిస్థితుల్లో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోయాడు. అతని స్నేహితులు మాత్రం పైతరగతులకు వెళ్లారు. మరిముత్తు ఒక్కడే ఒంటరి వాడైపోయాడు. 16 ఏళ్ల మరిముత్తుకి ఈ పరిస్థితి చాలా బాధ కలిగించింది. రెండోసారి పరీక్షకు సిద్ధమై విజయం సాధించాడు. ఆ తరువాత ప్రైవేటుగా ఉన్నత చదువు చదివి, కంప్యూటర్ సెంటర్ పెట్టుకుని జీవితంలో స్థిరపడ్డాడు. అయితే ఆ 16 ఏళ్ల యువ మురిముత్తు మానసిక స్థితి ఇప్పటి వరకు అంటే, 53 ఏళ్ల మరిముత్తుని కూడా ఒకపట్టాన వదిలి పెట్టడం లేదు. ఏదో బాధ, వెలితి ఎన్నో ఏళ్లు అతన్ని వెంటాడింది. ఎన్నో నిద్రలేని రాత్రుళ్ల గడిపాడు. పరీక్షల్లో ఉత్తీర్ణత కాలేకపోవడం అనే బాధ అతన్ని ఎంతలా ప్రభావితం చేసిందంటే, అతనితో పాటు చదివిన స్నేహితులందరినీ కూడదీసి 1998 నుంచి 'సిటీ గ్రూప్స్' అనే సంస్థను నడిపేంత వరకు.

చదువులో వెనకబడిన విద్యార్థులకు మొదట చదువుపై ఆసక్తి కలిగించడం, ఆ తర్వాత పరీక్షలకు సిద్ధం చేయడాన్ని 'సిటీ గ్రూప్స్' సంస్థ విధిగా పెట్టుకుంది. జిల్లా వ్యాప్తంగా అన్ని స్కూళ్లకు వెళ్లి చదువులో వెనుకబడిన విద్యార్థులను వెతికి మరీ నైపుణ్య శిక్షణ ఇవ్వడమే లక్ష్యంగా 'సిటీ గ్రూప్స్' నడుస్తోంది.

ఆసక్తి ఇలా పెంచుతున్నారు..

చదువులో వెనుకబడిన విద్యార్థులకు క్విజ్ పోటీలుపెట్టి వాళ్లల్లో ఉన్న నైపుణ్యాన్ని బయటికి తీస్తున్నారు. ఆ తరువాత ప్రత్యేకంగా తయారుచేసిన స్టడీ మెటీరియల్స్‌ను పంచి పెడుతున్నారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులపై 'సిటీ గ్రూప్స్' సభ్యులు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు. పబ్లిక్ పరీక్షల భయం పోగొట్టేందుకు సంస్థ సభ్యులే ప్రత్యేకంగా మాక్ పరీక్షలు నిర్వహిస్తారు. క్రమం తప్పకుండా అంటే 1999 నుంచి 2005 వరకు ఈ సంస్థ చేసిన సేవకు గాను ప్రభుత్వం నుంచి విశేష స్పందన వచ్చింది. 2006 నుంచి ప్రభుత్వమే స్వయంగా మాక్ టెస్ట్‌లు నిర్వహిస్తోంది.

జిల్లా వ్యాప్తంగా 500 నుంచి 1000 మంది విద్యార్థులను సెలక్ట్ చేసి స్టడీ మెటీరియల్‌ని సిటీ 'గ్రూప్స్' సభ్యులు అందిస్తున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే సరళ భాషలో వాటిని రూపొందించారు. ఈ కృషి వెనుక తానొక్కడినే లేనని, ఎంతోమంది దాతల సహాయం ఉందని మరిముత్తు ఎప్పుడూ చెబుతారు.

'సబ్జెక్టుపై సరైన అవగాహన లేకపోవడం వల్లే నేను పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత కాలేకపోయాను. పాఠశాలలో విద్యలో ముందుండేవారు, వెనకుండేవారు ఎప్పుడూ ఉంటారు. ఒకేలా చదవలేరు. రాయలేరు. కానీ చదివే పుస్తకాలు ఒకటే. దీంతో ప్రతిభ గల విద్యార్థులు అర్థం చేసుకున్నంత సులభంగా, నైపుణ్యం లేని వారు అర్థం చేసుకోలేరు. ఆ పరిస్థితి నేను అనుభవించిందే. అందుకే నాలాంటి విద్యార్థుల కోసం నేనే ముందుకు వచ్చాను. వారికి అర్థమయ్యే భాషలో స్టడీ మెటీరియల్స్ రూపొందిస్తున్నాను. వివిధ స్కూళ్లకు వెళ్లి పంచిపెడుతున్నాను. ఏళ్ల తరబడి నేను చేసిన కృషికి గాను ఇప్పుడు ఫలితం వస్తోంది. అరియార్ జిల్లా వంద శాతం ఉత్తీర్ణత వైపు పరుగులు తీస్తోంది. ఈ విజయంతో నేను ఆ రోజు పరీక్షల్లో ఉత్తీర్ణత కాలేకపోయినప్పుడు పడ్డ బాధంతా మర్చిపోతున్నాను. ఇంతటితో నా లక్ష్యం పూర్తవ్వలేదు. మరిన్ని జిల్లాలకు 'సిటీ గ్రూప్స్' సేవలు విస్తరిస్తాను' అంటూ మరిముత్తు ఎంతో ఉద్వేగంగా మాట్లాడారు.

పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేక, నిరాశ, నిస్పృహలతో మునిగిపోయిన ఒక డ్రాపౌట్ విద్యార్థి తీసుకున్న ఓ నిర్ణయం ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. చదువుపై ఆసక్తి పెంచుతోంది. బతుకుపై ఆశలు చిగురింపజేస్తోంది.


చర్మ సమస్యలు పోవాలంటే ....



ఎప్పుడైనా స్నానానికి ముందు కొబ్బరినూనెను శరీరానికి మర్దన చేసుకుంటే చర్మానికి పోషక గుణాలు అందించడమే కాకుండా ఇన్‌ఫెక్షన్ నుంచి దూరం చేస్తుంది.

వర్షాకాలంలో సహజంగానే అనారోగ్య సమస్యలు ఎక్కువ. వివిధ రకాల ఇన్‌ఫెక్షన్లు, సీజనల్ వ్యాధులు చుట్టుముడుతుంటాయి. మరోవైపు చర్మ సంబంధిత సమస్యలు కూడా ఎక్కువగా ఉంటాయి. వర్షపు నీరు, ఉక్కపోత, చెమట కారణంగా చర్మంపై దద్దుర్లు, దురద ప్రధానంగా కన్పిస్తుంటుంది. అయితే కొన్ని వంటింటి చిట్కాలతో సులభంగానే ఈ సమస్యల్నించి గట్టెక్కవచ్చుంటున్నారు చర్మ వైద్య నిపుణులు.

- స్నానానికి ముందు ఒక స్పూన్ బేకింగ్ సోడాలో నిమ్మరసం పిండుకుని మిశ్రమంగా తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని స్నానానికి ముందు మొత్తం శరీరానికి మర్దనా చేసి 15-20 నిమిషాలుంచాలి. ఆ తరువాత స్నానం చేయాలి. ఇలా చేయడం వల్ల దురద సమస్యల నుంచి విముక్తి పొందవచ్చు.
- ఒక గిన్నెలో వేడి నీళ్ల తీసుకొని అందులో వేపాకులు వేయాలి. ఆ నీళ్లను స్నానం చేసే నీళ్లల్లో కలుపుకుని స్నానం చేయాలి. ఇలా వారానికి 3 సార్లు చేస్తే దురద సమస్యల్నించి గట్టెక్కవచ్చు.
- చర్మ సంబంధిత సమస్యల్ని దూరం చేసేందుకు కొబ్బరి నూనె అద్భుతమైన ఔషధంగా చెప్పవచ్చు. సీజన్‌తో సంబంధం లేకుండా



గరం గరం' అంటున్న నాని

వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో హీరో నాని నటిస్తున్న చిత్రం 'సరిపోదా శనివారం'. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయిక. ఎస్.జె.సూర్య కీలకపాత్రలో నటిస్తున్నారు. 'గరం గరం' అంటూ సాగే తొలిపాట చిత్ర నిర్మాతలు విడుదల చేశారు. పాన్ ఇండియా స్థాయిలో ఆగస్టు 29న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

కొత్త సినిమాకు స్టీవెన్ స్పీల్‌బర్గ్ ప్లాన్



'ది ఫాబెల్‌మ్యాన్స్' (2022) చిత్రం తర్వాత హాలీవుడ్ ప్రముఖ దర్శకుడు స్టీవెన్ స్పీల్‌బర్గ్ తదుపరి చిత్రం గురించి ఇంకా ఎలాంటి ప్రకటనా రాలేదు. అయితే, హాలీవుడ్ నటి ఎమిలీ బ్లంట్ లీడ్ రోల్‌లో ఆయన ఓ సినిమాను ప్లాన్ చేస్తున్నారు. దీని గురించి ఎమిలీతో ఇప్పటికే చర్చించారు. త్వరలోనే అధికారిక ప్రకటన రానుంది. ఓ వాస్తవ ఘటన నేపథ్యంలో ఈ సినిమా ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాను 2026 వేసవిలో విడుదల చేయాలనేది స్పీల్‌బర్గ్ ప్రణాళిక అని అంటున్నారు.

త్వరలో 'ఎఫ్4'కి సన్నాహాలు




ఫన్.. ఫ్రస్ట్రేషన్ అంటూ 'ఎఫ్2', 'ఎఫ్3'లతో హీరోలు వెంకటేష్, వరుణ్‌తేజ్ కడుపుబ్బా నవ్వించారు. అనిల్ రావిపూడి దర్శకత్వం వచ్చిన ఈ సినిమాలు కామెడీ ఎంటర్‌టైనర్‌గా నిలిచాయి. ఇప్పుడు వీటికి ఫ్రాంచైజీగా 'ఎఫ్4' రానుంది. 'ఎఫ్3' సక్సెస్ మీట్‌లో చిత్ర నిర్మాత దిల్‌రాజు ఈ ఫన్ ఫ్రాంచైజీని ఇలాగే ముందుకు తీసుకెళ్తామని చెప్పడంతో 'ఎఫ్4' కూడా ఉంటుందని అభిమానులు అంచనాకు వచ్చారు. త్వరలోనే ఈ చిత్రం పట్టాలెక్కనున్నట్లు తెలుస్తోంది. ఇందులో వెంకీ, వరుణ్‌తేజ్‌లతోపాటు మరో స్టార్ హీరో ఉంటారని అనిల్ రావిపూడి తెలిపారు.

ఆదిత్య మ్యూజిక్‌దే 'లగ్గం'



సుభిషి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వేణుగోపాల్‌రెడ్డి నిర్మిస్తున్న సినిమా 'లగ్గం'. ఈ సినిమాకు రమేశ్ చెప్పాల రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఆదిత్య మ్యూజిక్ సంస్థ ఈ సినిమా ఆడియో రైట్స్‌ను ఫ్యాన్సీ రేటుకు సొంతం చేసుకున్నట్లుగా మేకర్స్ ప్రకటించారు. చరణ్ అర్జున్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఈ సినిమాలో ప్రధాన పాత్ర పోషిస్తున్న నటకిరీటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 'పెళ్లిలో ఉండే సరదా, విందు, చిందు, కన్నుల విందుగా ఈ సినిమాలో చూపించబోతున్నారు. ఇది కల్చరర్ ఫ్యామిలీ డ్రామా. ప్రతి ఒక్కరు ఈ చిత్రం చూసి మాట్లాడుకుంటారు. ఇది కొన్ని తరాలు గుర్తుంచుకునే చిత్రమవుతుంది' అని వివరించారు.

యువ ప్రతిభావంతులకు ప్రోత్సాహం



'చిత్ర పరిశ్రమలోకి రావాలనుకునే యువ ప్రతిభావంతులను ప్రోత్సహించడమే మా 'ఆర్జీవీ యువర్ ఫిల్మ్ కాంటెస్ట్' లక్ష్యం. నా మొదటి సినిమా 'శివ' సమయంలో నా గురించి ఎవరికీ తెలియదు. ఆ చిత్రం హిట్టవ్వడం వల్లే నేనెవరో అందరికీ తెలిసింది. మా నాన్న అన్నపూర్ణ స్టూడియోలో సౌండ్ ఇంజినీర్ కాబట్టి ఇండస్ట్రీలోకి వచ్చేందుకు నాకు వీలు దొరికింది. కానీ, ప్రతిభ ఉండి ఇంకా ప్రపంచానికి తెలియాల్సిన వారు ఎందరో బయట ఉన్నారు. అలాంటి వారికి ఒక యాక్సెస్ ఇచ్చే ఉద్దేశంతో నిర్వహిస్తున్న కాంటెస్ట్ ఆర్జీవీ యువర్ ఫిల్మ్. వివిధ రాష్ట్రాల నుంచి దాదాపు 400 ఎంట్రీలు వచ్చాయి. వీటిలో 11 షార్ట్ ఫిలింస్‌ని ఎంపిక చేశాం. వీటిని సోషల్ మీడియాలో పోల్‌కు పెట్టి ప్రేక్షకులు ఎక్కువ మంది బెస్ట్ డైరెక్టర్‌గా ఓటు వేసిన వారికి మా సంస్థలో ఛాన్స్ ఇస్తాం. డైరెక్టర్స్ అనే కాదు కెమెరా, మ్యూజిక్ డైరెక్షన్ ఇలా.. ప్రతి క్రాఫ్టులో ప్రతిభ ఉన్నవారిని ఎంపిక చేస్తున్నాం. సెలెక్ట్ అయిన వారి ప్రతిభను ముందుగా మా సంస్థలో ఉపయోగించుకుంటాం' అని దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ అన్నారు. ఆయన మీడియా మాట్లాడుతూ పై విషయాలను వెల్లడించారు. ఈ సమావేశంలో నిర్మాత రవి తదితరులు పాల్గొన్నారు.

'కమిటీ కుర్రాళ్లు' టీజర్ విడుదల



నటి, నిర్మాత నిహారిక కొణిదెల సమర్పణలో తెరకెక్కిన చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు'. యదు వంశీ దర్శకత్వం వహించిన ఈ మూవీలో సాయికుమార్, సందీప్ సరోజ్, యశ్వంత్ పెండ్యాల, ఈశ్వర్ రాచిరాజు, ప్రసాద్ బెహరా, రాధ్య, తేజస్వి రావు, టీనా శ్రావ్య, విషిక లీడ్ రోల్స్‌లో నటించారు. ఈ మూవీ టీజర్‌ని హీరో నితిన్ సోషల్ మీడియా వేదికగా విడుదల చేసి, యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. 'యువతైనా, పెద్దవాళ్లైనా ఏదో ఒక సందర్భంలో చిన్నతనమే బాగుందని అనుకుంటారు. ఎలాంటి పొరపొచ్చాలు, బాధలు లేకుండా స్నేహితులతో కలిసి సరదాగా గడిపే బాల్యమే ఎంతో గొప్పది. ఈ పాయింట్ ఆధారంగా చేసుకుని నిర్మించిన చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు'. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. త్వరలోనే మూవీ విడుదల

టీమిండియాకు అగ్రస్థానం

- **వర్షంతో భారత్, కెనడా మ్యాచ్ రద్దు**
- **19న ఆఫ్ఘనిస్తాన్‌తో సూపర్-8 తొలి మ్యాచ్**



ఫ్లోరిడా: టి20 ప్రపంచ కప్‌లో మరో మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయ్యింది. టీమిండియా, కెనడా జట్ల ఫ్లోరిడా వేదికగా శనివారం జరగాల్సిన మ్యాచ్ కనీసం టాస్ కూడా వేయకుండానే రద్దయింది. ఫ్లోరిడాలో వర్షం కురవడంతో మైదానం చిత్తడిగా మారింది. మ్యాచ్ సమయానికి వర్షం లేనప్పటికీ, మైదానాన్ని ఆటకు అనువుగా సిద్ధం చేసేందుకు గ్రౌండ్ స్టాఫ్ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దాంతో అంపైర్లు మ్యాచ్ రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. దీంతో టీమిండియా, కెనడా జట్లకు చెరో పాయింట్ లభించింది. గ్రూప్-ఎ నుంచి టీమిండియా, ఆతిథ్య అమెరికా జట్లు ఇప్పటికే సూపర్-8 దశకు చేరిన సంగతి తెలిసిందే. జూన్ 19 నుంచి సూపర్-8 మ్యాచ్‌లు జరగనున్నాయి. సూపర్-8 దశలో టీమిండియా తన తొలి మ్యాచ్‌ను ఆఫ్ఘనిస్థాన్‌తో ఆడనుంది. ఈ మ్యాచ్ జూన్ 20న బార్బడోస్ వేదికగా జరగనుంది. 24న ఆస్ట్రేలియాతో, 22న గ్రూప్-డిలో 2వ స్థానంలో నిలిచిన జట్టుతో టీమిండియా తలపడనుంది. సూపర్-8లో రెండు గ్రూపుల్లో టాప్-2లో నిలిచిన జట్లు సెమీస్‌కు చేరనున్నాయి.

గెలుపు ముంగిట నేపాల్ బోల్తా

దక్షిణాఫ్రికా చేతిలో ఒక్క పరుగుతో ఓటమి

కింగ్స్‌టౌన్: టి20 ప్రపంచకప్‌లో మరో ఉత్కంఠభరిత మ్యాచ్ జరిగింది. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో నేపాల్ ఒకే ఒక్క పరుగుతో ఓటమి పాలైంది. చివరిబంతి వరకు ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లకు 7 వికెట్ల నష్టానికి 115 పరుగులు చేయగా.. నేపాల్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్లు నష్టపోయి 114పరుగులే చేసింది ఓడింది. షాంసీ.. 18వ ఓవర్‌లో రెండు వికెట్లు పడగొట్టి మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. చివరి ఓవర్లో 8పరుగులు కావాల్సిన దశలో తొలి నాలుగు బంతులకే నేపాల్ జట్టు 6పరుగులు రాబట్టి గెలుపుకు చేరువైంది. ఆఖరి 2బంతుల్లో 2పరుగులు చేస్తే నేపాల్‌దే విజయం అనుకున్న దశలో దక్షిణాఫ్రికా బౌలర్ బార్ట్‌మన్ సంచలనానికి తెరలేపాడు. 5వ బంతిని పరుగులేమీ ఇవ్వకపోగా.. చివరి బంతికి నేపాల్ బ్యాటర్ గుల్సన్‌ను రనౌట్ చేశాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ షాంసీకి లభించింది.

టి20 ప్రపంచకప్‌లో నేడు
ఆస్ట్రేలియా × స్కాట్లాండ్ వేదిక: సెయింట్‌లూసియా; ఉ.6.00గం॥లకు
పాకిస్తాన్ × ఐర్లాండ్ వేదిక: ఫ్లోరిడా; రా.8.00గం॥లకు

న్యూజిలాండ్‌కు ఊరట : సూపర్-8 రేసునుంచి నిష్క్రమించిన న్యూజిలాండ్ జట్టు ఊరట లభించింది. ట్రినిడాడ్ వేదికగా ఉగాండాతో శనివారం జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ జట్టు 9వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఉగాండా 40 పరుగులకు ఆలౌట్ కాగా... ఆ లక్ష్యాన్ని న్యూజిలాండ్ జట్టు 5.2 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి ఛేదించింది. కాన్వే(22నాటౌట్), అలెన్(9) బ్యాటింగ్‌లో రాణించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ టిమ్ సౌథీకి లభించింది.

ఒలింపిక్స్‌కు రష్యా, బెలారస్‌నుంచి 25మందికే అవకాశం

బెర్లిన్: పారిస్ ఒలింపిక్స్‌లో రష్యా, బెలారస్‌ల నుంచి 25మంది అథ్లెట్లు మాత్రమే పాల్గొనేందుకు అనుమతి లభించింది. ఈ రెండు దేశాలనుంచి 41మంది అథ్లెట్లు ఒలింపిక్స్‌కు అర్హత సాధించగా.. తొలి దఫాలో కేవలం 25మంది మాత్రమే పాల్గొనేందుకు ఐఓసి లైన్ క్లియర్ చేసింది. ఉక్రెయిన్‌పై యుద్ధం సాకు చూపుతూ మిగిలిన అథ్లెట్లకు అనుమతిని నిరాకరించింది. ఈ బృందం వచ్చే నెలలో పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొనేందుకు బయల్దేరి వెళ్లనున్నారు. రోడ్ సైక్లింగ్, ట్రామ్‌పోలింగ్, తైక్వాండోతో సహా మరికొన్ని క్రీడాంశాల్లో ఈ రెండు దేశాల తరపున అథ్లెట్లు పారిస్ ఒలింపిక్స్ బెర్త్‌లు దక్కించుకున్నారు. 2022నుంచి రష్యా, బెలారస్ అథ్లెట్లు తటస్థంగా బరిలోకి దిగేందుకు అనుమతిస్తున్న సంగతి తెలిసిందే.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68